సూర్య 19 వ వసంతంలోకి ...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం | 13 జనవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 84
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతఋతువు, పుష్య మాసం బహుళ పక్షం దశమి మ.3.55, విశాఖ రా.1.02, వర్జ్యం తె.5.28 నుండి 6.41 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.31 వరకు తిరిగి రా.10.47 నుంచి 11.39 వరకు



# మా దేశానికి రండి

- భారత్‌లో క్యాంపస్‌లు ప్రారంభించాలని జర్మన్ యూనివర్సిటీలకు ఆహ్వానం
- జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ప్రధాని
- సబర్మతి ఆశ్రమంలో గాంధీకి నివాళులర్పించిన జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్
- ద్వైపాక్షిక చర్చల్లో ప్రధాని నరేంద్ర మోడీ

భారత-జర్మనీ ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారం మానవాళికి ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు. జర్మన్ విశ్వవిద్యాలయాలు భారత్లో తమ క్యాంపస్లను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. రష్యా-ఉక్రెయిన్, గాజా సహా అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో సమావేశమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యా రంగంలోనూ ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచేందుకు రోడ్మ్యాప్పై చర్చించారు.

6 లో



## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 302 పాయింట్ల లాభంతో 83,878 వద్ద ముగిసిన సెన్సెక్స్
- లాభాల్లో ప్రధాన సూచీలు.. ఒత్తిడిలో మిడ్, స్మాల్ క్యాప్ షేర్లు
- ద్రవ్యోల్బణ గణాంకాలు, బడ్జెట్‌పై ఇన్వెస్టర్ల దృష్టి

## తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లల జీతం కట్!



2 లో

- ప్రణామ్ కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటాం
- వచ్చే బడ్జెట్ సమావేశాల్లో హెల్త్ పాలసీని తీసుకు రాబోతున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కులగణన నిర్వహించాం

### ఇస్రో పిఎస్ఎల్‌వి-సి 62
## ప్రయోగం విఫలం

### 4వ దశలో కనిపించని రాకెట్ ఆచూకీ

శ్రీహరికోటలోని సతీష్ దవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టినపిఎస్ ఎల్ వి -సి 62 రాకెట్ ప్రయోగం విఫలమైంది. అన్వేష సహా 15 విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లినపిఎస్ ఎల్ వి -సి 62 రాకెట్ మూడు దశలను విజయవంతంగా కంప్లీట్ చేసుకొని నాలుగో దశలోకి చేరుకున్న తర్వాత సాంకేతిక సమస్య కారణంగా ఆచూకీ కోల్పోయింది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఈ వైఫల్యానికి గల కారణాలను అన్వేషిస్తున్నామని ఆయన తెలిపారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### 18న ములుగు జిల్లాలో
## కేబినెట్ భేటీ?

- జాతర ఏర్పాట్లు ప్రత్యక్షంగా పర్యవేక్షించే యోచన
- బడ్జెట్ సమావేశాలు, ఆర్థిక పరిస్థితిపై చర్చ
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంకేతం

*తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశానికి సంబంధించి వినిపిస్తున్న తాజా సమాచారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 18వ తేదీన రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది.*



2 లో

### పోలవరం-నల్లమల సాగర్‌తో
## తెలంగాణకూ ఉపయోగమే

- పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై స్పందించిన నిమ్మల
- విభజన తర్వాత గోదావరి ఎగువన కాళేశ్వరానికి అనుమతి
- అదే విధంగా దిగువన ఉన్న పోలవరం, నల్లమల సాగర్‌కు అనుమతివ్వాలి



వివరాలు-3లో

### చారిత్రాత్మక మానవీయ
## కార్యక్రమానికి శ్రీకారం



2 లో

- సీఎం ఆదేశాల మేరకు మూడు కార్యక్రమాల ప్రారంభం
- దివ్యాంగులకు 50 కోట్లతో సహాయక పరికరాల పంపిణీ
- చిన్నారుల కోసం "బాల భరోసా.. వృద్ధుల కోసం "ప్రణాము డే కేర్ సెంటర్లు
- మంత్రి సీతక్క

## అంతా ఇంతే!




డబ్బులిచ్చే దాకా ఢిల్లీలోనే ఉంటానంటే ఎలా, పండక్కి ఇంటికి రండి !

### భవిష్యత్తులో మెడికల్
## కాలేజీలు అక్కర్లే

### వైద్య రంగంలో ఏఐ ప్రభావంపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ తాజాగా కీలక కామెంట్స్

మానవ సమాజాన్ని కృత్రిమ మేధ సమూలంగా మార్చనుందన్న అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భవిష్యత్తులో ప్రతి రంగంలో ఏఐదే ఆధిపత్యమని అనేక మంది ప్రముఖులు చెబుతున్నారు. వైద్య రంగం కూడా ఇందుకు మినహాయింపు కాదని అంటున్నారు. ఈ నేపథ్యంలో టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఏఐ వేళ్లూనుకున్నాక వైద్య కళాశాలల అవసరం ఉండదని కామెంట్ చేశారు.



వివరాలు-6లో

### మనసున్న
## ప్రభుత్వం మాది

- దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే జంటకు రెండు లక్షలు సహాయం
- దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




మాది మనసున్న ప్రభుత్వం అందుకే సమాజంలోని అన్ని రకాల సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ పరిష్కారం చూపిస్తూ ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

2 లో

### భారత సంస్కృతి, తత్వశాస్త్రానికి అంబాసిడర్
## స్వామి వివేకానంద

- భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్,
- సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, అధివక్త పరిషత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీజేఐ
- ఇసుకతో అద్భుతంగా తీర్చిదిద్దిన మానస్ కుమార్ సాహూ

భారత సంస్కృతి, తత్వశాస్త్రానికి స్వామి వివేకానంద గొప్ప అంతర్జాతీయ రాయబారి అని కొనియాడారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, అధివక్త పరిషత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.



6 లో

# దివ్యాంగులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి



● దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని వెల్లడి ● తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లల జీతం కట్!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దివ్యాంగులను దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దివ్యాంగులను ఇతరులు వివాహం చేసుకున్నా.. ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. సమాజంలో ఆత్మగౌరవంతో వారు నిలబడేలా తమ ప్రభుత్వం మానవీయ కోణంలో పని చేస్తోందని తెలిపారు. ఒక కుటుంబసభ్యుల్లా వారికి భరోసా కల్పించేందుకు ఈ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా రూ.50 కోట్లు కేటాయించిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుని జీవితంలో ఎదగాలని దివ్యాంగులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు స్ఫూర్తి.. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. వైకల్యం అనే ఆలోచనను దరి చేరనీయకుండా.. ఉన్నత స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి జైపాల్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. సోమవారం బేగంపేట గ్రీన్‌ల్యాండ్స్‌లోని ప్రజాభవన్ వేదికగా మూడు కొత్త సంక్షేమ పథకాలు.. చిన్నారుల కోసం బాల భరోసా, వృద్ధుల కోసం ప్రణామ్ డే కేర్ సెంటర్లు, ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, సీతక్క, అడ్లూరు లక్ష్మణ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రూ.50కోట్లతో దివ్యాంగులకు సహాయక పరికరాలు పంపిణీ చేశామని వివరించారు.

ప్రణామ్ కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటామన్నారు రేవంత్. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తామని హెచ్చరించారు. అందుకోసం ఈ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు సైతం తీసుకు వస్తామన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిని మనమే దారిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. తల్లిదండ్రులపై బాధ్యత లేని వారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

ఇక ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కో-ఆప్షన్ మెంబర్‌గా ఒక ట్రాన్స్‌జెండర్‌ని కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని సూచిస్తున్నానన్నారు. తద్వారా వారి సమస్యలపై వారు మాట్లాడుకునే అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.

వచ్చే బడ్జెట్ సమావేశాల్లో హెల్త్ పాలసీని తీసుకు రాబోతున్నామన్నారు. తెలంగాణ సమాజం.. సామాజిక న్యాయం, సమాన అవకాశాలను కోరుకుంటోందన్నారు. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కులగణన నిర్వహించామని చెప్పారు. తెలంగాణ ఒత్తిడికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన నిర్వహించేందుకు అంగీకరించిందని గుర్తు చేశారు.

తెలంగాణ కులగణన మోడల్‌ను దేశం అనుసరిస్తోందని పేర్కొన్నారు సీఎం. తమ ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఒకప్పుడు సామాన్యులకు ప్రవేశం లేని ఈ ప్రజాభవన్‌లో ఇప్పుడు అందరికీ ప్రవేశం కల్పించామని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ధర్మ గంట ఉందని.. ఎవరు ఏ సమస్యలు చెప్పినా విని పరిష్కరిస్తుందని వివరించారు.




## చలాన్ పడిన వెంటనే అకౌంట్ నుంచి డబ్బుల్ కట్

**ఇకపై ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలో ప్రతి నిమిషం ఓ రోడ్డు ప్రమాదం జరుగుతుంటే.. ప్రతి 3 నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం, డ్రంగ్ అండ్ డ్రైవ్ వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఇలాంటివారిపై కఠినంగా వ్యవహరించి నివారించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడ స్టేడియంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే లక్ష్యంతో చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. వాహనాల స్పీడ్ ఆధారంగా చలాన్లు విధిస్తున్నా డిస్కౌంట్ ఇచ్చి ఎలాగూ తగ్గిస్తారనే ఆలోచన ఓ పెద్ద సమస్యగా మారిందన్నారు.అందువల్ల ఇకపై ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్లు ఇవ్వొద్దని సూచించారు. ఏ వాహనమైనా ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే యజమాని బ్యాంకు ఖాతా నుంచి ఆటోమెటిక్‌గా డబ్బులు కట్ అయ్యేలా విధానం ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలోనే యజమాని బ్యాంకు ఖాతాకు లింక్ చేయాలని సూచించారు. ఈ విషయంలో బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. మైనర్లు ప్రమాదాలకు కారకులైతే వారి తల్లిదండ్రులపై కేసులు పెట్టాలన్నారు.

**సమన్వయంతో పని చేయాలి..**

రోడ్డు ప్రమాదాల విషయంలో రవాణా శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. చాలా సందర్భాల్లో మనకు సంబంధం లేకపోయినా ఎదుటివారి తప్పు వల్ల మనకు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో రోడ్డు సేఫ్టీ అథరిటీకి అడిషనల్ డీజీ పోస్ట్ ఉందని, కానీ ఈ పోస్ట్‌కు బదిలీ చేయగానే అదొక పనిష్మెంట్‌గా భావిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఇకపై దీన్ని కూడా సవరిస్తామన్నారు. ఇకపై రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ విషయంలో డీజీ, అడిషనల్ డీజీ క్యాడర్‌ను నియమిస్తామని సీఎం తెలిపారు.

**నూతన చట్టం అవసరం..**

హైడ్రా, ఈగల్, సైబర్ క్రైమ్ విభాగాలను బలోపేతం చేసినట్టే ట్రాఫిక్ నియంత్రణలోనూ పోలీస్ వ్యవస్థను సిద్ధం చేయాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు లా అండ్ ఆర్డర్ ప్రమాదం ఉండేదని, కానీ ఇప్పుడు మర్డర్ కంటే రోడ్డు ప్రమాదాలు డేంజర్‌గా మారాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు మనుషులు చేస్తున్న తప్పిదాల వల్ల జరుగుతున్న హత్యలుగానే భావించాలన్నారు. ప్రస్తుతం ఉన్న రవాణా విధివిధానాలను ప్రక్షాళన చేసి నూతన చట్టం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టంపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నేర్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

# పోలవరం-నల్లమల సాగర్ వివాదం

● సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ● పిటిషన్ డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ప్రకటించిన సీజేఐ ● రిట్ పిటిషన్ వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్న ధర్మాసనం ● సూట్ దాఖలు చేస్తే అన్ని పరీవాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి వస్తాయన్న సీజేఐ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సుప్రీంకోర్టులో పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై దాఖలు చేసిన రిట్ పిటిషన్ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీంతో పిటిషన్ డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించారు. అంతకుముందు నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కాగా, తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. తెలంగాణ దాఖలు చేసిన రిట్ పిటిషన్ వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని న్యాయస్థానం సూచించింది. సూట్ దాఖలు చేస్తే గోదావరి నది పరీవాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి వస్తాయని ధర్మాసనం పేర్కొంది. ఇంకా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు కూడా వినాల్సి ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. మా వాదనలు వినిపించాం : ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేసినట్లు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో తెలిపారు. ఆర్టికల్ 131 రూపంలో రావాలని సీజేఐ సూచించారన్న మంత్రి ఉత్తమ్, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని న్యాయస్థానం చెప్పిందన్నారు. సీజేఐ సూచన మేరకు పిటిషన్ ఉపసంహరించుకున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ వాదనలు బలంగా వినిపించినట్లు తెలిపారు. గత సోమవారం కూడా విచారణ జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం తరఫున తమ వాదనలు వినిపించినట్లు చెప్పారు. గత సోమవారం ఇచ్చిన వాదనలకు అదనంగా ఇవాళ మరికొన్ని వాదనలు వినిపించామని అన్నారు. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ఇందులో ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు.

"సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారు. వారి సూచన మేరకు రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మా వాదనలు వినిపించాం. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం. ఏపీ ప్రభుత్వ ఉల్లంఘనలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయట్లేదని కూడా కోర్టుకు చెప్పాం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. స్టాప్ వర్క్ ఆర్డర్ను అమలు చేయట్లేదు : నీళ్ల విషయంలో ఏపీ ప్రభుత్వం అనేక ఉల్లంఘనలు చేసిందని, వాటన్నింటినీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయట్లేదని కూడా కోర్టుకు వివరించామన్నారు. ఏపీకి కేటాయించిన 484.5 టీఎంసీలు ఎక్కువగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏపీ ప్రభుత్వం గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ముందుకెళ్తోందని ధర్మాసనానికి చెప్పామన్నారు.

**అసలు తెలంగాణ పిటిషన్ ఎందుకు దాఖలు చేసింది**

అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

**కేంద్రం ఆర్థిక సాయం చేయకుండా ఆదేశాలివ్వండి**

ఈ అంశాల్లో కేంద్ర జల సంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ)లకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని తెలంగాణ సుప్రీంకోర్టును కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

## 18న ములుగు జిల్లాలోనే కేబినెట్ భేటీ?

● జాతర ఏర్పాట్లు ప్రత్యక్షంగా పర్యవేక్షించే యోచన
● బడ్జెట్ సమావేశాలు, ఆర్థిక పరిస్థితిపై చర్చ
● గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంకేతం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశానికి సంబంధించి వినిపిస్తున్న తాజా సమాచారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 18వ తేదీన రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. అయితే, ఈ సమావేశం నిర్వహణ వేదిక విషయంలో ప్రభుత్వం ఒక వినూత్న నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా సచివాలయంలో జరిగే ఈ అత్యున్నత స్థాయి సమావేశాన్ని, ఈసారి ములుగు జిల్లాలోని ప్రసిద్ధ గిరిజన క్షేత్రమైన మేడారంలో నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో, అక్కడే మంత్రిమండలి సమావేశం నిర్వహించడం ద్వారా పండుగ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలో త్వరలో జరగనున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల తేదీలను ఖరారు చేయడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి , వివిధ శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై మంత్రిమండలి సమగ్రంగా చర్చించనుంది. అలాగే, మేడారం జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, నిధుల విడుదల, భద్రతా ఏర్పాట్లపై ఈ భేటీలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో కేబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే కాకుండా, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పాలని రేవంత్ రెడ్డి సర్కార్ యోచిస్తోంది. ఈనెల 18న జరిగే ఈ భేటీ తర్వాత రాష్ట్రానికి సంబంధించి మరిన్ని కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.




# మాది మనసున్న ప్రభుత్వం

● దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే జంటకు రెండు లక్షలు సహాయం

● దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మాది మనసున్న ప్రభుత్వం అందుకే సమాజంలోని అన్ని రకాల సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ పరిష్కారం చూపిస్తూ ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో ఆయన ప్రసంగించారు. సంక్షేమం అంటే గతంలో కొన్ని శాఖలకే నిధులు మంజూరు చేసేవారు కానీ మా ప్రభుత్వం దివ్యాంగులతో పాటు అన్ని శాఖల సంక్షేమానికి నిధులు కేటాయిస్తుందని తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పాం చెప్పినట్టుగానే దివ్యాంగుల జంట వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఉన్న ప్రోత్సాహం లక్ష నుంచి రెండు లక్షలకు పెంచుతూ విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో దివ్యాంగులకు 60 కోట్లు కేటాయిస్తే మా ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లో 100 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బాగా డబ్బులు ఉన్నవారు కొనుగోలు చేసే రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్‌డ్ వాహనాలు, బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, బ్యాటరీ వీల్ చైర్లు దివ్యాంగులకు ప్రభుత్వమే ఖర్చు భరించి అందజేస్తుందని తెలిపారు. ఈ పరికరాలను ఉపయోగించుకొని దివ్యాంగులు పైకి ఎదగాలని డిప్యూటీ సీఎం సూచించారు. దివ్యాంగులు పదోన్నతి పొందితే ప్రస్తుతం పని చేస్తున్న ప్రాంతంలోనే పోస్టింగ్ ఇవ్వాలని జీఓ 34 ను మా ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.



# చారిత్రాత్మకమైన మానవీయ కార్యక్రమానికి శ్రీకారం

● సీఎం ఆదేశాల మేరకు మూడు కార్యక్రమాల ప్రారంభం ● దివ్యాంగులకు 50 కోట్లతో సహాయక పరికరాల పంపిణీ

● చిన్నారుల కోసం "బాల భరోసా.. వృద్ధుల కోసం "ప్రణాము డే కేర్ సెంటర్లు ● మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః చారిత్రాత్మకమైన మానవీయ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు మూడు కార్యక్రమాలను ప్రారంభించుకుంటున్నామని, దివ్యాంగులకు 50 కోట్లతో సహాయక పరికరాల పంపిణీ, చిన్నారుల కోసం "బాల భరోసా..వృద్ధుల కోసం "ప్రణాము డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

బాల భరోసా స్కీమ్ కింద అంగన్వాడి కేంద్రాల్లోనే చిన్నారుల సమస్యలను గుర్తించి పూర్తిస్థాయిలో చికిత్స అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది

వారిలో ఉన్న వైకల్యాన్ని ఎదుగుదల లోపాన్ని గుర్తించి ఉచితంగానే శస్త్ర చికిత్సలు చేపిస్తాం. దివ్యాంగుల సంక్షేమానికి మా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

గతంలో ఈ శాఖకు మంత్రిగా ఉన్న నేను.. వికలాంగుల ఉపాధి కోసం జాబ్ పోర్టను ఏర్పాటు చేశాము. వికలాంగుల మధ్య వివాహం జరిగితే లక్ష రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించాము. దివ్యాంగుల వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా వారి ఆత్మగౌరవాన్ని పెంచేలా మా ప్రభుత్వం కృషి చేస్తుంది

జీవితాలలో ట్రై సైకిల్స్, స్కూటర్లు, వ్యాపారాలు చేసుకునే విధంగా మూడు చక్రాల వాహనాలను పూర్తిగా ఉచితంగానే వికలాంగులకు అందిస్తున్నాం

గతంలో ఎన్నడు లేనివిధంగా సీఎం గారు పెద్ద మనసు చేసుకొని 50 కోట్లు దివ్యాంగుల పరికరాల కోసం కేటాయించారు. వారి ఆలోచనలకు అనుగుణంగా దివ్యాంగుల కోసం స్పెషల్ బడ్జెట్ కేటాయించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు ధన్యవాదాలు. గతంలో ఏడాదికి కోటి రూపాయలు మాత్రమే వికలాంగుల పరికరాల కోసం ఇచ్చేవారు. ఇప్పుడు ఆ బడ్జెట్ ను 50 కోట్లకు పెంచిన సీఎం, డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు. మనలను పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు ఒంటరి జీవితాన్ని అనుభవించవద్దని వారి కోసము డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాము. ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని పెంచేందుకు ఈ డేకేర్ సెంటర్లు ఉపయోగపడతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

డీజీపీ కార్యాలయంలో మంత్రి సీతక్క ట్రైబల్ పోలీస్ బెటాలియన్ సమస్యలపై భేటీ హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డితో మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, జారే ఆది నారాయణలతో కలిసి మంగళవారం నాడు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి లోని ట్రైబల్ పోలీస్ బెటాలియన్‌కు సంబంధించిన పలు సమస్యలను మంత్రి, ఎమ్మెల్యేలు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. ట్రైబల్ పోలీస్ బెటాలియన్‌లో నూతన రిక్రూట్మెంట్లు, పదోన్నతులు, స్థానికత, బదిలీల అంశాల్లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు వివరించారు. ఈ సమస్యల వల్ల ట్రైబల్ యువత, పోలీస్ సిబ్బందిలో అసంతృప్తి నెలకొని ఉందని, తక్షణమే పరిష్కారాలు చూపాలని వారు డీజీపీని కోరారు. ట్రైబల్ పోలీస్ బెటాలియన్‌ను బలోపేతం చేయాలంటే ఉద్యోగ భద్రత, నూతన నియామకాలు, బదిలీలు పదోన్నతులు కల్పించడం అత్యంత అవసరమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ అంశాలపై డీజీపీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ట్రైబల్ బెటాలియన్ సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి తగిన పరిష్కారాలు తీసుకుంటానీ తెలిపారు. ఇదే సందర్భంలో త్వరలో జరగనున్న మేడారం మహా జాతరకు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై కూడా మంత్రి సీతక్క డీజీపీతో చర్చించారు. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు పోలీసు సిబ్బందిని కూడా నియమించాలని సూచించారు. అనంతరం



మంత్రి సీతక్క డీజీపీకి మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికను అందజేసి, పోలీస్ కుటుంబాలందరినీ జాతరకు ఆహ్వానించారు. ఆదివాసీ సంప్రదాయాలు, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన మేడారం జాతరకు ప్రతి ఒక్కరూ రావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఏటూరు నగరానికి చెందిన డీఎస్పీ ప్రవీణ్ ను సన్మానించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన డి.పి. ప్రవీణ్, గ్రూప్--× పరీక్షల్లో డీఎస్పీగా ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాభవన్‌లో రాష్ట్ర మంత్రి సీతక్కను ప్రత్యేకంగా కలిశారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్‌ను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి అభినందించారు. అనేక అవరోధాలు, కష్టాలను అధిగమించి కఠినమైన పోటీ పరీక్షలో విజయం సాధించిన ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, తాను ఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే సమయంలో సీతక్క తరచుగా తమ పాఠశాలను సందర్శించేవారని, ఆ సందర్భాల్లో ఆమె చెప్పిన మాటలు తనకు ఎంతో ప్రేరణనిచ్చాయని పేర్కొన్నారు. ఆ ప్రోత్సాహమే తనను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని ఆయన అన్నారు.

## నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలి

● స్టడీ సర్కిల్‌లో మరింత మెరుగైన సౌకర్యాల కల్పన
● గ్రూప్ 1 ట్రైనీలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నూతన ఆలోచనలు చేసి సరికొత్త కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మేలు చేసేలా మీరు అత్యంత నిబద్ధతతో ముందుకు వెళ్లాలన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన స్థానం నుంచి వచ్చిన మీరు రేపటి రోజున వెనుకబడిన వారికి, సమాజంలో నిలదొక్కుకోవాడినికి ఇబ్బందులు పడుతున్నవారికి మీరంతా తోడ్పాటును అందించాలన్నారు. సోమవారం నాడు ప్రజాభవన్ లో తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొంది గ్రూప్ 1 సాధించిన శిక్షణపొందుతున్న వారికి మెమంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యంత్రితో పాటు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్, ఎంపీ బలరామ్ నాయక్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక స్టడీ సర్కిల్ లో మౌలిక వసతులు ఏమిధంగా మెరుగు పరిచమామో మీకందరికీ తెలుసన్నారు. ఇప్పుడున్న వసతులను మరింతగా మెరుగుపరిచేందుకు వచ్చే ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ భవన్ ముందున్న ఎకరమున్నర స్థలాన్ని బాగు చేపించి అక్కడ నిరంతరం విద్యాసదుపాయాలు కల్పిస్తామని ప్రకటించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 1కు ఎంపికై శిక్షణ పొందుతున్న మీకు శుభాకాంక్షలు చెప్పారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్

● దేశంలోనే రోల్ మోడల్, గేమ్ చేంజర్ ● పనుల పూర్తి క్యాలెండర్ ఖరారు చేయండి

● నిధులకు ఇబ్బంది లేదు ప్రతి 15 రోజులకు ఒకసారి పిల్లలుకు పే చేస్తాం

● జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో మన పిల్లలు ప్రపంచంతో పోటీపడేలా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర ప్రభుత్వం డ్రీం ప్రాజెక్టు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, చీఫ్ సెక్రటరీ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రగతిపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పూర్తిచేసే బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్ల దేనిని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. టెండర్లు పూర్తి అయినచోట మంత్రి లేదా స్థానిక ఎమ్మెల్యే తో భూమి పూజ చేయించాలని, భవనాల నిర్మాణం పూర్తికి క్యాలెండర్ ఫిక్స్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రగతిపై సమీక్ష జరపాలని నెలలో ఒకసారి కలెక్టర్లు తమ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రదేశానికి తప్పకుండా వెళ్లాలని అక్కడే సమీక్ష నిర్వహించాలని తెలిపారు. స్కూల్స్ నిర్మాణంలో నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్స్ పేమెంట్ జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఇప్పటివరకు విడివిడిగా ఉన్నాయి వీటన్నిటిని ఒకే చోట చేర్చి ఒక గొప్ప సందేశాన్ని ప్రపంచానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్న అని తెలిపారు. సమాజంలో వర్గాలుగా విడగొట్టబడినట్టు ఉన్న వారందరినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా ఒకచోటకు తమ ప్రభుత్వం తీసుకురాబోతుందని తెలిపారు. ఈ పాఠశాలలు దేశంలోనే ఒక రోల్ మోడల్ గా, గేమ్ చేంజెర్లుగా మారలు ఉన్నాయని తెలిపారు.

అగ్రిమెంట్ పూర్తి చేసుకున్న 15 రోజుల్లో కాంట్రాక్టర్లు పని ప్రారంభించక పోతే కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అత్యధిక శాతం స్కూల్స్ అందుబాటులోకి రావాలని ఆదేశించారు. స్థానికంగా భూమి ఇతర సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే లేదా సిసిఎల్ఏ, చీఫ్ సెక్రటరీ తో కలెక్టర్లు మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. బిల్డింగ్స్ నిర్మాణంలో ఎప్పటికప్పుడు క్వాలిటీ చెక్ కోసం థర్డ్ పార్టీ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నిర్మాణం జరిగే ప్రాంతానికే క్వాలిటీ చెక్ బృందం వెళ్లాలని ఆదేశించారు. పనుల ప్రగతిపై వారానికి ఒకసారి చీఫ్ సెక్రటరీ కలెక్టర్ల నుంచి నివేదిక తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తాన్య, తదితరులు పాల్గొన్నారు.




### మున్సిపల్ ఎన్నికల్లోనూ

## కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సర్వేల ఆధారంగా అభ్యర్థులకు బీఫామ్‌లు ఇస్తామని చెప్పారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకున్నాం. మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం కాంగ్రెస్‌దే. నిజామాబాద్ నగరంలో మంచి మెజార్టీతో గెలవబోతున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది. గతంలో పేదవాడి సొంతింటి కల నెరవేరలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తోంది.

రెండో దశలోనూ మంజూరు చేస్తాం. నిజామాబాద్ జిల్లాకు మరో రెండు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఇస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఓట్ల రూపంలో మారనుంది. దేశంలో వేల ఉద్యోగాలను తొలగించిన ఘనత ప్రధాని మోదీది. భాజపాకు ఎందుకు ఓటెయ్యాలో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. దేవుడి పేరుతో ఓట్లు అడిగే హక్కు ఆ పార్టీకి ఎవరిచ్చారు? అలాంటి సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## రైతన్నలు యూరియా తగ్గించి న్యాచురల్ ఫార్మింగ్ వైపు మళ్లాలి

- పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోంది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

**పురుగులమందులకు వ్యతిరేకం..**

తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు.

**డ్రోన్ల మీద అవగాహన కల్పించాలి..**

అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## దేశ జనాభాలో ఓబీసీలు 52%

- కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలకు పెద్ద పీఠ వేయాలి
- కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలకు రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి
- ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న 2026--27 కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీలు సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న ఓబీసీల అభివృద్ధికి ఇది అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ అంచనాల ప్రకారం ఓబీసీలు దేశ జనాభాలో సగానికి మించినప్పటికీ, వారి సామాజిక--ఆర్థిక పరిస్థితి ఇప్పటికీ వెనుకబడి ఉందని గుజ్జ సత్యం తెలిపారు. విద్య, ఉద్యోగాలు, ఆర్థిక సహాయం, సామాజిక అభివృద్ధి వంటి రంగాల్లో ప్రత్యేక పథకాల ద్వారా ఓబీసీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు తగిన స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది (2025--26) బడ్జెట్‌లో ఓబీసీల సంక్షేమానికి సంబంధించి రూ.4 వేల కోట్లకు మించని కేటాయింపులు మాత్రమే ఉన్నాయని, ఇది మొత్తం కేంద్ర బడ్జెట్‌లో 0.1 శాతం కన్నా తక్కువేనని ఆయన విమర్శించారు. ఈ తక్కువ కేటాయింపుల వల్ల ఓబీసీలలో విద్యా వెనుకబాటుతనం, ఉద్యోగ అవకాశాల కొరత, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయని అన్నారు. మండల్ కమిషన్ సిఫార్సుల ప్రకారం 27 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, దానికి తగిన బడ్జెట్ మద్దతు లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. సీఏజీ నివేదికల ప్రకారం ఓబీసీలకు కేటాయించిన కొన్ని నిధులు వినియోగం కాకుండానే తిరిగి వెళ్లిపోతున్నాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని గుజ్జ సత్యం ఆరోపించారు. రూ.2 లక్షల కోట్ల కేటాయింపుతో ప్రత్యేక విద్యాసంస్థలు, ఉద్యోగ శిక్షణ కేంద్రాలు, ఆర్థిక సహాయ పథకాలను బలోపేతం చేయవచ్చని చెప్పారు. ఓబీసీల అభివృద్ధిలో పెట్టుబడి పెడితే దేశ జీడీపీ పెరుగుతుందని, పేదరికం తగ్గి ప్రభుత్వానికి పన్నుల రూపంలో మరిన్ని ఆదాయాలు వస్తాయని ఆర్థిక నిపుణులు కూడా చెబుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఓబీసీలలోని మరింత వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలంటే ప్రత్యేక బడ్జెట్ నిధులు ఉపయోగపడతాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లే ఓబీసీలకూ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓబీసీల ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం వంటి రంగాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి బలమైన పునాది పడుతుందని గుజ్జ సత్యం తెలిపారు. ఈ అంశాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని బడ్జెట్‌లో ఓబీసీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. "దేశంలో ఓబీసీలు అతిపెద్ద సామాజిక వర్గం. వారిని బలోపేతం చేస్తేనే భారత్ నిజంగా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది" అని గుజ్జ సత్యం వ్యాఖ్యానించారు.

ఈ మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా సెక్రటరీ సూర్యనారాయణ, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జెల్ల నరేందర్, మరపంగు వెంకన్న, కర్నాటి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

- డీఏపై సీఎం రేవంత్ ప్రకటన
- డీఏ కారణంగా రూ.227 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడబోతోందని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సంక్రాంతి వేళ ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఈ మేరకు డీఏ పై ఆయన ప్రకటన చేశారు. డీఏ పెంపు కారణంగా రూ.227 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడబోతోందని వెల్లడించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉద్యోగుల డైరీ , క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ బీ. శ్యాం , సెక్రటరీ శ్రీరాం రెడ్డి, శిరీష, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డా. రామారావు, డివిజినల్ అసోసియేషన్ ఆఫీసర్స్ ప్రసిడెంట్ షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారరు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి కొందరు కావాలనే కుట్రపూరితంగా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. గత పాలకులకు రూ.లక్షా 11 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిగా మార్చారు. తాము ఒక్కొక్కటి సర్దుకుంటూ వెళ్తుంటే చూస్తూ ఓర్వలేక ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఫామ్‌హౌజ్‌లో శుక్రాచార్యుడులాంటి వ్యక్తి ఉన్నారని అన్నారు. యజ్ఞాలు చేస్తుంటే మారీచులు అడ్డంకులు సృష్టించినట్లు సృష్టిస్తున్నారని తెలిపారు. పదే పదే ప్రజలు తిరస్కరిస్తున్నా కూడా వారిలో మార్పు రావడం లేదని అన్నారు.

**ఉద్యోగులే బాస్‌లు**

బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ.. ప్రజలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలకు మంచి చేద్దామని ప్రభుత్వం చూస్తుంటే.. ఇప్పుడు కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీసారి దివాలా తీశామని చెప్పుకున్నా కూడా మనకే ఎక్కువ నష్టమని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు వేస్తున్నామని తెలిపారు. తాము నిర్ణయాలు మాత్రమే తీసుకుంటాం.. అమలు చేయాల్సింది ఉద్యోగులే అని సూచించారు. రాష్ట్రంలో రాజకీయ ప్రతినిధులు రెండు వందల మంది ఉంటే.. ఉద్యోగులు పది లక్షల మంది ఉన్నారని చెప్పారు. ఉద్యోగులే కీలకమని అన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నా, చెడ్డపేరు తీసుకురావాలన్నా ఉద్యోగుల చేతుల్లోనే ఉందని అన్నారు. ఉద్యోగుల్లో కొంతమందికి నేనంటే ఇష్టం లేకపోయినా.. దయచేసి చెడ్డపేరు తీసుకొచ్చి పని ఎవరూ చేయొద్దని కోరారు. ఇష్టం ఉన్నా.. లేకున్నా మనందరం కలిసి పనిచేయాల్సిందే అని అన్నారు. పెద్ద మనసు చేసుకుని సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి వస్తే సంతోషంగా ఉంటుందని అందరూ అనుకుంటారు. కానీ బాధ్యత ఎక్కువ పెరుగుతుందని.. ఒక పార్టీ నేతగా రోజుకు 12 గంటలు పనిచేస్తే సరిపోతుంది. కానీ ప్రభుత్వాన్ని నడపాలంటే ఎక్కువ సమయం కావాలి, అందుకు అనుగుణంగా ఎక్కువ కష్టపడుతున్నామని అన్నారు.

**జిల్లాల విభజనకు కమిటీ :** ఉద్యోగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో డీఏ ఫైల్‌పై సంతకం చేశాను. సీఎం వస్తున్నారంటే ఏదో వస్తుందని ఆశిస్తుంటారు. అందుకే ఎవరినీ నిరాశ పర్చకుండా డీఏ ఇస్తున్నాం. ఇప్పుడు పెంచుతున్న డీఏ కారణంగా రూ.227 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడబోతోంది. అయినా ఉద్యోగుల కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నాం. ప్రమాద బీమా కూడా కోటి రూపాయలు అమలు చేస్తాం. ఉద్యోగులు అడిగిన సమస్యలు అన్నీ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో జిల్లాల పునర్విభజన అర్థంపర్థం లేకుండా చేశారు. జిల్లాల విభజనను రిటైర్డ్, మాజీ అధికారులతో కమిటీ వేస్తాం. వచ్చిన అభ్యంతాలు అన్నీ పరిష్కరిస్తాం. గతంలో నాలుగు మండలాలతో, ఐదు మండలాలతో జిల్లాలు చేశారు. ఇప్పుడు అలా ఉండదు. శాస్త్రీయంగా జిల్లాల విభజనను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

- అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులంతా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. గతేడాది మాదిరిగానే స్వామివారి సేవకు ముందుకు వచ్చి విరాళాలు సమర్పిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ అధికారులతో వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్వామివారి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు బ్రహ్మోత్సవాల నిర్వాహణకు విరాళాలను ప్రకటించారు. సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఏసీపి వెంకటస్వామి, ఈవో సుధాకర్, ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.





## రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలు

- పేదల ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు
- అక్రమార్కుల భరతం పడతాం - కబ్జాలపై ఉక్కుపాదం
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాల నిర్మాణం
- ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన నిర్మాణ దారులదే
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ ? రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ? సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం లో ఎస్. ఎస్. ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్ని ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు. ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల సాగర్‌కు పూర్తి స్థాయిలో సహకరిస్తున్న రేవంత్ రెడ్డి

- ఆయన నిజస్వరూపం, ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైంది
- మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నాడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మాత్రం విషయం మీ న్యాయవాది, మీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ గారికి తెలియదా? ఈ మాత్రం దానికి నీళ్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా వెళ్లాలా? ముఖ్యమంత్రిగా ఉంటూ మన నీటి హక్కులను ఏపీకి దారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణకు చేస్తున్న చారిత్రక ద్రోహం ఇది. రిట్ ఉపసంహరించుకొని, సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమే. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథే. ఈ లోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకొని, తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ అప్పనంగా నీళ్లను తరలించుకుపోతుంది. సంక్రాంతి పండుగ వేళ రేవంత్ చంద్రబాబుకు ఇచ్చిన గిఫ్ట్.. సుప్రీం కోర్టులో వేసిన ఈ బలహీనమైన రిట్టు. పోలవరం నల్లమల సాగర్ విషయంలో ముందు నుంచి రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి పూర్తిగా సహకరిస్తున్నది. పోను పోను అనుకుంటూనే రేవంత్ రెడ్డి ఆనాడు డిల్లీ మీటింగ్ కు వెళ్ళాడు.

ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకం పెట్టి తెలంగాణ నదీ జలాలకు మరణశాసనం రాశాడు. వేయను అంటూనే కమిటి వేసి ఏపీ జల దోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీం కోర్టు కు వెళ్ళి నల్లమల సాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పస లేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమల సాగర్ కు మద్దతు ప్రకటించాడు. మేం నిలదీస్తే బనకచర్లను అడ్డుకుంటాం, సుప్రీంకోర్టుకు వెళ్తాం అని నమ్మ బలికిన రేవంత్ రెడ్డి, నేడు కావాలనే బలహీనమైన పిటిషన్ వేసి తెలంగాణకు మోసం చేశాడు. పంచాయతీలు వద్దు, న్యాయస్థానాలు వద్దు మనమే కూర్చొని చర్చించుకుందాం అన్న రేవంత్ రెడ్డి మాటల అంతర్యం ఏమిటి? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్ప చెప్పడమేనా మీ చర్చల లక్ష్యం. తెలంగాణలోని కృష్ణా, గోదావరి నదులపై చంద్రబాబు, ఆంధ్రా ప్రభుత్వం అడ్డుకోని ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా? అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డి నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు. రేవంత్ రెడ్డి.. నీ గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే తెలంగాణను సాధించిన బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. నీ దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం పోరు చేస్తాం అని హరీష్ రావు అన్నారు.

### బీఆర్ఎస్ హయాంలోని అభివృద్ధిని చూస్తుంటే

## కడుపు నిండినట్టు అయ్యింది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ హయాంలోని అభివృద్ధిని చూస్తుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు.

కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ఫ్లైవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

## యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- వివేకానంద మాటలు సంకల్ప సాధనకు వజ్రాయుధం
- కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి
- స్వామి వివేకానందుడు స్ఫూర్తిదాత
- బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు
- స్వామి వివేకానంద ఎందరికో ఆదర్శం
- న్యాయమూర్తి నరసింహారెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి అన్నారు. జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా తెలుగు జాతీయ సారస్వత పరిషత్, ఆది లీల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో జరిగిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువకవి సమ్మేళనం, వివేకానంద స్ఫూర్తి అవార్డుల ప్రధానం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాంస్కృతిక బంధువు మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ నేటి యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి ఉండాలని స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తినిచ్చిన మాటలు చెప్పారు నేటి యువత క్షణిక కావేశం తొ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు మరియు సమయాన్ని వృధా చేసుకుంటూ డ్రగ్స్ కు గంజాయికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నార న్నారు. సంకల్పబలం గట్టిగా ఉండి ముందుకు వెళ్లాలి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజయాన్ని ముద్దాడాలని చెబుతూ భారతదేశంలో యువశక్తి క్షీణిస్తుంది వారు అభిప్రాయపడ్డారు. మరో విశిష్ట అతిథి తెలంగాణా భూ స్వాధీన కోర్ట్ న్యాయమూర్తి నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద అడిగినట్లుగా నాకు వందమంది యువతను ఇవ్వండి ఈ దేశాన్ని అభివృద్ధి మార్గంలో పెడతాను అన్నారు బుద్ధిబలంతో పాటు శారీరక బలం దృఢంగా కలిగి ఉంటే దేశ ప్రగతి కి ఇవి సోపానాలు, వివేకానంద మాటలు సంకల్ప సాధనకు వజ్రాయుధమని స్వామి వివేకనందలగాయువ త ఆధ్యాత్మిక తేజస్సు కలిగి ఉండాలని వారు ఉపదేశించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వ కలాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని అనుకున్న విషయాన్ని వివేకానంద లాగ సాధించి తీరాలని ఆయన అన్నారు.

జాతీయ తెలుగు సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారు సభ మధ్య మధ్యన వివేకానంద సూక్తులు మరియు చలోక్తులతో సభను ఉత్తేజపరిచి దిగ్విజయంగా నడిపించారు, సుమారు 30 మంది యువకులకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి వివేకానంద స్ఫూర్తి అవార్డులు ప్రదానం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, ఛార్మినార్ జోన్
సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.04/EE.Div.No.28/GHMC/2025-26, తేది: 12-01-2026
పని పేరు: మెయింటెనెన్స్ పనుల సంఖ్య: (08). అంచనా వ్యయం: 12.45 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 13-01-2026 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 17-01-2026 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ షేక్ సనౌద్దిన్, సెల్: 7993727669.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్- 28, GHMC
DIPR.RO.No.13586-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-01-2026

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్
hmda Growing Global
HGCL ఆఫీస్ బిల్డింగ్, 2వ అంతస్తు, ఖాజాగూడ రోడ్,
అడ్జాసెంట్ ఓఆర్ఆర్, నానక్‌రాంగూడ, హైదరాబాద్ - 500 104, Email:cgmhgcl@gmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. 38/CGM(T)/HGCL/DGM(T)-IV/2025-26, తేది: 08-01-2026
ఆదిలాబాద్ (జిల్లా)లోని నష్టపరిహార అటవీకరణ భూమికి చైన్‌లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పని కోసం ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండర్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రారంభ తేదీ: 13.01.2026. టెండర్ సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 27.01.2025 మ॥ 3.00 గంటల వరకు. సాంకేతిక బిడ్ తెరిచే తేదీ మరియు సమయం: 27.01.2025 మ॥ 3.30 గంటలకు. మరిన్ని వివరాల కోసం https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. ఈ బిడ్ నోటీసుకు సంబంధించిన ఏవైనా సవరణలు, నవీకరణలు ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో ప్రచురించబడతాయి.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (T)
HGCL
DIPR.RO.No.13590-PP/CL/Advt/1/2025-26 , Dt: 12-01-2026

# ట్రంప్ రాజకీయంతో 'ప్రపంచ క్రమం' దిశ మారుతుందా ?

- 66 అంతర్జాతీయ సంస్థల నుంచి తప్పుకున్న అమెరికా
- తమ దేశ ప్రయోజనాలకు ఆయా సంస్థలు విరుద్ధంగా ఉన్నాయని ప్రకటన
- వీటిలో ఐక్యరాజ్య సమితి 31 అనుబంధ సంస్థలు
- ఈ సంస్థలకు భారీగా నిధులు సమకూరుస్తున్న అగ్రరాజ్యం
- తాజా పరిణామాలతో నిధుల లేమితో సంస్థలు ఇబ్బంది పడే ఆస్కారం

తేజస్విని
హైదరాబాద్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం అంతర్జాతీయ వేదికపై ఒక సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయనే కారణంతో మొత్తం 66 అంతర్జాతీయ సంస్థల నుండి తప్పుకుంటున్నట్లు వైట్ హౌస్ వెల్లడించింది. ఇందులో 31 ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు కాగా, 35 ఇతర స్వతంత్ర సంస్థలు ఉన్నాయి.

**ప్రధాన కారణాలు :** ట్రంప్ ప్రభుత్వం ఈ 66 అంతర్జాతీయ సంస్థల నుండి వైదొలగడానికి గల కారణాలను విశ్లేషిస్తే, ప్రధానంగా మూడు కీలక అంశాలు కనిపిస్తాయి.

**1. అమెరికా వ్యతిరేక విధానాలు – నిధుల దుర్వినియోగం :** ట్రంప్ ప్రభుత్వ వాదన ప్రకారం, అమెరికా ఈ సంస్థలకు భారీగా నిధులు సమకూరుస్తున్నప్పటికీ, ఆ సంస్థలు అమెరికా జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయడం లేదు.

**ఆర్థిక భారం:** అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్ము బిలియన్ల కొద్దీ డాలర్లు ఈ సంస్థలకు వెళ్తోంది. ఈ నిధులను విదేశాల్లో ఖర్చు చేయడం కంటే, అమెరికా లోపల మౌలిక సదుపాయాల కల్పనకు, సరిహద్దు భద్రతకు వాడాలన్నది వారి ఉద్దేశం.

**చైనా ప్రభావం:** ఐక్యరాజ్యసమితిలోని కొన్ని సంస్థలు చైనా వంటి ప్రత్యర్థి దేశాల ప్రభావానికి లోనవుతున్నాయని, అమెరికా నుండి నిధులు తీసుకుంటూనే చైనా ప్రయోజనాలకు కొమ్ముకాస్తున్నాయని ట్రంప్ బృందం ఆరోపిస్తోంది.

**సార్వభౌమాధికారం:** అంతర్జాతీయ ఒప్పందాలు అమెరికా సొంతంగా నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుపడుతున్నాయని, ఒక దేశంగా అమెరికా స్వతంత్రంగా ఉండాలంటే ఈ కట్టుబాట్ల నుండి బయటకు రావాలని ప్రభుత్వం భావిస్తోంది.

**2. సామాజిక భావజాలం:** ట్రంప్ ప్రభుత్వం ఈ సంస్థల వైఖరిని తీవ్రంగా విమర్శించడానికి ప్రధాన కారణం అవి అనుసరిస్తున్న సామాజిక విధానాలు.

సాంప్రదాయ విలువలు: వైవిధ్యం, సమానత్వం మరియు సమగ్రత పేరుతో ఈ సంస్థలు చేస్తున్న ప్రయోగాలు అమెరికాలోని సాంప్రదాయ కుటుంబ మరియు సామాజిక విలువలకు విరుద్ధమని ప్రభుత్వం పేర్కొంది.

**లింగ వివక్ష మరియు సామాజిక** న్యాయం: ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం , జనాభా నిధి వంటి సంస్థలు గర్భస్రావాలకు మద్దతు ఇవ్వడం లేదా లింగ మార్పిడి వంటి అంశాలను ప్రోత్సహించడం అమెరికా ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం.

**రాజకీయ ఎజెండా:** ఈ సంస్థలు కేవలం అభివృద్ధి కోసం కాకుండా, ఒక నిర్దిష్టమైన వామపక్ష భావజాలాన్ని ప్రపంచవ్యాప్తంగా రుద్దడానికి ప్రయత్నిస్తున్నాయని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది.

**3. వాతావరణ ఒప్పందాలు :** ఇది అత్యంత కీలకమైన ఆర్థిక కారణం. వాతావరణ మార్పులపై పోరాటం పేరుతో అమలు చేస్తున్న నిబంధనలు అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని ట్రంప్ భావిస్తున్నారు.

**పారిస్ ఒప్పందం మరియు యు ఎన్ ఎఫ్ సిసిసి :** పారిస్ ఒప్పందం నుండి తప్పుకోవడమే కాకుండా, దానికి పునాది అయిన 'ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల ఒప్పంద చట్రం' నుండి కూడా తప్పుకోవడం ద్వారా వాతావరణ చర్చల నుండి అమెరికాను పూర్తిగా విడదీశారు.

**కర్బన ఉద్గారాల పరిమితులు:** ఈ ఒప్పందాల వల్ల అమెరికాలోని బొగ్గు, చమురు మరియు గ్యాస్ పరిశ్రమలపై భారీగా ఆంక్షలు ఉన్నాయి. వీటి వల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగి, అమెరికా ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లో పోటీ పడలేకపోతున్నాయి.

ఉపాధి కల్పన: వాతావరణ నిబంధనల నుండి బయటకు రావడం వల్ల అమెరికాలో తయారీ రంగం మళ్లీ పుంజుకుంటుందని, లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం నమ్ముతోంది. పర్యావరణం కంటే దేశ ఆర్థిక వృద్ధే ముఖ్యం అన్నది వారి స్పష్టమైన సందేశం.ట్రంప్ ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థల నుండి వైదొలగడం అనేది కేవలం ఒక దేశం తీసుకున్న నిర్ణయం కాదు, ఇది ఆధునిక ప్రపంచ చరిత్రలో ఒక మలుపు. దీనివల్ల ప్రపంచ వ్యవస్థ (వరల్డ్ ఆర్డర్) ఎలా మారబోతుందో, శక్తివంతమైన దేశాలపై దీని ప్రభావం ఎలా ఉంటుందో అన్నదే ఇప్పుడున్న ప్రధాన ప్రశ్న.

**ప్రపంచ వ్యవస్థలో రాబోయే పెనుమార్పులు:** గత ఎనిమిది దశాబ్దాలుగా ప్రపంచం అమెరికా నీడలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థల ద్వారా అమెరికా ప్రపంచానికి ఒక క్రమశిక్షణను, నియమాలను నిర్దేశించింది. ఇప్పుడు అమెరికా స్వయంగా ఆ నియమాల నుండి తప్పుకోవడం వల్ల, దశాబ్దాలుగా ఉన్న "ఉదార వాద ప్రపంచ క్రమం" కుప్పకూలే ప్రమాదం ఉంది. దీనివల్ల దేశాల మధ్య సహకా రం కంటే పోటీ, వివాదాలు పెరిగే అవకాశం ఉంది. ఈ ఉపసంహరణ వల్ల ప్రపంచం "బహుధ్రువ వ్యవస్థ" (మల్టీ పోలార్ వరల్డ్)వైపు వేగంగా అడుగులు వేస్తోంది. అంటే ఇకపై ప్రపంచం ఒకే అగ్ర రాజ్యం చుట్టూ తిరగదు. ప్రాంతీయ శక్తులు (చైనా, భారత్, యూరప్) తమ స్వంత ప్రయోజనాల కోసం కొత్త కూటములను ఏర్పాటు చేసుకుంటాయి. దీనివల్ల అంత ర్జాతీయ చట్టాల కంటే "ఎవరి శక్తి వారికే" అనే సూత్రం బలం పుంజుకుంటుంది. ఇది చిన్న దేశాలకు రక్షణ కరువయ్యేలా చేస్తుంది. చివరగా, ఈ మార్పు "ప్రపంచీకర ణ"కు తిరోగమనంగా మారుతుంది. పర్యావరణం,వాణిజ్యం, మానవ హక్కుల వం టి సామాన్య లక్ష్యాల కంటే, దేశాలు తమ దేశీయ సరిహద్దులు ం ఆర్థిక ప్రయో జనాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తాయి. దీనివల్ల అంతర్జాతీయ సంస్థలు కేవ లం పేరుకే ఉండి, ఎటువంటి అధికారం లేని సంస్థలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

**దేశాల వారీగా ప్రభావం**

**1. చైనా:** నూతన అగ్రరాజ్యంగా ఎదుగుదల

అమెరికా ఖాళీ చేసిన ప్రతి అంతర్జాతీయ వేదికను చైనా తన గుప్పిట్లోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

**నిధుల ప్రభావం:** ఐక్యరాజ్యసమితి సంస్థలకు అమెరికా నిధులు నిలిపివేస్తే, చైనా ఆ లోటును భర్తీ చేసి, ఆ సంస్థల్లో తన దేశీయులను కీలక పదవుల్లో కూర్చోబెడుతుంది.

**ప్రత్యామ్నాయ వ్యవస్థలు:** పశ్చిమ దేశాల ప్రభావం లేని కొత్త అంతర్జాతీయ నియమాలను చైనా రూపొందించే అవకాశం ఉంది. ఇది ఆసియా మరియు ఆఫ్రికా దేశాలపై చైనా పట్టును మరింత పెంచుతుంది.

**2. భారతదేశం: సవాళ్లు, అవకాశాలు**భారతదేశానికి ఇది ఒక క్లిష్ట సమయం. అమెరికా మిత్రదేశంగా ఉన్నప్పటికీ, దాని నిర్ణయాలు భారత్‌పై ద్వంద్వ ప్రభావాన్ని చూపుతాయి.

**వ్యూహాత్మక సవాలు:** అంతర్జాతీయ సంస్థల్లో (ఉదాహరణకు డబ్ల్యు హెచ్ ఓ లేదా మానవ హక్కుల మండలి) చైనా బలం పెరగడం భారత్‌కు ముప్పు. సరిహద్దు వివాదాల సమయంలో అంతర్జాతీయ మద్దతు కూడగట్టడం భారత్‌కు కష్టతరం కావచ్చు.

**నాయకత్వ అవకాశం:** అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకగా భారత్ నిలబడవచ్చు. అమెరికా వదిలేసిన నాయకత్వ బాధ్యతలను భారత్ అందుకొని, ప్రపంచ వేదికపై ఒక బాధ్యతాయుతమైన శక్తిగా ఎదగడానికి ఇది ఒక మార్గం.

**పర్యావరణం:** అమెరికా తప్పుకోవడం వల్ల పర్యావరణ లక్ష్యాల భారం భారత్ వంటి దేశాలపై పడుతుంది. ఇది ఆర్థికంగా కొంత భారమైనప్పటికీ, స్వచ్ఛ ఇంధన రంగంలో భారత్ ప్రపంచానికి మార్గదర్శిగా మారే అవకాశం ఉంది.

**3. యూరోపియన్‌యూనియన్‌మరియు రష్యా:** యూరప్ దిక్కుతోచని స్థితి: భద్రత కోసం ఎప్పుడూ అమెరికాపై ఆధారపడే యూరప్, ఇప్పుడు తన సొంత సైనిక మరియు ఆర్థిక వ్యూహాలను రూపొందించుకోవాల్సి ఉంటుంది. ఇది యూరోపియన్ దేశాల మధ్య విభేదాలకు కూడా దారితీయవచ్చు.

**రష్యా దూకుడు:** అంతర్జాతీయ సంస్థల పట్టు సడలడం రష్యాకు అనుకూలం. ఉక్రెయిన్ వంటి సరిహద్దు వివాదాల్లో అంతర్జాతీయ ఒత్తిడి తగ్గితే, రష్యా తన ప్రాంతీయ ఆధిపత్యాన్ని మరింత పెంచుకుంటుంది.

**ఐక్యరాజ్యసమితి అస్తిత్వానికి ముప్పు:**

ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఇంత భారీ స్థాయిలో ఒకేసారి అనేక విభాగాల నుండి అగ్రరాజ్యం తప్పుకోవడం ఇదే మొదటిసారి.

**నిధుల సంక్షోభం:** ఐక్యరాజ్యసమితి బడ్జెట్‌లో సుమారు 22 శాతం వాటాను అమెరికానే భరిస్తుంది. ఇప్పుడు 31 ఐక్యరాజ్యసమితి సంస్థల నుండి తప్పుకోవడం వల్ల, ఆయా సంస్థలు నడవడం దాదాపు అసాధ్యం అవుతుంది. ఉదాహరణకు, ఐక్య రాజ్యసమితి నీటి విభాగం లేదా జనాభా నిధి వంటివి నిధుల లేమితో మూతపడే పరిస్థితి రావచ్చు.

**ప్రాసంగికత కోల్పోవడం:** అమెరికా లేని ఐక్యరాజ్యసమితి కేవలం చర్చా వేదికగా మాత్రమే మిగిలిపోతుంది. ముఖ్యమైన నిర్ణయాలను అమలు చేసే అధికారం లేదా ప్రభావం ఆ సంస్థలకు ఉండదు. ఇది ఐక్యరాజ్యసమితి పతనాన్ని సూచించే ప్రమాదం ఉంది.

**అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ – నేర విచారణ:**

ట్రంప్ ప్రభుత్వం "నేరస్థుల ట్రిబ్యునల్స్ కోసం అంతర్జాతీయ అవశేష యంత్రాంగం" మరియు "అంతర్జాతీయ న్యాయ కమిషను వంటి వాటి నుండి వైదొలగడం ప్రపంచ న్యాయ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

**నేరస్థులకు రక్షణ:** యుద్ధ నేరాలకు లేదా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడే నాయకులను అంతర్జాతీయంగా విచారించే వ్యవస్థ బలహీనపడుతుంది.

నియంతృత్వ పోకడలు: అంతర్జాతీయ న్యాయం పట్ల భయం లేకపోతే, వివిధ దేశాల్లో అంతర్గత అణచివేత పెరిగే అవకాశం ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా అశాంతికి దారితీస్తుంది.

**కొత్త కూటముల ఆవిర్భావం**

**అమెరికా ఒక పక్కకు తప్పుకోవడంతో, ప్రపంచం తనను తాను పునర్వ్యవస్థీకరించుకుంటుంది:** యూరప్-భారత్-జపాన్ కూటమి: చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి మరియు అమెరికా వదిలేసిన బాధ్యతలను పంచుకోవడానికి ఈ దేశాలు ఒక బలమైన ప్రజాస్వామ్య కూటమిగా ఏర్పడవచ్చు.

**గ్లోబల్ సౌత్ నాయకత్వం:** ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికా దేశాలు తమ ప్రయోజనాల కోసం భారత్ వైపు చూసే అవకాశం ఉంది. అమెరికా వైదొలగడం వల్ల ఆఫ్రికా ఆర్థిక కమిషన్ వంటి సంస్థలు దెబ్బతింటాయి, కాబట్టి ఆ దేశాలకు కొత్త మిత్రులు అవసరం.

**బహుపాక్షిక ఒప్పందాల ముగింపు**: ఇకపై ప్రపంచ దేశాలు 'అందరితో కలిసి' కాకుండా, కేవలం తమకు నచ్చిన దేశాలతో మాత్రమే 'ద్వైపాక్షిక' ఒప్పందాలు చేసుకునే ధోరణి పెరుగుతుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 66 అంతర్జాతీయ సంస్థల నుండి వైదొలగాలని తీసుకున్న నిర్ణయం, ఆధునిక చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన భౌగోళిక రాజకీయ పరిణామం. ఇది కేవలం అమెరికా తన ఆర్థిక వనరులను ఆదా చేసుకోవడం కోసం తీసుకున్న నిర్ణయం మాత్రమే కాదు, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత నిర్మించబడిన ప్రపంచ క్రమాన్ని (వరల్డ్ ఆర్డర్ ) పునర్నిర్మించే ఒక భారీ ప్రయత్నం.

దశాబ్దాలుగా ప్రపంచానికి 'రక్షకుడిగా' మరియు 'పెద్దన్నగా' వ్యవహరించిన అమెరికా, ఇప్పుడు తన బాధ్యతల నుండి తప్పుకొని "అమెరికా ఫస్టు అనే నినాదంతో ఏకాంతవాదం వైపు మొగ్గు చూపుతోంది. దీనివల్ల అంతర్జాతీయ వేదికలపై అమెరికాకు ఉన్న నైతిక అధికారం మరియు విశ్వసనీయత తగ్గే అవకాశం ఉంది.అమెరికా వదిలిపెట్టిన నాయకత్వ శూన్యతను చైనా వంటి దేశాలు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాయి. ఇది ప్రపంచాన్ని ప్రజాస్వామ్య విలువల నుండి నియంతృత్వ లేదా లాభాపేక్ష కలిగిన నిబంధనల వైపు నడిపించే ప్రమాదం ఉంది. భారత్ వంటి దేశాలు ఇప్పుడు అటు అమెరికాతో సంబంధాలను కాపాడుకుంటూనే, ఇటు చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి కొత్త వ్యూహాలను రచించాల్సి ఉంటుంది.

జనవరి 2026 తర్వాత ప్రపంచం గతంలో కంటే భిన్నంగా ఉండబోతోంది. అంత ర్జాతీయ సంస్థలు తమ మనుగడ కోసం అమెరికాపై కాకుండా ఇతర దేశాల సహకారంపై ఆధారపడాల్సిన సమయం వచ్చింది. ఈ మార్పులు ప్రపంచానికి కొత్త అవకాశాలను ఇస్తాయా లేక అరాచకానికి దారితీస్తాయా అన్నది కాలమే నిర్ణయించాలి. అమెరికా తనను తాను 'మళ్ళీ గొప్పగా' మార్చుకునే క్రమంలో, ప్రపంచం తనను తాను ఎలా కాపాడుకుంటుందో వేచి చూడాలి.



### అమెరికా వైదొలగుతున్న 31 ఐక్యరాజ్యసమితి సంస్థలు

ఆర్థిక మరియు సామాజిక వ్యవహారాల విభాగం
ఆర్థిక మరియు సామాజిక మండలి -- ఆఫ్రికా ఆర్థిక కమిషన్
ఆర్థిక మరియు సామాజిక మండలి -- లాటిన్ అమెరికా మరియు కరేబియన్ ఆర్థిక కమిషన్
ఆర్థిక మరియు సామాజిక మండలి -- ఆసియా మరియు పసిఫిక్ ఆర్థిక మరియు సామాజిక కమిషన్
ఆర్థిక మరియు సామాజిక మండలి -- పశ్చిమ ఆసియా ఆర్థిక మరియు సామాజిక కమిషన్
అంతర్జాతీయ న్యాయ కమిషన్
నేరస్థుల ట్రిబ్యునల్స్ కోసం అంతర్జాతీయ అవశేష యంత్రాంగం
అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం
ఆఫ్రికాపై ప్రత్యేక సలహాదారు కార్యాలయం
సాయుధ పోరాటాల్లోని పిల్లలపై సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి కార్యాలయం
సంఘర్షణల్లో లైంగిక హింసపై సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి కార్యాలయం
పిల్లలపై హింసకు వ్యతిరేకంగా సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి కార్యాలయం
శాంతి స్థాపన కమిషన్
శాంతి స్థాపన నిధి
ఆఫ్రికా సంతతికి చెందిన ప్రజల కోసం శాశ్వత వేదిక
నాగరికతల కూటమి
అటవీ నిర్మూలన తగ్గింపు మరియు ఉద్గారాల నియంత్రణ కార్యక్రమం
వాణిజ్యం మరియు అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి సమావేశం
ప్రజాస్వామ్య నిధి
ఐక్యరాజ్యసమితి ఇంధన విభాగం
లింగ సమానత్వం మరియు మహిళా సాధికారత సంస్థ
ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల ఒప్పంద చట్రం
మానవ స్థావరాల కార్యక్రమం
శిక్షణ మరియు పరిశోధన సంస్థ
ఐక్యరాజ్యసమితి సముద్రాల విభాగం
జనాభా నిధి
సాంప్రదాయ ఆయుధాల రిజిస్టర్
సమన్వయం కోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ బోర్డు
సిస్టమ్ స్టాఫ్ కాలేజీ
ఐక్యరాజ్యసమితి జల వనరుల విభాగం
ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయం

**అమెరికా వైదొలగుతున్న 35 ఇతర అంతర్జాతీయ సంస్థలు**

24/7 కార్బన్ రహిత ఇంధన ఒప్పందం
కొలంబో ప్లాన్ కౌన్సిల్
పర్యావరణ సహకార కమిషన్
ఎడ్యుకేషన్ కాంట్ వెయిట్ (విద్య కోసం నిధి)
హైబ్రిడ్ బెదిరింపుల నిరోధక యూరోపియన్ కేంద్రం
యూరోపియన్ జాతీయ రహదారుల పరిశోధన లాబొరేటరీల ఫోరమ్
ఫ్రీడమ్ ఆన్‌లైన్ కూటమి
గ్లోబల్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ అండ్ రెసిలెన్స్ ఫండ్
గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం ఫోరమ్
సైబర్ నైపుణ్యంపై అంతర్జాతీయ ఫోరమ్
వలసలు మరియు అభివృద్ధిపై ప్రపంచ ఫోరమ్
గ్లోబల్ చేంజ్ రీసెర్చ్ కోసం ఇంటర్-అమెరికన్ ఇన్స్టిట్యూట్
మైనింగ్, ఖనిజాలు మరియు స్థిరమైన అభివృద్ధిపై అంతర్ ప్రభుత్వ ఫోరమ్
వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వ ప్యానెల్
జీవవైవిధ్యం మరియు పర్యావరణ సేవలపై అంతర్ ప్రభుత్వ సైన్స్-పాలసీ ప్లాట్‌ఫారమ్
సాంస్కృతిక ఆస్తుల పరిరక్షణ మరియు పునరుద్ధరణ అధ్యయన కేంద్రం
అంతర్జాతీయ పత్తి సలహా కమిటీ
అంతర్జాతీయ అభివృద్ధి న్యాయ సంస్థ
అంతర్జాతీయ ఇంధన ఫోరమ్
ఆర్ట్స్ కౌన్సిల్స్ మరియు సంస్కృతి సంస్థల అంతర్జాతీయ సమాఖ్య
ప్రజాస్వామ్యం మరియు ఎన్నికల సహాయం కోసం అంతర్జాతీయ సంస్థ
న్యాయం మరియు చట్టబద్ధత కోసం అంతర్జాతీయ సంస్థ
అంతర్జాతీయ సీసం మరియు జింక్ అధ్యయన బృందం
అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ
అంతర్జాతీయ సౌర కూటమి
అంతర్జాతీయ ఉష్ణమండల కలప సంస్థ
ప్రకృతి పరిరక్షణ కోసం అంతర్జాతీయ యూనియన్
పాన్ అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జాగ్రఫీ అండ్ హిస్టరీ
అట్లాంటిక్ సహకార భాగస్వామ్యం
ఆసియాలో పైరసీ మరియు సముద్రపు దొంగతనాలకు వ్యతిరేక సహకార ఒప్పందం
ప్రాంతీయ సహకార మండలి
21వ శతాబ్దపు పునరుత్పాదక ఇంధన పాలసీ నెట్‌వర్క్
ఉక్రెయిన్‌లోని సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్
పసిఫిక్ ప్రాంతీయ పర్యావరణ కార్యక్రమ సెక్రటేరియట్
కౌన్సిల్ ఆఫ్ యూరోప్ వెనిస్ కమిషన్

---

## యూరప్ మార్కెట్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' హవా!

యూరోపియన్ యూనియన్ మార్కెట్లలో భారతీయ వస్తువులకు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ముఖ్యంగా స్పెయిన్, జర్మనీ, బెల్జియం మరియు పోలాండ్ వంటి దేశాలు భారత ఎగుమతులకు ప్రధాన వేదికలుగా మారుతున్నాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గ్లోబల్ మార్కెట్‌లో అనిశ్చితి ఉన్నప్పటికీ ఐరోపా దేశాలకు భారత ఎగుమతులు స్థిరమైన వృద్ధిని కనబరుస్తున్నాయి. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊరటనిచ్చే పరిణామం.ఐరోపా కొనుగోలుదారుల లో స్పెయిన్ అత్యంత బలమైన వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–నవంబర్ కాలంలో, స్పెయిన్‌కు జరిగిన ఎగుమతులు ఏకంగా 56 శాతానికి పైగా పెరిగాయి. గత ఏడాది ఇదే కాలంలో 3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు, ఈ ఏడాది 4.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీనివల్ల భారత మొత్తం ఎగుమతుల్లో స్పెయిన్ వాటా 2.4 శాతానికి పెరిగింది. ఐరోపా భాగస్వామ్య దేశాలలో ఇంతటి భారీ వృద్ధిని నమోదు చేయడం ఒక రికార్డుగా చెప్పవచ్చు.జర్మనీ సైతం భారతీయ ఉత్పత్తులకు ఒక నమ్మకమైన మార్కెట్‌గా తన పట్టును నిలుపుకుంటోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది నెలల్లో జర్మనీకి ఎగుమతులు 9.3 శాతం పెరిగి 7.5 బిలియన్ డాలర్లకు చేరాయి. భారత ఎగుమతుల్లో 2.6 శాతం వాటాతో జర్మనీ మన దేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. జర్మనీ మార్కెట్ లో భారతీయ వస్తువులకు ఉన్న స్థిరమైన డిమాండ్, మన దేశ ఎగుమతుల వ్యూహం విజయవంతమవుతోందని సూచిస్తోంది.బెల్జియం మరియు పోలాండ్ దేశాలలో కూడా సానుకూల ధోరణులు కనిపిస్తున్నాయి. బెల్జియంకు ఎగుమతులు 4.2 బిలియన్ డాలర్ల నుండి 4.4 బిలియన్ డాలర్లకు పెరగగా, పోలాండ్‌కు ఎగుమతులు 7.6 శాతం వృద్ధిని నమోదు చేసి 1.82 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్పెయిన్‌లో వేగవంతమైన వృద్ధి, జర్మనీలో స్థిరమైన విస్తరణ మరియు బెల్జియంలో పట్టు సాధించడం ద్వారా భారత్ తన మార్కెట్లను వైవిధ్యీకరిస్తోంది. సాంప్రదాయ మార్కెట్లపైనే కాకుండా, కొత్త దేశాలపై దృష్టి సారించడం ఎగుమతిదారులకు కలిసి వస్తోంది.

భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పట్టాలెక్కితే, ద్వైపాక్షిక వాణిజ్యం మరింత పుంజుకోనుంది. ప్రస్తుతం ఐరోపా మార్కెట్ భారత్ యొక్క మొత్తం ఎగుమతుల్లో 17 శాతం వాటాను కలిగి ఉంది. దుస్తులు , ఫార్మాస్యూటికల్స్, స్టీల్, పెట్రోలియం ఉత్పత్తులు మరియు ఎలక్ట్రికల్ మెషినరీ వంటి రంగాలు ఐరోపాలో మంచి పోటీని ఇస్తున్నాయి. ఒకవేళ ఈ ఒప్పందం కుదిరితే, భారతీయ వస్తువులు మరింత తక్కువ ధరకే లభ్యమై, అంతర్జాతీయ వేదికపై మన బలం మరింత పెరగడం ఖాయం.

యూరోపియన్ యూనియన్ దేశాలతో పెరుగుతున్న ఈ వాణిజ్య సంబంధాలు కేవలం అంకెలకు మాత్రమే పరిమితం కాలేదు, ఇది భారత పారిశ్రామిక రంగానికి కొత్త ఊపిరి పోస్తోంది. ముఖ్యంగా "మేక్ ఇన్ ఇండియా" పథకం కింద తయారవుతున్న వస్తువులకు ఐరోపాలో నాణ్యమైన గుర్తింపు లభిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు తమ సరఫరా గొలుసు కోసం చైనాపై ఆధారపడటం తగ్గించి, భారత్ వైపు చూడటం మన దేశానికి ఒక గొప్ప అవకాశంగా మారింది. స్పెయిన్, జర్మనీ వంటి దేశాల్లో భారతీయ ఫార్మా కంపెనీలు మరియు ఇంజనీరింగ్ వస్తువులకు వస్తున్న ఆదరణ దీనికి నిదర్శనం.

ఈ వృద్ధిని మరింత స్థిరంగా కొనసాగించాలంటే భారత ఎగుమతిదారులు ఐరోపా నిర్దేశించిన కఠినమైన పర్యావరణ మరియు నాణ్యత ప్రమాణాలను అందుకోవాల్సి ఉంటుంది. యూరోపియన్ యూనియన్ త్వరలో అమలు చేయనున్న 'కార్బన్ బోర్డర్ టాక్స్‌ వంటి నిబంధనలను దృష్టిలో ఉంచుకుని, భారతీయ పరిశ్రమలు పర్యావరణ హితమైన తయారీ విధానాలను అవలంబించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి మార్పులు చేసుకున్నట్లయితే, రాబోయే ఐదేళ్లలో ఐరోపా మార్కెట్‌లో భారత్ అజేయమైన శక్తిగా ఎదిగే అవకాశం ఉంది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత ఎగుమతులు ఐరోపాలో జైత్రయాత్ర కొనసాగిస్తున్నాయి. 2024–25 నాటికి భారత్–ఈయూ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 136.53 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఒక మైలురాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గనుక కార్యరూపం దాల్చితే, రాబోయే రోజుల్లో ఐరోపా వీధుల్లో భారతీయ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఇది కేవలం వ్యాపార వృద్ధి మాత్రమే కాదు, ప్రపంచ వేదికపై భారత ఆర్థిక సత్తాకు నిదర్శనం.యూరోపియన్ యూనియన్ దేశాలతో భారత్ జరుపుతున్న ఈ వాణిజ్య ప్రయాణంలో సాంకేతిక రంగం మరియు సేవల ఎగుమతులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. కేవలం వస్తువులకే పరిమితం కాకుండా, ఐటీ సేవలు, సాఫ్ట్‌వేర్ పరిష్కారాలు మరియు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో భారత్ ఐరోపాకు ప్రధాన భాగస్వామిగా మారుతోంది. జర్మనీ వంటి పారిశ్రామిక దిగ్గజ దేశాలు తమ డిజిటల్ పరివర్తన కోసం భారతీయ టెక్ నైపుణ్యంపై ఆధారపడుతున్నాయి. దీనివల్ల భారతీయ నిపుణులకు ఐరోపాలో ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, విదేశీ మారక ద్రవ్యం కూడా భారీగా సమకూరుతోంది.అయితే, ఈ వృద్ధిని మరింత వేగవంతం చేయడంలో లాజిస్టిక్స్ మరియు రవాణా వ్యయాలు ప్రధాన సవాళుగా నిలుస్తున్నాయి. సముద్ర మార్గాల్లో తలెత్తే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఎగుమతులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, భారత్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. 'ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరోప్ ఎకనామిక్ కారిడార్‌వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు పూర్తయితే, ఐరోపా దేశాలకు భారతీయ వస్తువులు మరింత తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో చేరుతాయి. ఇది భారత ఎగుమతిదారులకు అంతర్జాతీయ మార్కెట్‌లో తిరుగులేని పోటీతత్వాన్ని అందిస్తుంది.ఐరోపా మార్కెట్లో లభిస్తున్న ఈ విజయం భారతీయ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ఒక గొప్ప ప్రేరణ. స్థానిక వస్తువులకు అంతర్జాతీయ నాణ్యతను జోడించి ప్రపంచ స్థాయికి ఎదగడానికి ఇది సరైన సమయం. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, అనుకూలమైన వాణిజ్య విధానాలు మరియు ఐరోపా దేశాల పెరుగుతున్న నమ్మకం వెరసి, భారత్ "ప్రపంచ కర్మాగారం" గా మారే దిశగా అడుగులు వేస్తోంది. రాబోయే దశాబ్దంలో ఐరోపా–భారత్ బంధం ప్రపంచ ఆర్థిక గమనాన్ని శాసించే స్థాయికి చేరుకుంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.యూరోపియన్ దేశాలతో ఈ వాణిజ్య బంధం బలపడటం వల్ల భారత్‌కు కేవలం ఆర్థిక లాభాలే కాకుండా, వ్యూహాత్మక ప్రయోజనాలు కూడా చేకూరుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా "చైనా ప్లస్ వను వ్యూహం నడుస్తోంది. అంటే, అనేక అంతర్జాతీయ కంపెనీలు తమ తయారీ కేంద్రాల కోసం కేవలం చైనాపైనే ఆధారపడకుండా, భారత్ వంటి ప్రత్యామ్నాయ దేశాల కోసం చూస్తున్నాయి. ఈ క్రమంలో, ఐరోపా దేశాలు భారత్‌ను ఒక నమ్మకమైన మరియు పారదర్శకమైన భాగస్వామిగా గుర్తిస్తున్నాయి. ఇది మన దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరగడానికి దోహదపడుతోంది.

ముఖ్యంగా స్పెయిన్, పోలాండ్ వంటి దేశాల్లో భారతీయ ఆటోమొబైల్ విడిభాగాలు మరియు పునరుత్పాదక ఇంధన వనరుల పరికరాలకు గిరాకీ పెరుగుతోంది. భారత్ గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తి రంగాలలో సాధిస్తున్న పురోగతిని ఐరోపా దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో కేవలం వస్తువుల ఎగుమతి మాత్రమే కాకుండా, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలో కూడా భారత్ ఐరోపాకు కీలక సహాయకారిగా మారనుంది.

మరోవైపు, భారతీయ ఆహార ఉత్పత్తులు మరియు వ్యవసాయ ఆధారిత వస్తువులకు కూడా ఐరోపా మార్కెట్లలో కొత్త ద్వారాలు తెరుచుకుంటున్నాయి. ఆర్గానిక్ ఉత్పత్తులు మరియు ప్రాసెస్డ్ ఫుడ్ విషయంలో ఐరోపా ప్రమాణాలకు అనుగుణంగా మన రైతులు, ఎగుమతిదారులు మారుతున్నారు. దీనివల్ల గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. ఒక పక్క భారీ పరిశ్రమలు, మరోపక్క వ్యవసాయ రంగం.. ఇలా అన్ని రకాలుగా భారత్ తన ఎగుమతుల పరిధిని విస్తరించుకుంటూ, ఐరోపా మార్కెట్‌లో ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంటోంది.

---

## పాత గీతలపై కొత్త రాతలు.. ఎవరి కోసం!

ఫిరోజ్ ఖాన్
9640466464

పది జిల్లాల తెలంగాణ ముప్పై మూడు ముక్కలై మురిసిపోవాలా లేక ముగిసిపోవాలా అన్న సందిగ్ధంలో నేడు సగటు ఓటరు చిక్కుకున్నాడు. గద్దెనెక్కిన కొత్త దొరలు పాత గీతలను చెరిపి కొత్త రాతలు రాస్తుంటే సామాన్యుడి గుండెల్లో గుబులు రేగుతోంది. అధికారం మారగానే ఆనవాళ్లు మార్చడం ప్రజాస్వామ్యానికి అందమా లేక రాజకీయ పంతాల పరాకాష్ఠా అన్నది ఇప్పుడు అసలైన ప్రశ్న. అప్పుడు అపర భగీరథుడిలా జిల్లాలను పెంచిన వేళ హర్షించిన జనం, ఇప్పుడు విలీన నాటకంలో విలవిలలాడుతున్నారు. భౌగోళిక సరిహద్దుల కంటే రాజకీయ స్వలాభాలే ప్రాధాన్యతగా మారుతున్న వేళ పాలన గాలిలో దీపంలా మారింది. ఇది సంస్కరణల సుడిగుండమా లేక కుర్చీలాటలో భాగంగా సాగుతున్న సరిహద్దుల వేటా అన్నది కాలమే నిర్ణయించాలి. ఈ గందరగోళపు రాజకీయాల్లో బలిపశువులుగా మారుతున్న జిల్లాల భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరంగా తయారైంది.

**ప్రజాస్వామ్య విలువల ప్రశ్న:** రాజ్యాంగ నిబంధనల ప్రకారం జిల్లాల ఏర్పాటు లేదా విలీనం అనేది కేవలం ప్రభుత్వాల ఇష్టానుసారం జరిగే ప్రయోగం కాదు. ప్రజల మనోభావాలను, భౌగోళిక సామీప్యతను విస్మరించి చేసే ఏకపక్ష నిర్ణయాలు న్యాయ స్థానాల ముందు నిలబడలేవని గత తీర్పులు స్పష్టం చేస్తున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, కేవలం రాజకీయ నాయకుల గదుల్లో జరిగే సరిహద్దుల సవరణ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. పరిపాలనా సౌలభ్యం అనే నెపంతో ప్రజలకు దూరాన్ని పెంచడం పౌర హక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఒకవేళ న్యాయపరమైన చిక్కులు తలెత్తితే పాలన మొత్తం స్తంభించిపోయి, అంతిమంగా నష్టపోయేది సామాన్య పౌరుడే అన్న సత్యాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వం అడుగులు వేసేటప్పుడు రాజకీయాల కంటే చట్టబద్ధమైన పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో శ్రేయస్కరం.

**ఖజానాపై గుదిబండ:** గత ప్రభుత్వం వేల కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన అత్యాధునిక కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు నేడు విలీన ముప్పుతో నిరుపయోగంగా మారే ప్రమాదం ఉంది. ఒక్కో ఇటుకలో సామాన్యుడి కష్టార్జితం దాగి ఉందన్న స్పృహ లేకుండా, రాజకీయ కక్షల కోసం ఈ భవనాలను వృథ చేయడం అత్యంత దారుణం. కొత్త జిల్లాల ఏర్పాటు కంటే, వాటిని రద్దు చేసి మళ్ళీ పాత ముద్రలు, పత్రాల మార్పు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం ఖజానాపై గుదిబండగా మారుతుంది. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రానికి ఇలాంటి ప్రయోగాలు బూడిదలో పోసిన పన్నీరు వంటివే. పాలకుల విజ్ఞత రాజకీయాలకే పరిమితం కాకుండా, ఆర్థిక క్రమశిక్షణపై కూడా ఉండటం రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ఆవశ్యకం.

**గిరిజన ప్రాంతాల గోడు:**ముఖ్యంగా కొమరం భీం ఆసిఫాబాద్, ములుగు వంటి గిరిజన ప్రాంతాల ఉనికిని ప్రశ్నార్థకం చేయడం ఆ ప్రాంత ప్రగతిని వెనక్కి నెట్టడమే అవుతుంది. జిల్లా హోదా వల్ల అటవీ ప్రాంతాల్లో మొలకెత్తిన అభివృద్ధి ఆశలు, విలీన నిర్ణయంతో మళ్ళీ చీకటి రోజుల్లోకి మళ్ళే ప్రమాదం ఉంది. ప్రత్యర్థి నాయకుల పట్టును తగ్గించాలనే రాజకీయ కుట్రలో భాగంగా జిల్లాల ఉనికిని




పణంగా పెట్టడం అన్యాయం. ప్రాంతీయ ఆధిపత్య పోరులో సామాన్య పౌరుడు కేవలం ప్రేక్షకుడు మాత్రమే కాకూడదు. ప్రజల అవసరాలను పక్కన పెట్టి చేసే ఏ యుద్ధమైనా ప్రగతికి ఆటంకంగా మారుతుందని, ఇది కేవలం అధికార చదరంగమే తప్ప సామాన్యుడి హితం కాదని స్పష్టమవుతోంది.

**హైదరాబాద్ – సికింద్రాబాద్:** హైదరాబాద్ చుట్టూ జరుగుతున్న ఈ సరిహద్దుల సర్కస్, సికింద్రాబాద్ వంటి చారిత్రక ప్రాంతాల విభజన పెట్టుబడులపై, స్థిరాస్తి రంగంపై కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయి. స్థానిక సంస్థల అధికారాలను కుదించి, పాలకుల కనుసన్నల్లో ఉండే ప్రత్యేక వ్యవస్థలకు పాలనను అప్పగించడం ప్రజాస్వామ్య విఘాతమే. ఇది కేవలం రియల్ ఎస్టేట్ లాబీలకు మేలు చేసే ప్రక్రియ అని వస్తున్న విమర్శలు పాలకుల చిత్తశుద్ధిని శంకిస్తున్నాయి. నగరాభివృద్ధి అనేది ప్రజల సౌకర్యం కోసం ఉండాలి కానీ, కొందరు బడా బాబుల జేబులు నింపడానికి కాకూడదు. పాత గీతలపై కొత్త రాతలు రాసే ముందు, అవి ప్రజల భవిష్యత్తును ఉజ్వలం చేస్తాయో లేదో ఆలోచించాలి.

---

## కోటి ఆశలను రేకెత్తించే సంక్రాంతి

రైతు సోదరులు,అన్నదాతలు.ఇలా మూడు రోజుల పాటు తమ గృహలను నిత్య నూతనంగా,ముత్యాల ముగ్గులతో,పచ్చని తొరణాలతో కళ,కళ లాడేలా చేస్తూ,సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానిస్తూ వుంటారు ప్రతి హిందూ సోదర,సోదరీమణులు.అయితే కొత్త ఏడాది లో వచ్చే తొలి పెద్ద పండుగ ఒక్క సంక్రాంతి మాత్రమే కాబట్టి ఈ పండుగకు ప్రతి హిందూ సోదరి,సోదరీమణులు సముచిత,ప్రముఖ స్థానం కల్పించడంతో పాటు ఈ పండుగను ఇంటిల్లి పాది అత్యంత భక్తి, శ్రద్దలతో,కొలహలంతో జరుపుకోవడంతో పాటు ఈ నూతన సంవత్సరం ఆద్యంతం ఎలాంటి చేదు అనుభవాలు,అవమానాలు ఎదురవ్వకుండా తమ కుటుంబసభ్యులు అంతా మంచి ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో తల తూగేలా చూడాలని ఈ సంక్రాంతి పర్వాదినాన ఆ దేవదేవుణ్ణి హృదయపూర్వకంగా వేడుకుంటూ వుంటారు అనే మాట అక్షర సత్యం. ఏదిఏమైన ప్రతి సంవత్సరం కొత్త ఏడాదిలో వచ్చే తొలి పండుగ అయిన ఈ ప్రత్యేక సంక్రాంతిని ప్రతి హిందూ సోదర,సోదరీమణులు తమ స్తోమత మేరకు ఉన్నంతలో కనులపండుగగా,అత్యంత శోభాయానంగా,అడుగడుగునా ఆధ్యాత్మికత భావం ఉట్టిపడేలా జరుపుకుంటూ,ఈ కొత్త సంవత్సరం అధ్యంతం తమకు అంతా మంచి శుభాలే జరగాలని ఆ సర్వేశ్వరుణ్ణి మనసా,వాచ,కర్మణ వేడుకుంటూ వుంటారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేద తమ బంధుమిత్రులతో,తోబుట్టువులతో ప్రేమ, అను రాగం, అప్యాయతలు మనస్పూర్తిగా, హృదయపూర్వకంగా పంచుకుంటూ,పాలు నీళ్ల లాగా కలిసిపోతూ గత ఏడాది ఎదురైనా చేదు జ్ఞాపకాలకు,కలిచి వేసిన ఘటనలకు,తమ మనస్సులకు తగిలిన గాయాలకు స్వస్తి చెబుతూ సరికొత్త,కొంగొత్త కోటి ఆశలు,ఆకాంక్షలతో ముందడుగు వేసేందుకు ఈ సంక్రాంతి పండుగను ఒక పునాదిగా,కొండంత ఆసరాగా భావించుకుంటూ వుంటారు అనే మాట సత్య దూరం కాదు.జయ జయహో,విజయోస్తు ఈ మూడు రోజుల మురిపెమైన, పతంగుల పండుగ,ఆంధ్రుల పెద్ద పండుగ అయిన ఈ ప్రత్యేక సంక్రాంతి

– బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660,

# బిజినెస్

## ఇండియన్ ఆయిల్, మారుతి సుజుకి ఒప్పందం



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, దేశంలో అగ్రగామి ప్రయాణికుల వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ కస్టమర్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా ఒక కీలకమైన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం.. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఇండియన్ ఆయిల్ ఇంధన కేంద్రాల్లో మారుతి సుజుకి సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఇండియన్ ఆయిల్‌కు ఉన్న విశాలమైన జాతీయ స్థాయి నెట్‌వర్క్‌ను వినియోగించుకొని, వివిధ మారుతి సుజుకి సేవా సౌకర్యాలను ఇంధన కేంద్రాల వద్ద అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనివల్ల మారుతి సుజుకి వాహన యజమానులు ఇంధనం నింపుకునే సర్వీసింగ్, చిన్న మరమ్మతులు చేయించుకునే అవకాశం లభిస్తుంది ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) సౌమిత్ర పీ శ్రీవాస్తవ మాట్లాడుతూ మా ఇంధన కేంద్రాల్లో విలువ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇండియన్ ఆయిల్ కట్టుబడి ఉందన్నారు. దేశం నలుమూలలా విస్తరించిన 41,000కు పైగా ఇంధన కేంద్రాల నెట్‌వర్క్ మాకు ఉందని తెలిపారు.

## 2026 టాటా ముంబై మారథన్‌కు అమరాన్



అమరా రాజా ఎనర్జీ ఉ మొబిలిటీ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ అమరాన్, టాటా ముంబై మారథన్ మరియు ఇతర ప్రోకామ్–ఆర్గనైజ్డ్ డిస్టెన్స్ రన్నింగ్ ఈవెంట్‌లకు అధికారిక 'పవర్డ్ బై' భాగస్వామిగా ప్రోకామ్ ఇంటర్నేషనల్‌తో తన ఎంఓయూను ప్రకటించింది. ఇది డిసెంబర్ 31, 2026 వరకు అమలులో ఉంటుంది. ఈ భాగస్వామ్యం గురించి అమర రాజా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ చంద్రశేఖర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ "మారథన్‌లు సాధారణ వ్యక్తులను నిశ్శబ్ద హీరోలుగా మార్చే ఒక ప్రత్యేకమైన మార్గాన్ని కలిగి ఉన్నాయి. చప్పట్లు ద్వారా కాకుండా, క్రమశిక్షణ, పట్టుదల మరియు భరించే ధైర్యం ద్వారా ప్రజలు నడిపించబడతారు. అన్నారు.

ఏటా జనవరి మూడవ ఆదివారం జరిగే టాటా ముంబై మారథన్ ఆసియాలో అతిపెద్ద మారథన్ మరియు సామూహిక భాగస్వామ్య క్రీడా కార్యక్రమం, ప్రపంచవ్యాప్తంగా 60,000 మందికి పైగా పాల్గొనేవారు 18 జనవరి 2026న ముంబైలో పాల్గొంటారు. అమరాన్ ఈ కార్యక్రమంలో, మైదానంలో మరియు తెరవెనుక మద్దతు ద్వారా కీలక పాత్ర పోషిస్తుంది.

## ప్రారంభమైన బంధన్ గోల్డ్ - బంధన్ సిల్వర్




ముంబై, జనవరి 12, 2026: బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ గోల్డ్ ఈటిఎఫ్ ఎఫ్ ఓ ఎఫ్ మరియు బంధన్ సిల్వర్ ఈటిఎఫ్ ఎఫ్ ఓ ఎఫ్ లను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇవి పెట్టుబడిదారులకు బంగారం మరియు వెండిలో పాల్గొనడానికి సులభమైన, పారదర్శకమైన మరియు ఖర్చు–సమర్థవంతమైన మార్గాన్ని అందించడానికి రూపొందించబడిన రెండు ఓపెన్–ఎండ్ పథకాలు. కొత్త ఫండ్ ఆఫర్లు సోమవారం, 12 జనవరి 2026న ప్రారంభమై, మంగళవారం, 20 జనవరి 2026న ముగుస్తాయి.

బంధన్ ఏఎంసి సీఈఓ విశాల్ కపూర్ ఈ ఆవిష్కరణపై వ్యాఖ్యానిస్తూ, "బంగారం మరియు వెండి పోర్ట్‌ఫోలియో వైవిధ్యీకరణలో అర్థవంతమైన పాత్ర పోషిస్తాయి, కానీ పెట్టుబడిదారులు ఈ ఆస్తులను యాక్సెస్ చేసే విధానం ముఖ్యం. భౌతిక లోహం తరచుగా స్వచ్ఛత, మేకింగ్ ఛార్జీలు, నిల్వ మరియు పునఃవిక్రయం చుట్టూ అనిశ్చితులను తెస్తుంది, అయితే ఈటిఎఫ్ లకు చాలా మంది పెట్టుబడిదారులు ఇప్పటికీ ఉపయోగించని డీమ్యాట్ ఖాతాలు అవసరం. ఫండ్ ఆఫ్ ఫండ్ నిర్మాణం డీమ్యాట్ అవసరాలు వంటి అడ్డంకులను తొలగిస్తుంది, "మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి యొక్క సరళతతో, పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారం యొక్క స్థిరీకరణ మరియు వెండికి నిర్మాణాత్మక పారిశ్రామిక డిమాండ్‌లో ద్రవ, పారదర్శక ఖర్చుతో ద్వారా పాల్గొనవచ్చు. విలువైన లోహాల పెట్టుబడిని సులభతరం చేయడానికి, తెలివిగా మరియు విస్తృత శ్రేణులకు మరింత అందుబాటులో ఉంచేలా ఈ ఆఫర్లను రూపొందించబడ్డాయి." అన్నారు.

## రాజమండ్రిలో ప్రీమియం ఫ్యాషన్ అనుభవానికి కొత్త గమ్యం



ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండవ తేదీన షాపర్స్ స్టాప్ రాజమండ్రి నగరంలోని ప్రసిద్ధ ప్రొపర్టీ మాల్‌లో తన కొత్త దుకాణాన్ని ప్రారంభించి, నగరానికి ఉన్నత స్థాయి ఫ్యాషన్, సౌందర్యం మరియు బహుమతుల షాపింగ్ అనుభవాన్ని తీసుకొచ్చింది. ఆలోచనాత్మకంగా రూపకల్పన చేసిన ఈ రిటైల్ కేంద్రంలో ఐదు వందలకు పైగా ప్రముఖ అంతర్జాతీయ మరియు దేశీయ బ్రాండ్ల తాజా కలెక్షన్లు, ఆధునిక ఫ్యాషన్ ధోరణులు, మెరుగైన బ్యూటీ అనుభవం, గడియారాలు, సంచులు మరియు బహుమతుల ప్రత్యేక ఎంపికలు ఒకే చోట లభిస్తాయి. ఫస్ట్ సిటిజన్ లాయల్టీ కార్యక్రమం, వ్యక్తిగత షాపర్ సేవలతో వినియోగదారులకు ప్రత్యేక ప్రయోజనాలు అందిస్తూ షాపింగ్ ప్రయాణాన్ని మరింత విలువైనదిగా మార్చుతోంది. ఈ ప్రారంభోత్సవంతో పాటు దేశవ్యాప్తంగా దుకాణాలు మరియు ఆన్‌లైన్‌లో బహుళంగా ఎదురుచూస్తున్న భారీ సేల్ ప్రారంభమై, ప్రముఖ బ్రాండ్లపై యాభై శాతం వరకు రాయితీలు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల నమ్మకమే తమ విస్తరణకు బలమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రధాన కార్యనిర్వాహక అధికారి కవీంద్ర మిశ్రా పేర్కొంటూ, రాజమండ్రిలో బలమైన అనుబంధాన్ని నిర్మించి, నిరంతరం ఉన్నతమైన రిటైల్ సేవలను అందిస్తామని తెలిపారు.

## రేమండ్ లైఫ్‌స్టైల్‌కు కొత్త ఆర్థిక అధిపతి నియామకం

ముంబైలో జనవరి ఆరవ తేదీన రేమండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ ప్రసాద్ ఈసీని సంస్థ యొక్క ప్రధాన ఆర్థిక అధికారిగా నియమించింది. ఇరవై నాలుగు సంవత్సరాలకు పైగా వినియోగ వస్తువులు, వేగంగా వినియోగించే ఉత్పత్తులు మరియు అంతర్జాతీయ వ్యాపారాల్లో అనుభవం కలిగిన ఆయన, ఆర్థిక పాలనను బలోపేతం చేయడం, వ్యూహాత్మక నిర్ణయాలకు మద్దతు ఇవ్వడం మరియు స్థిరమైన వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించనున్నారు.

లైఫ్‌స్టైల్ రెండవ దశ దృష్టిలో సంస్థ విస్తరణలో ఉన్న ఈ సమయంలో, ప్రసాద్ అనుభవం సంస్థ ఆర్థిక వ్యూహాన్ని మరింత బలోపేతం చేయనుంది. గతంలో బజాజ్ ఎలక్ట్రికల్స్, వోల్టాస్ మరియు విమాన సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, చార్టెడ్ అకౌంటెంట్ మరియు ఖర్చు లెక్కల నిపుణుడిగా విశిష్ట అర్హతలు కలిగి, హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక విభాగంలో కార్యనిర్వాహక నిర్వహణ విద్యను కూడా పూర్తి చేశారు.

# సెంసెక్స్ నష్టాల నుంచి తిరిగి లాభాల్లోకి చలనం



ముంబయి స్టాక్ మార్కెట్ ఉదయం అమెరికా టారిఫ్ భయాల కారణంగా భారీ నష్టాలతో ప్రారంభమైంది. సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్ల నష్టంతో ప్రారంభమై 25,500 దిగువకు నిఫ్టీ చేరింది. విదేశీ మదుపర్లు పెద్ద ఎత్తున షేర్లను అమ్మడంవల్ల సూచీలు నష్టపోయాయి. మార్కెట్ పరిస్థితులు పెట్టుబడిదారులులో ఆందోళన కలిగించాయి.అందులోపే భారత్‌లో అమెరికా కొత్త రాయబారి సెర్గియో గోర్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌లో ఉత్సాహాన్ని నింపాయి. ఆయన భారత్–అమెరికా భాగస్వామ్యం క్షమించదగినదని, మిత్రులుగా ఉన్నప్పటికీ అభిప్రాయ భేదాలు ఉండవచ్చని తెలిపారు. జనవరి 13న వాణిజ్య చర్చలు జరిగే అవకాశాన్ని చెప్పడం వల్ల మార్కెట్ పాజిటివ్ సెంటిమెంట్ పొందింది.

సిలికాన్ సరఫరాకు అమెరికా నేతృత్వంలోని వ్యూహాత్మక ప్యాక్స్‌సిలికాన్ కూటమిలో భారత్ చేర్చబడినట్లు ప్రకటించడం కూడా మార్కెట్ పునరుద్ధరణకు దోహదపడింది. ఈ వార్తలతో ఐదు రోజుల వరుస నష్టాల తరువాత సూచీలు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠ స్థాయి నుంచి దాదాపు 1100 పాయింట్ల వరకూ రికవర్ అయ్యింది.ఇంట్రాడే లో సెన్సెక్స్ 82,861 వద్ద కనిష్ఠాన్ని తాకి, 83,962 వరకు లాభాలు సాధించింది. చివరికి 301 పాయింట్ల లాభంతో ముగిసింది. నిఫ్టీ కూడా కనిష్ఠ 25,473 నుండి గరిష్ఠ 25,813 వరకు చేరి 106 పాయింట్ల లాభంతో ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ 63 డాలర్లు, బంగారం 4,589 డాలర్లు వద్ద కొనసాగుతున్నాయి. జానవరి 15న స్థానిక ఎన్నికల కారణంగా స్టాక్ మార్కెట్ సెలవు ఉండనుంది.

సెర్గియో గోర్ వ్యాఖ్యలతో ఉత్సాహం కలిగినప్పటికీ, మార్కెట్‌లో భవిష్యత్ ట్రెండ్ ఇంకా కొన్ని అంతర్జాతీయ అంశాలపై ఆధారపడి ఉంది. అమెరికా–భారత వ్యాపార చర్చలు, గ్లోబల్ టారిఫ్‌ల పరిస్థితులు, మరియు విదేశీ మదుపుల ప్రవాహం సూచీలపై నేరుగా ప్రభావం చూపుతాయి. ఇన్వెస్టర్లు ఈ వార్తలను సానుకూలంగా స్వీకరించినప్పటికీ, జాగ్రత్తగా ట్రేడింగ్ చేయడం కొనసాగిస్తున్నారు.

సెన్సెక్స్‌లో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఈ షేర్లలో పెరుగుదల మార్కెట్ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించింది. మరోవైపు ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో నష్టాలు కనిపించాయి. ఈ ఇంట్రాడే ఫ్లక్చువేషన్ మార్కెట్‌లో పాజిటివ్ మరియు నెగటివ్ ఫ్యాక్టర్ల మధ్య సున్నితమైన సమతౌల్యాన్ని సూచిస్తోంది.అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ 63.02 డాలర్ల వద్ద, బంగారం 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది. గ్లోబల్ ఉత్పత్తుల ధరలు మరియు సరఫరా గొప్ప ప్రభావం చూపుతున్నాయి. విదేశీ మార్కెట్‌లో మార్పులు భారత సూచీలపై నేరుగా ప్రభావం చూపుతాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16 వద్ద ఉండటం కూడా మదుపరుల నిర్ణయాలను ప్రభావితం చేస్తోంది.

# ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభం




ముంబయి, జనవరి 12, 2026: జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("జే మరియు బ్లాక్‌రాక్ ఇన్‌క్. ల మధ్య 50:50 భాగస్వామ్యంతో ఏర్పడిన జియోబ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("జియోబ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్) తమ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభాన్ని, ప్రత్యేకమైన ఎర్లీ యాక్సెస్ ప్రచారం ప్రారంభాన్ని మరియు తమ ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బృందాన్ని పరిచయం చేస్తున్నట్లు సంతోషంగా ప్రకటిస్తోంది. ఈ నాయకత్వ బృందానికి జూన్ 2025లో సీఈఓగా నియమితులైన మార్క్ పిల్గ్రెమ్ నేతృత్వం వహిస్తున్నారు.

జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హితేష్ సెథియా మాట్లాడుతూ, "సంస్థాగత మరియు రిటైల్ పెట్టుబడిదారుల నుంచి విశేష ఆసక్తిని పొందిన జియోబ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ వ్యాపారాన్ని విజయవంతంగా ప్రారంభించిన అనంతరం, ఇప్పుడు దాని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నందుకు మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాము. భారత ప్రజలకు ప్రపంచ స్థాయి పెట్టుబడి పరిష్కారాలను సమానంగా అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఉన్న జియోబ్లాక్‌రాక్ సమగ్ర ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ వ్యూహంలో ఇది ఒక కీలక అంశం," అని అన్నారు.

# ఆకాశాన్ని తాకుతున్న బంగారం, వెండి ధరలు..



బంగారం, వెండి ధరలు 2025 లో సృష్టించిన చారిత్రక రికార్డులను చూసి సామాన్యుల నుంచి పెట్టుబడిదారుల వరకు అందరూ ఆశ్చర్యపోయారు. ఈ బూమ్ ఇప్పుడే ఆగిపోతుందని మీరు అనుకుంటే పొరపడినట్లే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ 'బుల్ రన్' 2026 లో కూడా కొనసాగుతుందని, బంగారం, వెండి ధరలు ఈ ఏడాదిలో కొత్త శిఖరాలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ , ఎంసిఎక్స్ నుంచి వచ్చిన తాజా డేటాను గమనిస్తే.. ఇప్పటికే మార్కెట్ వేడెక్కుతున్నట్లు కనిపిస్తుంది. గత వారం బంగారం 10 గ్రాములకు రూ.138,875కి చేరుకున్నాయి. మీరు షాపింగ్‌కు వెళితే అక్కడ 24 క్యారెట్ల బంగారం స్పాట్ ధర 10 గ్రాములకు రూ.137,122కి చేరుకోవడం చూసి ఉంటారు. వెండి మెరుపు బంగారం కంటే బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఎంసిఎక్స్ లో మార్చి గడువు ముగిసిన వెండి కిలోగ్రాముకు రూ.252,002 కు చేరుకుంది. వెండి దాని మునుపటి శ్రేణి నుంచి బయటపడి బలమైన బుల్లిష్ దశలోకి ప్రవేశించింది. అంటే వెండి ధరలు మరింత పెరగడానికి సిద్ధంగా ఉన్నాయని అర్థం. ఈ విపరీతమైన ధరల పెరుగుదల కేవలం వివాహ షాపింగ్ కారణంగానే లేదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల కారణంగా ఇవి రికార్డు వేగంతో దూసుకుపోతున్నాయి.

వెండి రూ.3 లక్షలకు చేరుతుందా..

గత సంవత్సరం వెండిలో పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులకు మంచి రాబడి వచ్చింది. 2025లో పెట్టుబడిదారులకు బంగారం దాదాపు 66 శాతం, వెండి 171 శాతం కంటే ఎక్కువ రాబడి ఇచ్చింది. ఇప్పుడు ఈ ధోరణి ఎక్కడ ఆగుతుందనేది అతిపెద్ద ప్రశ్న. 2026 చివరి నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సుకు $5,000కి చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనిని భారత రూపాయలలో గమనిస్తే బంగారం ధర 10 గ్రాములకు రూ.1.70 లక్షల నుంచి రూ.2 లక్షల మధ్య ఉండవచ్చు. ఇదే ట్రెండ్‌లో వెండి అంచనాలను పరిశీలిస్తే మరింత ఆశ్చర్యకరంగా ఉన్నాయి. వెండి ఔన్సుకు $100కి చేరుకోవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనిని భారత మార్కెట్లో పరిశీలిస్తే వెండి ధర కిలోగ్రాముకు రూ.2.8 లక్షల నుంచి రూ.3.3 లక్షల మధ్య ఉండవచ్చని సమాచారం. మొత్తానికి ఈ కొత్త ఏడాదిలో కూడా బంగారం, వెండి ఆకాశమే హద్దుగా ధరల విషయంలో దూసుకుపోయే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# పీక్ స్ట్8 ఫెస్టివల్ ఎక్స్‌క్లూజివ్ లాంగ్విటీ పార్టనర్‌గా బయోపీక్ ఫిట్‌నెస్




భారతదేశపు మొట్టమొదటి ఫుల్–స్టాక్ ప్రెసిషన్ హెల్త్ ప్లాట్‌ఫామ్ అయిన బయోపీక్, పీక్‌స్ట్8 ఫెస్టివల్ 2026లో ఎక్స్‌క్లూజివ్ లాంగ్విటీ పార్టనర్‌గా పాల్గొంది, వ్యక్తులు తమ శరీరాలను నిజ సమయంలో అర్థం చేసుకోవడానికి, ఆప్టిమైజ్ చేయడానికి మరియు పునరుత్పత్తి చేయడానికి సహాయపడటానికి రూపొందించబడిన సైన్స్–నేతృత్వంలోని, లీనమయ్యే అనుభవం అయిన లాంగ్విటీ లాంజ్ ద్వారా ఫెస్టివల్ యొక్క ఆరోగ్యం మరియు రికవరీ కథనాన్ని ఎంకరేజ్ చేసింది.

బెంగళూరులోని సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌లో నిర్వహించబడిన ఈ రోజంతా జరిగిన ఉత్సవం, రెయిన్‌మాటర్ హెల్త్ యొక్క పెరుగుతున్న మూవ్‌మెంట్–నేతృత్వంలోని ఎకోసిస్టమ్‌లో భాగంగా వ్యవస్థాపకులు, అథ్లెట్లు, సృష్టికర్తలు మరియు ఫిట్‌నెస్–ఫార్వర్డ్ అర్బన్ వినియోగదారులతో సహా 2,500 మందికి పైగా పాల్గొనేవారిని ఒకచోట చేర్చింది. 20o బ్రాండ్‌లు, బహుళ మూవ్‌మెంట్ దశలు, జాతులు, రికవరీ అనుభవాలు మరియు దీర్ఘకాలిక పనితీరు గురించి నిజాయితీ సంభాషణలతో, పీక్‌స్ట్8 ఫిట్‌నెస్ మరియు ఆరోగ్యాన్ని వివిక్త లక్ష్యాలుగా కాకుండా, భాగస్వామ్య సాంస్కృతిక పద్ధతులుగా ఉంచింది.

"మనం చూస్తున్నది ఏమిటంటే, ఫిట్‌నెస్ అనేది ప్రయత్నం నుండి ఆరోగ్యం, అవగాహనకు మారడం" అని బయోపీక్ సిఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు రిషి పార్దాల్ అన్నారు. "ప్రజలు ఇప్పటికే కష్టపడి శిక్షణ పొంది స్థిరంగా కనిపిస్తారు. లోతు, వారి శరీరాలు ఎలా స్పందిస్తాయో, కోలుకుంటాయో మరియు కాలక్రమేణా ఎలా అనుగుణంగా ఉంటాయో అర్థం చేసుకోవడంలో లోపం ఉంది. పీక్‌స్ట్8 వంటి భాగస్వామ్య వాతావరణంలో ఆ అవగాహన జరిగినప్పుడు, ఆరోగ్యం సోలో ఆప్టిమైజేషన్ వ్యాయామంగా ఉండటం మానేసి, సామూహిక సంస్కృతిలో భాగం కావడం ప్రారంభిస్తుంది. అదే మేము నిర్మిస్తున్న భవిష్యత్తు." అన్నారు.

# హీరో మోటోకార్ప్ రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమం

హీరో మోటోకార్ప్, నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్‌ను గుర్తించి 'రైడ్ సేఫ్ ఇండియా' అనే మూడు నెలల సురక్షిత రోడ్డు ప్రోత్సాహ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం రోడ్డు భద్రతను కేవలం నియమావళి పాటించడం కంటే, సామాజిక బాధ్యతగా మారుస్తుందని లక్ష్యం పెట్టుకుంది. రోడ్డు ట్రాఫిక్ మంత్రిత్వ శాఖ సూచించిన నాలుగు ప్రాథమిక అంశాలు -- విద్య, ఇంజనీరింగ్, అమలు, అత్యవసర సేవలను ఈ కార్యక్రమం ఒకే సమన్వయంతో అనుసరించనుంది. దీన్ని ఢిల్లీలో, గురుగ్రామ్, లక్నో, హైదరాబాద్, జైపూర్‌లో గ్రౌండ్ కార్యకలాపాలు, కమ్యూనిటీ పాల్గొనటం మరియు సాంకేతిక అవగాహన కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్నారు.

హీరో మోటోకార్ప్ గత దశాబ్దం నుండి 1.6 మిలియన్ మందికి రోడ్డు భద్రతా అవగాహనతో ప్రభావం చూపింది. సవాళ్లను ఎదుర్కొని అవగాహన కార్యక్రమాలు, రైడర్ ట్రైనింగ్, ట్రాఫిక్ పార్క్ ఉపక్రమాలు రోడ్డు భద్రతా శైలి లోకల్లోపల చేర్చాయి. కంపెనీ దీర్ఘకాలిక దృక్పథం ప్రకారం, రోడ్డు భద్రత ప్రతి రోజు ప్రతి వ్యక్తి జీవితంలో కీలక భాగంగా ఉండాలి.

కార్యక్రమం ప్రత్యేకంగా విద్యార్థులు, గిగ్ ఉద్యోగులు, మహిళా రైడర్స్‌పై దృష్టి సారిస్తుంది. సేఫ్ స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి, 10 ప్రధాన ప్రాంతాల్లో వేగం నియంత్రణ, రోడ్డు గుర్తులు మరియు 200 సైన్‌లను అమర్చనున్నారు. పిల్లలు, తల్లిదండ్రులందరి కోసం డిజిటల్ రోడ్డు సేఫ్టీ ప్రమాణాలు, స్కూల్‌లలో–అవగాహన డ్రైవ్స్, డ్రాయింగ్ కాంపిటిషన్స్, జింగిల్ వర్క్‌షాప్స్ నిర్వహిస్తారు. అంతర్జాతీయ రోడ్డు ఫెడరేషన్ సహకారంతో విద్యార్థులకు సిమ్యులేషన్ ట్రైనింగ్ ద్వారా భద్రతా ప్రవర్తనలను అవగాహన చేయిస్తారు.

'సురక్షిత సహచరుడు' కార్యక్రమం ద్వారా 1000 మందికి పైగా డెలివరీ ఉద్యోగులను అత్యవసర ప్రతిస్పందకులుగా శిక్షణ ఇస్తారు. కమ్యూనిటీ అవగాహన కోసం 250 మొబైల్ బిల్బోర్డ్స్, 500 ఫ్యూయెల్ స్టేషన్లలో–అవగాహన డ్రైవ్స్, రిపబ్లిక్ డే రోడ్డు భద్రతా కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ ట్రాఫిక్ పార్క్ ఉపక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాక, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 100 మహిళా రైడర్స్ భాగస్వామ్యం, మహిళా ట్రాఫిక్ పోలీస్‌లను సత్కరించడం జరుగుతుంది.

ఈ విధంగా 'రైడ్ సేఫ్ ఇండియా' కార్యక్రమం ద్వారా హీరో మోటోకార్ప్ సమాజంతో సానుకూల సంబంధాలను బలపరుస్తూ, రోడ్డు భద్రతలో దీర్ఘకాలిక భాగస్వామిగా తన పాత్రను మరింత ఘనతగా నిలిపింది.

# వీ-గార్డ్ ఇంటి తయారీ ఇండక్షన్ కుక్‌టాప్ అగ్రగామి




వీ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దేశంలో అగ్రగామి గృహ విద్యుత్ పరికర కంపెనీగా గుర్తింపు పొందింది. వీ-గార్డ్ తయారుచేసిన ఇండక్షన్ కుక్‌టాప్ మోడల్ విఐసి06వీ1 భారత్‌లోనే మొదటి 5 స్టార్ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ రేటింగ్ పొందినది. ఇది కేవలం ఉత్పత్తి మాత్రమే కాదు, ఉత్పత్తిలో వినియోగకర్తలకు విద్యుత్ ఆదా, పర్యావరణ అనుకూల వంటకల అనుభవం కల్పిస్తుంది.

విఐసి06వీ1 కుక్‌టాప్ గరిష్టంగా 1600 వాట్లు పవర్ అందిస్తుంది. ఇది ఎనిమిది పవర్ మరియు ఉష్ణోగ్రత స్థాయిలను కలిగి ఉంటుంది, అలాగే ఎనిమిది ప్రీసెట్ వంటక మోడ్‌లు ఉన్నాయి. సాఫ్ట్–టచ్ స్విచ్, సులభంగా చదవగల డిజిటల్ డిస్‌ప్లే, 4 గంటల టైమర్, 24 గంటల ప్రీసెట్ ఫంక్షన్, ఎనర్జీ మరియు వోల్టేజ్ సూచికలు వంటివి వినియోగంలో సౌకర్యం పెంచుతున్నాయి. భద్రత ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని, ఈ కుక్‌టాప్ 3 కేవీ సర్జ్ రక్షణ, హై--లో వోల్టేజ్ కట్–ఆఫ్, బిఐఎస్ సర్టిఫికేషన్ కలిగి ఉంది. ఏ గ్రేడ్ కృస్టల గ్లాస్ ప్యానల్ దీర్ఘకాలికత మరియు ప్రీమియం ఫినిష్ అందిస్తుంది. లైట్ వెయిట్ డిజైన్ మరియు విస్తృత వర్కింగ్ రేంజ్ వేగవంతమైన, సమర్థవంతమైన వంటకు అనుకూలంగా ఉంటాయి.

ఈ ఘనమైన సాధనతో, విఐసి06వీ1 ఇండక్షన్ వంటల విభాగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. దీని ద్వారా వీ–గార్డ్ తాకసాటిగా గృహ వసతులలో పర్యావరణ అనుకూల, అధిక సామర్థ్య గల వంట పరికరాలను అందిస్తున్న కంపెనీగా గుర్తింపు పొందింది. వినియోగకర్తలకు 1 సంవత్సరం ఉత్పత్తి వారంటీ, 3 సంవత్సరాల ఇండక్షన్ కాయిల్ వారంటీ కూడా ఇచ్చారు.

వీ–గార్డ్ ఇన్–హౌస్ డిజైన్, పరిశ్రమలో నాణ్యత ప్రమాణాలు, మరియు ఇంధన–సమర్థతతో రూపొందించిన ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

ఈ 5–స్టార్ రేటింగ్ సాధనతో, వీ–గార్డ్ ఇతర గృహ విద్యుత్ పరికరాల పరిశ్రమలో స్ఫూర్తిదాయక ప్రదర్శన చూపుతుంది. భారతీయ కుటుంబాల అవసరాలకు తగిన సమర్థవంతమైన, ఇంధన–పరిరక్షణ గల, పర్యావరణ హితమైన వంట పరికరాలను అందిస్తూ, వీ–గార్డ్ భవిష్యత్తులో కూడా ఆవిష్కరణల్లో ముందుంటుందని నిరూపిస్తుంది.

## ఎయిర్ ఇండియాకు కొత్త విమాన యుగం ప్రారంభం



రెండువేల ఇరవై ఆరు సంవత్సరం ఆరంభంలో ఎయిర్ ఇండియా తన మార్పు ప్రయాణంలో కీలక ఘట్టంగా తొలి ప్రత్యేకంగా తయారు చేసిన బోయింగ్ ఏడెనిమిది ఏడు డాష్ తొమ్మిది విమానం ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవంతంగా దిగింది. వాషింగ్టన్ రాష్ట్రంలోని ఎవెరెట్ తయారీ కేంద్రం నుంచి పదహారు గంటల యాభై ఎనిమిది నిమిషాల నిరంతర ప్రయాణం పూర్తి చేసిన నలుగురు ఎయిర్ ఇండియా పైలట్ల బృందం ఈ విమానాన్ని తీసుకొచ్చి, ప్రపంచ స్థాయి విమానయాన అనుభవాన్ని అందించాలనే సంస్థ సంకల్పాన్ని ప్రతిబింబించింది. మూడు తరగతుల్లో కలిపి రెండువందల తొంభై ఆరు సీట్లతో ఈ విమానం వ్యాపార, ప్రీమియం ఆర్థిక మరియు ఆర్థిక విభాగాల్లో ప్రత్యేక అంతర్గత రూపకల్పనతో రూపొందించబడింది. ఈ ఏడాదిలో మొత్తం ఆరు విశాల శరీర విమానాలు సంస్థకు చేరనున్నాయి మరియు పాత విమానాలకు ఆధునికీకరణ పనులు కొనసాగుతూ, సంవత్సరం చివరికి దాదాపు అరవై శాతం విశాల శరీర వాహన దళం ఆధునిక అంతర్గత సదుపాయాలతో సిద్ధమవుతుంది. ఈ కొత్త విమానం ఫిబ్రవరి రెండువేల ఇరవై ఆరు నుంచి అంతర్జాతీయ దీర్ఘదూర వాణిజ్య సేవల్లో ప్రవేశించనుండగా, విమానాల నిర్వహణ వివరాలు త్వరలో ప్రకటించబడతాయి.

## డిజిటల్ ఆధునీకరణకు హెచ్సీఎల్‌టెక్ మాగ్నమ్ భాగస్వామ్యం

HCLTech | Supercharging Progress™

ప్రపంచంలో అతిపెద్ద ఐస్‌క్రీమ్ సంస్థగా నిలిచిన మాగ్నమ్ ఐస్‌క్రీమ్ కంపెనీ తన డిజిటల్ మౌలిక వసతులను ఆధునీకరించేందుకు హెచ్సీఎల్‌టెక్‌తో బహువర్షాల భాగస్వామ్యాన్ని ప్రారంభించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా భవిష్యత్తుకు సిద్ధమైన సమాచార సాంకేతిక మౌలిక వసతులను రూపకల్పన చేయడం, నిర్మించడం మరియు నిర్వహించడం జరుగుతుండగా, కృత్రిమ మేధస్సును డిజిటల్ వ్యవస్థల అన్ని స్థాయిల్లో సమగ్రంగా అమలు చేయనున్నారు. వ్యాపార ప్రక్రియలను ముందస్తు విశ్లేషణలతో మెరుగుపరచడం, వినియోగదారుల అనుభవాన్ని కేంద్రంగా ఉంచి స్వయంచాలకంగా పనిచేసే ఐటి వ్యవస్థలను అభివృద్ధి చేయడం ఈ సహకార లక్ష్యం. స్వతంత్ర సంస్థగా ఎదుగుతున్న మాగ్నమ్ కంపెనీకి భద్రమైన, ఆధునిక సాంకేతిక పునాది ఏర్పడేందుకు ఈ భాగస్వామ్యం కీలకమని సంస్థ సాంకేతిక అధికారి పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా హెచ్సీఎల్‌టెక్ వినియోగ వస్తు పరిశ్రమలో తన నవీనత, చురుకుదనం మరియు కార్యనిర్వహణ నైపుణ్యాన్ని మరోసారి నిరూపిస్తూ, కృత్రిమ మేధస్సుతో నడిచే భవిష్యత్ ఐస్‌క్రీమ్ డిజిటల్ ప్రపంచ నిర్మాణానికి బలమైన పునాదిని వేస్తోంది.

## మహీంద్రా కొత్త ఎక్స్ యూవీ సెవెన్ ఎక్స్ ఓ ఆవిష్కరణ



రెండువేల ఇరవై ఆరు జనవరి పన్నెండవ తేదీన మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ భారత ఆటోమొబైల్ రంగంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ ఎక్స్ యూవీ సెవెన్ ఎక్స్ ఓ వాహనాన్ని పదమూడు లక్షల అరవై ఆరు వేల రూపాయల ప్రారంభ ధరతో విడుదల చేసింది. రెండు వేల ఇరవై ఒకటిలో విడుదలైన ఎక్స్ యూవీ ఏడువందల విజయం తర్వాత మరింత ఆధునిక సాంకేతికత, సౌకర్యం మరియు భద్రతను అందించేలా రూపొందించిన ఈ వాహనం, అన్ని వేరియంట్లలో విలువైన ఫీచర్లతో వినియోగదారులను ఆకర్షిస్తోంది. ప్రారంభ వేరియంట్ నుంచే మూడు పెద్ద డిజిటల్ స్క్రీన్లు, తెలివైన కనెక్టెడ్ వ్యవస్థ, వైర్‌లెస్ కనెక్టివిటీ, స్వయంచాలక సహాయక డ్రైవింగ్ సాంకేతికత, విస్తృత భద్రతా లక్షణాలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన డావించి సస్పెన్షన్ వ్యవస్థ మృదువైన ప్రయాణానుభూతిని అందిస్తుండగా, శక్తివంతమైన పెట్రోల్ మరియు డీజిల్ ఇంజిన్లు, అన్ని చక్రాలకు డ్రైవ్ సదు–పాయం వాహన పనితీరును మరింత మెరుగుపరుస్తాయి. విలాసవంతమైన అంతర్గత అలంకరణ, శీతలీకరణ కలిగిన సీట్లు, అత్యాధునిక శబ్ద దృశ్య అనుభవం, భవిష్యత్ తరహా డిజైన్‌తో ఈ వాహనం కొత్త తరం ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ భారత ఎస్ యూ వీ విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని సంస్థ నాయకత్వం వెల్లడించింది.

## వ్యవసాయ నవోత్తేజానికి పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామ్యం




భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ పరిష్కారాల సంస్థ కోరమండల్ ఇంటర్నేషనల్, పరిశ్రమ-- విద్యాసంస్థల సహకారాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో భారత సాంకేతిక సంస్థ మద్రాస్ పరిశోధనా పార్కులో కార్పొరేట్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ సుబ్రహ్మణ్యం జైశంకర్ అధ్యక్షతన జరిగిన భారత సాంకేతిక సంస్థ మద్రాస్ గ్లోబల్ పరిశోధనా ప్రతిష్ఠాన ప్రారంభోత్సవంలో ఈ ఒప్పందం అధికారికంగా ప్రకటించబడింది. ఈ భాగస్వామ్యం ద్వారా కోరమండల్ సంస్థకు దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఉన్న ప్రపంచ స్థాయి పరిశోధన, నవోత్తేజం మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలను వినియోగించుకునే అవకాశం లభించనుండగా, వ్యవసాయం, స్థిరత్వం మరియు ఆధునిక సాంకేతిక రంగాల్లో సంయుక్త పరిశోధనలు జరగనున్నాయి. ఈ పరిశోధనా కేంద్రం పంట పోషణ, ఆధునిక వ్యవసాయ ఇన్‌పుట్స్ వంటి రంగాల్లో విప్లవాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేసి, రైతులు, పరిశ్రమ మరియు దేశ ఆవిష్కరణ లక్ష్యాలకు మేలు చేసేలా పనిచేయనుంది. సంయుక్త పరిశోధన కార్యక్రమాలు, సాంకేతిక అభివృద్ధి, ప్రతిభావికాసం మరియు అంతర్జాతీయ సహకారానికి కేంద్రంగా ఈ సంస్థ నిలిచి, శాస్త్రాధారిత వృద్ధి దిశగా కోరమండల్ దీర్ఘకాల దృష్టిని మరింత బలపరుస్తుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఫిట్‌నెస్ సంస్కృతిలో బయోపీక్ కొత్త ఆరోగ్య దిశ




భారతదేశంలోని తొలి సమగ్ర ఖచ్చిత ఆరోగ్య వేదిక అయిన బయోపీక్, పీక్స్ ఎయిట్ ఫెస్టివల్ రెండువేల ఇరవై ఆరులో ప్రత్యేక దీర్ఘాయుష్ భాగస్వామిగా పాల్గొని, ఫిట్‌నెస్ మరియు ఆరోగ్యంపై కొత్త సాంస్కృతిక దృక్పథన్ని ముందుకు తీసుకొచ్చింది. బెంగళూరులోని క్రీడా నైపుణ్య కేంద్రంలో నిర్వహించిన ఈ ఉత్సవంలో రెండు వేల ఐదు వందలకు పైగా వ్యవస్థాపకులు, క్రీడాకారులు, సృజనాత్మకులు మరియు ఆరోగ్య అవగాహన కలిగిన ప్రజలు పాల్గొని, ఫిట్‌నెస్‌ను వ్యక్తిగత లక్ష్యంగా కాకుండా సామూహిక జీవన విధానంగా చూడడం ప్రారంభించారు. బయోపీక్ ఏర్పాటు చేసిన దీర్ఘాయుష్ లాంజ్‌లో శరీర స్థితిని అర్థం చేసుకోవడం, మెరుగుపరచడం మరియు పునరుజ్జీవనం అనే మూడు దశల ద్వారా పాల్గొన్నవారు తమ శరీరం ఒత్తిడి, శ్రమ మరియు విశ్రాంతికి ఎలా స్పందిస్తుందో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. శరీర సామర్థ్యం, ఒత్తిడి నియంత్రణ, నాడీ వ్యవస్థ శిక్షణ, పునరుద్ధరణ చికిత్సలతో ఆరోగ్యాన్ని అనుభూతిగా మార్చుతూ, దీర్ఘకాలిక శ్రేయస్సు సాధ్యమనే సందేశాన్ని బయోపీక్ అందించింది. ఈ కార్యక్రమంలో ఆలోచనాత్మక చర్చల ద్వారా ఆరోగ్యం ఇక చికిత్సకే పరిమితం కాకుండా అవగాహనగా మారుతున్న దశకు భారత్ చేరుకుంటోందని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ వాతావరణాల్లోనే లోతైన ఆరోగ్య అవగాహనను నాటడం ద్వారా, వ్యక్తిగత శ్రేయస్సు సామూహిక సంస్కృతిగా మారాలన్న లక్ష్యంతో బయోపీక్ ముందుకు సాగుతూ, భవిష్యత్తు ఆరోగ్య జీవనానికి దారితీస్తోంది.

## కొటక్ బ్యాంక్‌కు కొత్త నాయకత్వ బలోపేతం



ముంబైలో జనవరి పన్నెండవ తేదీన కొటక్ మహీంద్రా బ్యాంక్ అనుప్ కుమార్ సహాను పూర్తి కాల డైరెక్టర్‌గా నియమించినట్లు ప్రకటించింది. నియంత్రణ అనుమతులు వచ్చే వరకు ఆయన నియమిత డైరెక్టర్‌గా ఉన్నత నిర్వహణ బృందంలో భాగమవుతారు. గతంలో బజాజ్ ఫైనాన్స్‌లో నిర్వహణాధిపతిగా పనిచేసిన ఆయన, సంస్థను వినియోగ ఆర్థిక రంగంలో అగ్రస్థానానికి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. అంతకుముందు ఐసీఐసీఐ బ్యాంక్‌లో అనేక సంవత్సరాలు వినియోగదారుల మరియు రిటైల్ బ్యాంకింగ్ రంగాల్లో అనుభవం సంపాదించారు. కొటక్‌లో ఆయన వినియోగదారుల బ్యాంకింగ్, మార్కెటింగ్ మరియు డేటా విశ్లేషణ విభాగాలను పర్యవేక్షిస్తూ, వినియోగదారుల కేంద్రిత మార్పులు, డిజిటల్ నూతనత మరియు డేటా ఆధారిత వ్యూహాలను ముందుకు తీసుకెళ్లనున్నారు.




# మా దేశానికి రండి



● భారత్‌లో క్యాంపస్‌లు ప్రారంభించాలని 'జర్మన్ యూనివర్సిటీలకు ఆహ్వానం ● జర్మనీ ఛాన్సర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ప్రధాని ● సబర్మతి ఆశ్రమంలో గాంధీకి నివాళులర్పించిన జర్మనీ ఛాన్సర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ ● ద్వైపాక్షిక చర్చల్లో ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : భారత- జర్మనీ ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారం మానవాళికి ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. జర్మన్ విశ్వవిద్యాలయాలు భారత్లో తమ క్యాంపస్లను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. రష్యా- ఉక్రెయిన్, గాజా సహా అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్తో సమావేశమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యా రంగంలోనూ ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచేందుకు రోడ్మ్యాప్పై చర్చించారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్లో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇందులో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, విదేశాంక కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాల్గొన్నారు. వాణిజ్యం సహా పెట్టుబడులు, శాస్త్ర, సాంకేతికం, విద్య, నైపుణ్యం, రక్షణ, భద్రత, పరిశోధన రంగాల్లో సంబంధాల బలోపేతంపై చర్చించారు."భారత్- జర్మనీ సంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉంది. గతేడాది ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం 25 ఏళ్లు పూర్తి చేసుకున్నాయి. ఇక ఈ ఏడాది మన దౌత్య సంబంధాలు 75ఏళ్లు పూర్తి చేసుకున్నాయి. ఇవి కేవలం మైలురాళ్లు మాత్రమే కాదు. ఇవి మన రెండు దేశాల కలలు, పరస్పర నమ్మకం, సంబంధాల బలోపేతానికి ప్రతీకలు. భారత్- జర్మనీ లాంటి రెండు ఆర్థిక వ్యవస్థల భాగస్వామ్యం ప్రపంచావనికి ఎంతో కీలకం. వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇరు దేశాల వాణిజ్యం, పెట్టుబడులు కొత్త శక్తిని అందిస్తాయి. ఇరు దేశాలు సంయుక్తంగా వాతావరణం, ఇంధనం, పట్టణాభివృద్ధి రంగాల్లో కొత్త ప్రాజెక్టులు చేపడుతున్నాం. భారత్- జర్మనీ కలిసి బలమైన, నమ్మకమైఅన, స్థిరమైన సప్లై చెయిన్లను నిర్మిస్తున్నాం. ఇందుకు సంబంధించిన ఒప్పందాలను ఈరోజు చేసుకున్నాం." అని ప్రధానమంత్రి --నరేంద్ర మోదీ, అన్నారు భారత పౌరులకు జర్మనీలో వీసా రహిత ప్రయాణం : "ఆసియా పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ మొదటగా భారత్లోనే పర్యటించారు. ఇది భారత్పై జర్మనీకి ఉన్న నమ్మకాన్ని, ప్రాధాన్యాన్ని సూచిస్తుంది. భారత పౌరులకు వీసా రహిత ప్రయాణాన్ని ప్రకటించిన జర్మనీ ఛాన్సర్ ఫ్రెడ్రిక్ మెర్జ్కు నా కృతజ్ఞతలు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ఇది మరింత బలోపేతం చేస్తుంది. ఇండో- పసిఫిక్ ప్రాంతం ఇరు దేశాలకు చాలా ముఖ్యమైనది. అందుకే ఈ ప్రాంతంలో సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కొత్త వ్యవస్థను ప్రారంభించబోతున్నాం. ఈ రోజు మా సమావేశంలో ఉక్రెయిన్, గాజా సహా అనేక రకాల ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించాం. అన్ని సమస్యలకు శాంతి చర్చల ద్వారానే పరిష్కారం అవుతుందని భావించి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. మానవత్వానికి ఉగ్రవాదం శత్రువని ఏకగ్రీవంగా అంగీకరించాం. అందుకే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయి. అంతర్జాతీయ సమస్యలను చర్చించేందుకు ప్రపంచ వేదికల్లో సంస్కరణలు తీసుకరావాలని అంగీకరించాం." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.గాలిపటం ఎగరవేసిన ప్రధాని మోదీ : అంతకుముందు గుజరాత్లోని అహ్మదాబాద్లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. జర్మనీ ఛాన్సర్ ఫ్రెడ్రిక్ మెర్జ్తో కలిసి కైట్ ఫెస్టివల్ను మోదీ ఆరంభించారు. అనంతరం జర్మనీ ఛాన్సర్ ఫ్రెడ్రిక్ మెర్జ్తో కలిసి ప్రధాని మోదీ గాలిపటం ఎగురవేశారు. ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలను ఇరువురు నేతలు తిలకించారు. మెర్జ్తో కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన ప్రధాని మోదీ మహాత్మ గాంధీకి నివాళులు అర్పించారు.కైట్ ఫెస్టివల్లో ఏర్పాటు చేసిన పతంగులను తయారు చేసిన మహిళలతో ప్రధాని మోదీ కాసేపు ముచ్చటించారు. ఫెస్టివల్ ప్రారంభం తర్వాత ఓపెన్ టాప్ వెహికిల్లో ఇద్దరూ కలిసి ఆ ప్రాంగణం అంతా తిరిగారు. ఇద్దరూ తమ చేతుల్లో



పతంగులు పట్టుకొని వాటిని ఎగురవేస్తూ సరదాగా గడిపారు.
50 దేశాల నుంచి రాక : దాదాపు 50 దేశాల నుంచి ఈ కైట్ ఫెస్టివల్కు కైట్స్ తయారు చేసే ఆర్టిస్టులు హాజరయ్యారు. వాళ్లు తయారు చేసిన కైట్లను అక్కడ ప్రదర్శనకు ఉంచారు. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల నుంచి ఈ కైట్ ఫెస్టివల్కి ఔత్సాహికులు హాజరయ్యారు. గుజరాత్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కైట్ ఫెస్టివల్ని నిర్వహిస్తున్నారు.గత సంవత్సరం నిర్వహించిన ఫెస్టివల్కి సుమారు 4 లక్షల వరకు ప్రజలు హాజరు కాగా.. ఈ సారి అంతకంటే ఎక్కువ మంది సందర్శించే అవకాశం ఉందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ కైట్ ఫెస్టివల్ ద్వారా గుజరాత్ టూరిజాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను గుజరాత్లో ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా చేసేందుకే గుజరాత్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది.

# ఇస్రో పిఎస్ ఎల్ వి -సి 62 ప్రయోగం విఫలం

### 4వ దశ లో కనిపించని రాకెట్ ఆచూకీ..

శ్రీహరికోటః శ్రీహరికోటలోని సతీష్ దవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టినపిఎస్ ఎల్ వి -సి 62 రాకెట్ ప్రయోగం విఫలమైంది. అన్వేష సహా 15 విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లినపిఎస్ ఎల్ వి -సి 62 రాకెట్ మూడు దశలను విజయవంతంగా కంప్లీట్ చేసుకొని నాలుగో దశలోకి చేరుకున్న తర్వాత సాంకేతిక సమస్య కారణంగా ఆచూకీ కోల్పోయింది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఈ వైఫల్యానికి గల కారణాలను అన్వేషిస్తున్నామని ఆయన తెలిపారు.
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇప్పటి వరకు 101 ప్రయోగాలను చేపట్టింది. ఇస్రో ప్రయోగిస్తున్న రాకెట్లలో అనేక రకాలు ఉన్నాయి. భూమి నుంచి అంతరిక్షంలోకి అవి ప్రయాణించే దూరం, కక్ష్యలోకి తీసుకెళ్లే ఉపగ్రహాల బరువును బట్టి ఆయా రాకెట్ల ప్రయోగాన్ని ఇస్రో చేపడుతుంది. అందులో పిఎస్ ఎల్ వి జి పిఎస్ ఎల్ వి , మార్క్ 3, ఎల్ ఎంవి , ఎస్ ఎల్ వి సి తరహా రాకెట్లను ఇస్రో ప్రయోగిస్తూ ఉంటుంది. అయితే పిఎస్ ఎల్ వి సీరిస్లో ఇప్పటివరకు 64 రాకెట్లను ఇస్రో ఉపయోగించగా వాటిలో కేవలం రెండు మాత్రమే విఫలమయ్యాయి. తాజాగా సోమవారం జరిగిన విఫల ప్రయోగంతో అది మూడుకు చేరింది.భారతదేశం అంతరిక్ష పరిశోధన కోసం ఒకప్పుడు రష్యా ఫ్రెంచ్ గయా లాంటి దేశాలపై ఆధారపడేది. మన దేశ అవసరాల కోసం అవసరమైన ఉపగ్రహాలను ఇతర దేశాల నుంచి ప్రయోగించేది. అలాంటిది 1970లో భారత్ సొంతంగా అంతరిక్ష పరిశోధన సంస్థను ఏర్పాటు చేసి పనులు పూర్తయిన తర్వాత 1975లో తొలి ప్రయోగం జరిగింది. ప్రారంభ దశలో అనేక వైఫల్యాలను చూసిన ఇస్రో ఆ తర్వాత అంచలంచలుగా సక్సెస్ రేట్ ను పెంచుకుంటూ వచ్చింది.. తొలినాలలో ఎస్ ఎల్ వి .ఏఎస్ ఎల్ వి రాకెట్లను రూపొందించి ప్రయోగాలు చేపట్టేది.. అందులో సక్సెస్ రేట్ అంతంతమాత్రంగా ఉండేది. ఆ తర్వాత పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్(పిఎస్ ఎల్ వి ) తయారుచేసి విఫలం అన్నది లేకుండా ప్రతి ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టడం మొదలు పెట్టింది.ఇస్రో చేపట్టే ప్రయోగాలలో 100% సక్సెస్ గ్యారంటీ అన్న పేరు పిఎస్ ఎల్ వి లాంచ్ వెహికల్కు ఉండేది.. అలాంటి పిఎస్ఎల్వి ఇటీవల వరుస వైఫల్యాలను ఎదుర్కొంటుంది. గతంలో జిఎస్ ఎల్ వి ప్రయోగం సక్సెస్ రేట్ అనుమానంగా ఉన్న సందర్భంలో చంద్రయాన్ లాంటి కీలక ప్రయోగాన్ని కూడా పిఎస్ ఎల్ వి ద్వారానే ఇస్రో చేపట్టి సక్సెస్ కొట్టింది. నవంబర్లో చేపట్టిన పిఎస్ ఎల్ వి ప్రయోగం కూడా విఫలం కాగా తాజాగా సోమవారం జరిగిన పిఎస్ ఎల్ వి సి 62 ప్రయోగం చివరి దశలో విఫలమైంది.సోమవారం ఇస్రో ప్రయోగించిన పిఎస్ ఎల్ వి సి 62 రాకెట్ ప్రయోగం విఫలం కావడం ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆందోళన పెంచింది. రాకెట్ ప్రయోగం జరిగిన 9 నిమిషాల తరువాత మూడు దశలు పూర్తి చేసుకున్న రాకెట్ నాలుగవ దశకు చేరుకుని సాంకేతిక లోపం కారణంగా ఆచూకీ మిస్సైంది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలకు పిఎస్ ఎల్ వి సి 62 ప్రయాణం తెలియలేదు.. శాటిలైట్ కమ్యూనికేషన్స్ కట్ ఆఫ్ అయింది. ఇంతలో మీడియా ముందుకు వచ్చిన ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్.. మొదటి మూడు



దశలు సక్సెస్ఫుల్గా పూర్తి చేసుకున్న రాకెట్ నాలుగో దశలో సాంకేతిక లోపం కారణంగా ఆచూకీ కోల్పోయిందని వివరించారు. దీంతో ప్రయోగం విఫలమైందని స్పష్టం చేశారు.అయితే ఈ ప్రయోగం విఫలం అవ్వడానికి గల కారణాలను ఇస్రో శాస్త్రవేత్తలు అన్వేషిస్తున్నారు. వైఫల్యానికి బంధించిన పూర్తి సమాచారం తిరిగి తెలియ జేస్తామని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. సక్సెస్ గ్యారంటీ అన్న పేరున్న పిఎస్ ఎల్ వి మూడో ఫెయిల్యూర్ శాస్త్రవేత్తలను కలవరపెడుతోంది. భవిష్యత్తులో గగన్యాన్ లాంటి కీలక ప్రయోగాలను చేపట్టనున్న నేపథ్యంలో ఇలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తితే భారీ ప్రాజెక్టుల విజయంపై ప్రభావం పడే అవకాశం ఉందన్న అనుమానాలు పెరుగుతున్నాయి. ఇస్రో ఇలాంటి సమస్యలను ఎలా అధిగమిస్తుందో చూడాలి మరి.

# భారత సంస్కృతి, తత్వశాస్త్రానికి అంబాసిడర్ స్వామి వివేకానంద

● భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, ●సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, అధివక్త పరిషత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీజేఐ ●ఇసుకతో అద్భుతంగా తీర్చిదిద్దిన మానస్ కుమార్ సాహూ



న్యూఢిల్లీ : భారత సంస్కృతి, తత్వశాస్త్రానికి స్వామి వివేకానంద గొప్ప అంతర్జాతీయ రాయబారి అని కొనియాడారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, అధివక్త పరిషత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి సీజేఐతో పాటు పలువురు ఇతర న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు హాజరయ్యారు."స్వామి వివేకానంద పలికిన ప్రతి మాట ముఖ్యమైనది, ఇంకా దూరదృష్టితో కూడుకున్నది. ముఖ్యంగా నైతిక, ధార్మిక విలువలతో నిండినది. ఆయన వ్యాఖ్యలు మన దేశ గొప్ప వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రోత్సహించింది. ఆయన భారత సంస్కృతి, తత్వశాస్త్రానికి గొప్ప అంతర్జాతీయ రాయబారి." అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, అన్నారు.స్వామి వివేకానంద ఒక గొప్ప, దూరదృష్టి గల నాయకుడని జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. దేశానికి ఆయన బోధనలు చాలా ముఖ్యమైనవని అభిప్రాయపడ్డారు. "స్వామి వివేకానంద ఒక గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి. ఆయన బోధనలు ఎల్లప్పుడూ సముచితంగా ఉంటాయి. ముఖ్యంగా కొత్త తరానికి, ఈ దేశానికి అత్యంత అవసరమని నేను నమ్ముతున్నాను." అని ఆయన అన్నారు.హిందూమత ఔన్నత్యాన్ని దేశవిదేశాల్లో చాటిచెప్పి దేశ ఖ్యాతిని పెంచిన విశ్వగురువు వివేకానందుడు. ఆయన 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించారు. తల్లిదండ్రులు ఆయనకు నరేంద్రనాథ్ దత్తా పేరు పెట్టగా, అనంతరం రామకృష్ణ పరమహంస శిష్యులుగా మారి వివేకానందగా ప్రసిద్ధి చెందారు. 1984లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది. ఫలితంగా 1985 నుంచి జనవరి 12ను భారత్లో జరుపుకొంటున్నారు.
ఆకట్టుకుంటున్న స్వామి వివేకానంద సైకత చిత్రం
మరోవైపు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఒడిశాలో సైకత శిల్పకళాకారుడు వేసిన స్వామి వివేకానంద చిత్రం ఆకట్టుకుంటోంది. మానస్ కుమార్ సాహూ అనే కళాకారుడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఇసుకతో అద్భుత ఆకృతిని తీర్చిదిద్దారు. అబ్బురపరిచే ఈ కళాకృతిని రూపొందించేందుకు 2 గంటల సమయం పట్టినట్టు సాహూ తెలిపారు. ఈ చిత్రంలో స్వామి వివేకానంద రూపంతో పాటు యువత సమూహంగా ఆయన వెంట నిల్చున్నట్టు సాహూ రూపొందించారు. అంతేకాకుండా జాతీయ యువజన దినోత్సవం అనే అర్థం వచ్చే ఆంగ్ల అక్షరాలను సాహూ అందులో పొందుపరిచారు.

# మాకు ఇండియా ముఖ్యం

● మరే దేశం మాకు ముఖ్యం కాదు"
● వచ్చే ఏడాది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పర్యటించే అవకాశం ● మోడీ, ట్రంప్ మధ్య స్నేహంతో పెండింగ్ సమస్యలకు పరిష్కారం ● త్వరలోనే 'పాక్స్ సిలికా' కూటమిలో భారత్ చేరబోతోంది ● కొత్త రాయబారి సెర్గియో గోర్ వెల్లడి. ● భారత్-అమెరికా వాణిజ్య చర్చలు మళ్లీ ప్రారంభం అవుతాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ ధీమా వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీః ఎ అమెరికాకు భారతదేశం కంటే ముఖ్యమైన భాగస్వామి మరొకరు లేరని భారత్లో నియమితులైన అమెరికా నూతన రాయబారి సెర్గియో గోర్ స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన గోర్.. రెండు దేశాల మధ్య సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2026లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్లో పర్యటించే అవకాశం ఉందని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు.
వచ్చే ఏడాది డొనాల్డ్ ట్రంప్ పర్యటన?
ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం చాలా గొప్పదని గోర్ కొనియాడారు. "ట్రంప్ తన గత భారత పర్యటనను, ప్రధాని మోదీతో ఉన్న అనుబంధాన్ని ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉంటారు. బహుశా వచ్చే ఏడాది లేదా ఆ తర్వాత ఏడాది ప్రెసిడెంట్ భారత్లో పర్యటించే అవకాశం ఉంది" అని ఆయన వెల్లడించారు. మోదీ, ట్రంప్ నిజమైన స్నేహితులు. స్నేహితుల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ సామరస్యంగా పరిష్కరించుకుంటారు.. అని గోర్ ధీమా వ్యక్తం చేశారు.
వాణిజ్య చర్చల పునఃప్రారంభం : భారత్-అమెరికా మధ్య కొన్నాళ్లుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పంద చర్చలు మంగళవారం (జనవరి 13) నుండి తిరిగి ప్రారంభం కానున్నాయి. టారిఫ్స్, ఇతర వాణిజ్య అడ్డంకులపై ఇరు దేశాలు చర్చిస్తాయని గోర్ తెలిపారు. భారత్ అతిపెద్ద దేశం కావడంతో చర్చలు కొంచెం సవాలుగా ఉన్నప్పటికీ, ఖచ్చితంగా ఒక ఒప్పందానికి వస్తామని ఆయన స్పష్టం చేశారు.
అత్యంత కీలక భాగస్వామి : "వాషింగ్టన్కు భారత్ కంటే అత్యవసరమైన భాగస్వామి మరొకరు లేరు. కేవలం వాణిజ్యం మాత్రమే కాదు.. భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్య రంగాల్లో కూడా మేము కలిసి పని చేస్తాం" అని గోర్ స్పష్టం చేశారు. అమెరికా, భారత్ కేవలం ప్రయోజనాల కోసమే కాకుండా, ఉన్నత స్థాయి సంబంధాలతో ముడిపడి ఉన్నాయన్నారు.

# బడ్జెట్‌లో గణాంకాల గారడీ వద్దు

● వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించాలి ● త్వరలో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌పై జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు ● వాస్తవాలకు దగ్గరగా ఉండాలని సూచన



న్యూఢిల్లీ : 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను పార్లమెంట్లో ప్రవేశపెట్టడానికి కేంద్రం సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, గణాంకాల గారడీలతో సరిపెట్టుకుంటుండా, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా బడ్జెట్ను ప్రతిపాదించాలని ఆయన పేర్కొన్నారు. కేవలం జీడీపీ అంకెలు గొప్పగా చూపిస్తే సరిపోదన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కల్పన, సామాన్యుడి పొదుపు దారుణంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స' వేదికగా స్పందించారు.
ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం గణాంకాలతో ఆర్థిక వ్యవస్థ అంతా బాగుందనే భ్రమను కల్పిస్తోందని, ఈ బడ్జెట్లోనైనా ఆ అలాంటి ఆలోచనల నుంచి బయటకు రావాలని ఆయన సూచించారు. 2026-27 బడ్జెట్ను మరో ఇరవై రోజుల్లో పార్లమెంట్లో ప్రవేశపెట్టనుందని, ఇదే సమయంలో 16వ ఆర్థిక సంఘం సిఫార్సులను ఈ బడ్జెట్ కచ్చితంగా ప్రతిబింబిస్తుందని రమేష్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్ల( 2026-27 నుంచి 2031-32) కాలానికి సంబంధించిన ఈ సిఫార్సులు కేంద్ర- రాష్ట్రాల మధ్య పన్ను ఆదాయాల పంపిణీ, రాష్ట్రాల మధ్య ఆ నిధుల కేటాయింపుకు నిర్దేశిస్తాయన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బలవంతంగా తీసుకొచ్చిన 60:40 వ్యయ విధానంతో రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ఇప్పుడు రాబోయే 16వ ఆర్థిక సంఘం కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయని చెప్పుకొచ్చారు."16వ ఆర్థిక సంఘం తన నివేదికను 2025 నవంబర్ 17న సమర్పించింది. 2026-27 నుంచి 2031-32 వరకు పన్నుల వాటా ఎలా ఉండాలనేది అందులో ఉంటుంది. అయితే రాష్ట్రాలు ఇప్పటికే ఉపాధి హామీ పథకం నిధుల్లో కేంద్రం ఏకపక్షంగా తెచ్చిన 60:40 నిష్పత్తి నిబంధన రాష్ట్రాల మెడపై కత్తిలా మారింది. ఇప్పుడు పన్నుల వాటాలో ఇంకేం కోతలు పెడతారోనని రాష్ట్రాలు ఆందోళనలో ఉన్నాయి" అని - జైరాం రమేష్ అన్నారు
మూడు ప్రధాన సవాళ్లు ఇవే : భారత ఆర్థిక వ్యవస్థను ప్రధానంగా మూడు సమస్యలు పట్టి పీడిస్తున్నాయని జైరాం రమేశ్ విశ్లేషించారు. "కార్పొరేట్ కంపెనీలకు పన్ను మినహాయింపులు ఇచ్చారు. అవి భారీగా లాభాలు గడిస్తున్నాయి. అయినా సరే, అవి తిరిగి కొత్త పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడం లేదు. పెట్టుబడులు రాకపోతే కొత్త ఉద్యోగాలు ఎలా వస్తాయి? దేశంలో గృహ పొదుపు రేట్లు గణనీయంగా పడిపోయాయి. మధ్యతరగతి ప్రజల చేతిలో డబ్బు నిలవడం లేదు. ఇది దేశ పెట్టుబడి సామర్థ్యాన్ని దెబ్బతీస్తోంది. దేశంలో సంపద, ఆదాయం, వినియోగంలో అసమానతలు అంతకంతకూ లోతుగా మారుతున్నాయి. ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. ఈ అగాధాన్ని పూడ్చకపోతే ప్రమాదం తప్పదు" అని అన్నారు.కేవలం జీడీపీ వృద్ధి రేటును చూసి మురిసిపోవద్దని కాంగ్రెస్ నేత హితవు పలికారు. "అధిక జీడీపీ రేట్లు ఉన్నంత మాత్రాన సరిపోదు. అది ఉద్యోగాలను సృష్టించే వృద్ధి అయి ఉండాలి. పైన చెప్పిన మూడు సమస్యలను పరిష్కరించకపోతే, ఈ వృద్ధి రేటు నిలకడగా ఉండదు. అది గాలిలో దీపంలా ఆరిపోతుంది" అని జైరాం రమేశ్ హెచ్చరించారు.
బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఇదే
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జనవరి 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. లోక్సభ, రాజ్యసభ సభ్యులను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న (ఆదివారం) అయినా సరే, అవి తిరిగి కొత్త పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడం లేదు. పెట్టుబడులు రాకపోతే కొత్త ఉద్యోగాలు ఎలా వస్తాయి? దేశంలో గృహ పొదుపు రేట్లు గణనీయంగా పడిపోయాయి. మధ్యతరగతి ప్రజల చేతిలో డబ్బు నిలవడం లేదు. ఇది దేశ పెట్టుబడి సామర్థ్యాన్ని దెబ్బతీస్తోంది. దేశంలో సంపద, ఆదాయం, వినియోగంలో అసమానతలు అంతకంతకూ లోతుగా మారుతున్నాయి.ఆయన సూచించారు. 2026-27 బడ్జెట్ను మరో ఇరవై రోజుల్లో పార్లమెంట్లో ప్రవేశపెట్టనుందని, ఇదే సమయంలో 16వ ఆర్థిక సంఘం సిఫార్సులను ఈ ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అయితే ఈసారి ఫిబ్రవరిరావాల్సి ఉంది. బడ్జెట్కు ముందు ఎకనామిక్ సర్వేను ప్రవేశపెడతారు.

## డ్రోన్‌లతో సరిహద్దుల్లో పాక్ కవ్వింపులు

### తిప్పికొట్టిన సైన్యం



న్యూఢిల్లీః పాకిస్థాన్ ఆర్మీకి చెందిన కొన్ని డ్రోన్లు ముఖ్యంలో నౌషెరా-రాజౌరీ సెక్టార్లో సంచరిస్తున్నట్టు గుర్తించారు. దీంతో వెంటనే భారత సైనిక విభాగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. మీడియం, లైట్ మిషన్గన్లతో కాల్పులు జరిపాయి.శ్రీనగర్: భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'తో కొద్దికాలంగా స్తబ్దుగా ఉన్న పాకిస్థాన్ మరోసారి కవ్వింపులకు దిగింది. జమ్మూకశ్మీర్లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి రాజౌరీ జిల్లా నౌషెరా సెక్టార్లో ఆదివారం రాత్రి అనుమానాస్పదంగా ఐదు డ్రోన్లు సంచరిస్తున్నట్టు భారత సైన్యం గుర్తించింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తినష్టం కానీ, ప్రాణనష్టం కానీ జరగలేదు.భారత సైనిక వర్గాల సమచారం ప్రకారం, పాకిస్థాన్ ఆర్మీకి చెందిన కొన్ని డ్రోన్లు ముఖ్యంగా నౌషెరా-రాజౌరీ సెక్టార్లో సంచరిస్తున్నట్టు గుర్తించారు. దీంతో వెంటనే సైనిక విభాగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. మీడియం, లైట్ మిషన్గన్లతో కాల్పులు జరిపాయి. పాక్ డ్రోన్ కదలికలతో ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి భద్రత, నిఘాను మరింత కట్టుదిట్టం చేశామని, భారత బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని సెక్యూరిటీ అధికారులు చెప్పారు.గత ఏడాది మే 7న పాకిస్థాన్పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ల సమయంలో పలు పాక్ డ్రోన్లను కూల్చేసింది. అప్పటి నుంచి డ్రోన్ల సంచారం తగ్గింది. అయితే తిరిగి డ్రోన్ల కదలికలు కనిపించడంతో ఉగ్రవాద గ్రూపులకు మద్దతుగా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు జారవిడిచేందుకు డ్రోన్లను ఉపయోగించినట్టుగా అనుమానిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలు పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.

## జన్ సురాజ్ పార్టీకి రితేష్ పాండే రాజీనామా

● బాధ్యత కలిగిన భారతీయుడుగా ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొన్నా ● నిజాయితీగా పనిచేసినా పార్టీకి ప్రతికూల ఫలితాలు ● వ్యక్తిగత కారణాలతోనే నిర్ణయమన్న భోజ్ పురి గాయకుడు



పాట్నా: ప్రశాంత్ కిషోర్ జన్ సురాజ్ పార్టీకి భోజ్పురి గాయకుడు రితేష్ పాండే ( రాజీనామా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమిని చవిచూసిన నెలరోజుల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. తన రాజీనామా నిర్ణయాన్ని సోషల్ మీడియాలో పాండే వెల్లడించారు. క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవాలనుకోవడానికి కారణాన్ని కూడా ఆయన తెలియజేశారు.బాధ్యత కలిగిన భారతీయుడుగా తాను 'జన్ సురాజ్ల పార్టీలో చేరానని, పూర్తి నిజాయితీతో ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొన్నానని, పార్టీకి ప్రతికూల ఫలితాలు వచ్చినప్పటికీ చింతించడం లేదని పాండే తెలిపారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనపై ప్రజలు ఎంతో ప్రేమ, ఆదరణ, గౌరవం కనబరిచారని, ఈ స్థాయికి తీసుకువచ్చారని అన్నారు. ఎప్పటిలాగే తాను ప్రజాసేవ కొనసాగిస్తానని చెప్పారు. క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ ఆ పని చేయడం చాలా కష్టమని, ఆ కారణంగా తాను జన్ సురాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఈరోజు రాజీనామా చేస్తున్నానని ఆ ట్వీట్లో తెలిపారు. తన ఆలోచనలను క్లుప్తంగా తెలియజేసేందుకు ప్రయత్నించానని, ప్రజలు అర్థం చేసుకుంటారనే నమ్మకం తనకుందని అన్నారు.2025 జూలైలో పార్టీలో చేరిక బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2025 జూలైలో ప్రశాంత్ కిషోర్ సమక్షంలో జన్సురాజ్ పార్టీలో రితేష్ పాండే చేరారు. పార్టీ టిక్కెట్లుపై రోహ్టాస్ జిల్లా కర్గహర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అయితే జేడీయూ అభ్యర్థి విశిష్ట సింగ్ చేతిలో 35,6876 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

## భవిష్యత్తులో మెడికల్ కాలేజీలు అక్కర్లే

వైద్య రంగంలో ఏఐ ప్రభావంపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ,ఎలాన్ మస్క్ తాజాగా కీలక కామెంట్స్



వాషింగ్టన్ : మానవ సమాజాన్ని కృత్రిమ మేధ సమూలంగా మార్చనుందన్న అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భవిష్యత్తులో ప్రతి రంగంలో ఏఐదే ఆధిపత్యమని అనేక మంది ప్రముఖులు చెబుతున్నారు. వైద్య రంగం కూడా ఇందుకు మినహాయింపు కాదని అంటున్నారు. ఈ నేపథ్యంలో టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఏఐ వేళ్లూనుకున్నాక వైద్య కళాశాలల అవసరం ఉండదని కామెంట్ చేశారు ఎక్స్ ప్రైజ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పీటర్ హెచ్. దయామెండిస్ నిర్వహించిన ఓ యూట్యూబ్ పాడ్ కాస్ట్లో ఎలాన్ మస్క్ తాజాగా పాల్గొన్నారు. ఇందులో వైద్య రంగం భవిష్యత్తు గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐతో వైద్య రంగ ముఖచిత్రం సమూలంగా మారిపోతుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యున్నత వైద్య సేవలు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తాయని జోస్యం చెప్పారు. దీనికి దయామెండిస్ స్పందిస్తూ.. 'అంటే వైద్య కళాశాలలకు వెళ్లి వైద్య విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉండదని అంటున్నారా?' అని ప్రశ్నించారు. దీనికి మస్క్ అవునని తడుముకోకుండా సమాధానం ఇచ్చారు. ఆ మాటకొస్తే ఏరకమైన వ్యవస్థాగత విద్యా విధానం అవసరం ఉండదని కూడా కుండబద్దలు కొట్టారు.ఈ కామెంట్స్కు నెట్టింట పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. అనేక మంది మస్క్ అభిప్రాయంతో ఏకీభవించారు. 'ఈ చేదు నిజాన్ని ఎవరూ అంగీకరించే స్థితిలో లేరు. కానీ ఇది వాస్తవం. భవిష్యత్తులో అత్యాధునిక మెడికల్ కేర్ అందరికీ అందుబాటులోకి వస్తుంది. వైద్య కళాశాలలకు వెళ్లి చదవడం నిరర్థకంగా మారుతుంది' అని ఓ వ్యక్తి కామెంట్ చేశాడు. కానీ ఇది వాస్తవం. భవిష్యత్తులో అత్యాధునిక మెడికల్ కేర్ అందరికీ అందుబాటులోకి వస్తుంది. వైద్య కళాశాలలకు వెళ్లి చదవడం నిరర్థకంగా మారుతుంది' ఏఐపై మస్క్ గతంలో కూడా ఇలాంటి పలు అభిప్రాయాలను వ్యక్తీకరించారు.దీనికి దయామెండిస్ స్పందిస్తూ.. 'అంటే వైద్య కళాశాలలకు వెళ్లి వైద్య విద్యను అభ్యసించాల్సిన అవసరం ఉండదని అంటున్నారా?' అని ప్రశ్నించారు. దీనికి మస్క్ అవునని తడుముకోకుండా సమాధానం ఇచ్చారు. ఆ మాటకొస్తే ఏరకమైన వ్యవస్థాగత విద్యా విధానం అవసరం ఉండదని కూడా కుండబద్దలు కొట్టారు.ఈ కామెంట్స్కు నెట్టింట పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. అనేక మంది మస్క్ అభిప్రాయంతో ఏకీభవించారు. ' ఏఐ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక ప్రజలకు పనిచేయాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. 'ఈ చేదు నిజాన్ని ఎవరూ అంగీకరించే స్థితిలో లేరు. కానీ ఇది వాస్తవం. భవిష్యత్తులో అత్యాధునిక మెడికల్ కేర్ అందరికీ ఇలాంటి పలు అభిప్రాయాలను వ్యక్తీకరించారు. అనేది ఐచ్ఛిక అంశంగా మారుతుందని కూడా జోస్యం చెప్పారు.




## తెలంగాణ భవన్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ భవన్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి. స్వామి వివేకానంద చిత్రపటానికి శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ,కార్పొరేషన్ మాజీ చైర్మన్లు పల్లె రవికుమార్ ,బాలరాజు యాదవ్,బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె.కిషోర్ గౌడ్ సహా పలువురు బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ మాఫియా నడుస్తోంది దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజు యాదవ్ తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ మాఫియా నడుస్తోందన్నారు. భూ భారతి తో పారదర్శకత తీసుకు వస్తాం అని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. ధరణి పై అనేక ఆరోపణలు చేసిన ప్రభుత్వం ఇవాళ భూ భారతి ద్వారా అక్రమాలకు అడ్డా అయిందన్నారు. 52 లక్షల స్లాట్ బుక్ చేస్తే 4300స్లాట్ ల డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయన్నారు. ప్రభుత్వ సొమ్ము ఎటు పోతుంది, ఆ సొమ్ము ఇప్పుడు ఎవరి ఖాతాలకి పోయినవి చెప్పాలని డిమాండ్ చేశారు. యాదాద్రి,రంగారెడ్డి జిల్లా,జనగామ జిల్లా లో జరిగిన అక్రమ లావాదేవీలు ఎవరి ఖాతాలకు పోయినవని, ట్రెజరీ ఖాతాలోకి పోవాల్సిన సొమ్ము ఎవరి ఖాతాలోకి పోతున్నాయి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎకరా ఎకరాలు భూమి నీ నిషేధిత జాబితాలో చేర్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇవాళ రైతులు రుణమాఫీ కాలేదని కోర్టు కు వెళ్ళారని గుర్తు చేశారు. స్వయంగా కోర్టు యాదాద్రి జిల్లా కలెక్టర్ కు , వ్యవసాయ శాఖ అధికారుల కు నోటీస్ లు ఇచ్చారని, దీంతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

గతంలో ధరణిపై అనేక ఇబ్బందులు పెట్టి భూ భారతి తెచ్చారని, ఇప్పుడు మళ్ళీ భూ భారతి ఎందుకు తప్పుదోవ పట్టిందని బాలరాజు ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ లో అసైన్డ్ ల్యాండ్ లు గుంజుకుంటుంది .ఆ భూములను ప్రభుత్వ పెద్దలు లాక్కుంటున్నారని, అవి ఫ్యూచర్ సిటీ కారు రియల్ ఎస్టేట్ సిటీ అని ఆరోపించారు. భూ భారతి లో అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని మా పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని బాలరాజు అన్నారు.

## భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన మా ప్రభుత్వానికి లేదు

● పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటున్నాం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తమ ప్రభుత్వం పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాటిని 12 క్లస్టర్లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు వీటి నిర్మించేందుకు ముందుకురావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. దక్షిణ తమ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని స్పష్టం చేశారు. భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఏక్కడైనా ప్రభుత్వ అవసరాలకు భూములు తీసుకుంటే డబ్బులతో పాటు వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.

**ఖాళీ స్థలాలు ఆక్రమిస్తున్నారు: ఎంపీ ఈటల**

హౌసింగ్ కాలనీల్లో.. 40ఏళ్ల క్రితం వేసిన లేఅవుట్లలో ఖాళీ స్థలాలు ప్లై నంబర్స్ వేసి ఆక్రమిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడలేదని మరికొన్ని చోట్ల వేలం వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం తలుచుకుంటే కాపడకపోవడం అనేది ఉండదని ఆయన అన్నారు. అలాంటి భూములు వేలం వేయకుండా పార్కులు చేసి ప్రభుత్వం రక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు.. భూముల పంచాయతీలు పరిష్కరించే కేంద్రాలుగా మార్చొద్దని ఆయన కోరారు. 40ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను బ్రోకర్లు కబ్జా చేస్తున్నారని ఆరోపణలు చేశారు ఈటల. పేదలు కొనుక్కున్న భూములకు రక్షణ కల్పించాలని సూచించారు. హెచ్ఎండీఏ ఐడీపీఎల్ లో పేదలు కొన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వం ధనికుల కోసం పనిచేయడం కాదని.. పేదల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## బీసీల సహనాన్ని పరీక్షించవద్దు

● హైకోర్టులో బలమైన వాదన వినిపించాలి ● బీసీలకు చట్టపరంగా రిజర్వేషన్లను అమలు చేయాలి ● పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీల రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు. బీసీల సహనాన్ని పరీక్షించవద్దని ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం ఇచ్చారు. హైకోర్టులో కొనసాగుతున్న కేసులో ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించి, బీసీలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు సాధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. హైకోర్టులో సరైన వాదనలు వినిపించకుండా, అర్థంలేని విధంగా వ్యవహరిస్తే బీసీలకు తీరని అన్యాయం జరుగుతుంది" అని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాల్సిందేనని గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు. "రిజర్వేషన్లు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా చట్ట పరంగా అమలు కావాలి. పెంచిన రిజర్వేషన్లను అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని వ్యాఖ్యానించారు. మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పెంచిన బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని భరత్ కుమార్ డిమాండ్ చేశారు. "బీసీలకు న్యాయం చేయకుండా జరిగే ఎన్నికలను బీసీ సమాజం అంగీకరించదు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. బీసీ సంఘాలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు అన్నీ ఏకమై హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. "ఇది రాజకీయాల ప్రశ్న కాదు.. సామాజిక న్యాయానికి సంబంధించిన అంశం. ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల గొంతు వినాలి" అని గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు.

## మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చాం

● దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నాం.. ● దేశ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాది అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.కేంద్ర భారతీయ జనతా పార్టీ తరఫున, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) యాక్ట్–2025 పై వరుసగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనేక సంస్కరణలు, అనేక మార్పులతో దేశానికి, పేద ప్రజలకు, వ్యవసాయ రంగానికి మరింత మేలు చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీతో పాటు వారి జీవనోపాధిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (గ్రామీణ్) యాక్ట్–2025 పై కొన్ని ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశవ్యాప్తంగా అనేక రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చారు. అనేక పథకాల్లో అవసరమైన మార్పులు చేశారు. కొన్ని నూతన పథకాలను ప్రవేశపెట్టారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాల ద్వారా వచ్చిన అనుభవాలు, ఫలితాలను సూక్ష్మంగా పరిశీలించి, ప్రజలకు, దేశానికి మరింత ఉపయోగపడేలా అవసరమైన మార్పులు తీసుకురావడం జరిగింది. జీఎస్టీ పన్ను విధానం కూడా అందులో ఒక ముఖ్యమైన సంస్కరణ. పన్ను వ్యవస్థలో, బడ్జెట్ విధానంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకొచ్చారు. ఈ నిరంతర సంస్కరణల ప్రక్రియలో భాగంగానే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) యాక్ట్–2025 ను గత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకంలో టెక్నాలజీని వినియోగించి జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేశాం. రైతులు, కూలీలు, గ్రామీణ ప్రజల డిమాండ్ చేస్తున్న అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ఈ మార్పులు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పని అడిగిన ప్రతి కూలీకి తప్పనిసరిగా పని కల్పించాల్సిందే. ఏ కారణంతోనైనా పని కల్పించలేకపోతే, వారికి పరిహారం చెల్లించాల్సిందే అనే నిబంధనను చట్టంలో పొందుపరిచాం. అలాగే, పని పూర్తయిన తర్వాత కూలీల అకౌంట్లలో సకాలంలో వేతనాలు జమ కాకపోతే, ఆలస్యానికి సంబంధించి ఫైన్ విధించే విధానాన్ని కూడా ఈ చట్టంలో తీసుకువచ్చాం. ప్రతి రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా, ఆ రాష్ట్రంలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఈ పథకాన్ని ఏ సమయాల్లో అమలు చేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే అధికారాన్ని ఇవ్వడం జరిగింది. గతంలో ఈ పథకం అమలులో అకౌంటబిలిటీ, రెస్పాన్సిబిలిటీ లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు రాష్ట్రాలకు పూర్తి బాధ్యత ఉండే విధంగా అనేక మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ పథకం సమర్థవంతంగా అమలవ్వడానికి అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన నిధులను 9 శాతానికి పెంచాం. అంటే, ప్రతి రూ.100 ఖర్చు చేస్తే రూ.9 పథకం అమలుకు సంబంధించిన పర్యవేక్షణ, సూపర్వైజర్లు, ఆడిట్, పేపర్ వర్క్ వంటి అవసరాలకు వినియోగించవచ్చు. దీని ద్వారా పథక నిర్వహణకు అవసరమైన సరైన సిబ్బందిని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. జియో-ట్యాగింగ్ విధానం ద్వారా ఎక్కడెక్కడ పనులు జరిగాయో ఆ పనులపై కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పర్యవేక్షణ చేస్తుంది. ఈ పథకం కేవలం గుంతలు తవ్వే పథకం కాదు. ఇది గ్రామాలు అభివృద్ధి చేసే పథకం, దేశాన్ని అభివృద్ధి చేసే పథకం, ప్రతి గ్రామీణ కుటుంబానికి అదనపు ఆదాయం కల్పించే పథకం. ఇది చట్టబద్ధమైన పథకం. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇస్తున్న గ్యారెంటీ పథకం. రాష్ట్రాలపై అదనపు భారం పడుతుందని అంటున్నారు. కానీ రాష్ట్రాలపై మాత్రమే కాదు, కేంద్ర ప్రభుత్వం కూడా అదనపు భారం మోస్తోంది. ఈ సంవత్సరం గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా రూ.17 వేల కోట్లు అదనంగా ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయబోతోంది. తెలంగాణ రాష్ట్రానికి కూడా గత ఏడాదితో పోలిస్తే సుమారు రూ.340 కోట్లు అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు అందించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా జోడించేది చాలా తక్కువ. వ్యవసాయ పనుల సీజన్ ఎప్పుడు ఉంది, ఆ సమయంలో ఈ పథకాన్ని అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం కేంద్ర ప్రభుత్వం కాదు -- రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకుంటాయి. తెలంగాణలో వ్యవసాయ సీజన్ ఉన్న సమయంలో కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తారు, ఎప్పుడు గ్రామీణ ప్రజలు పనులు కొనసాగించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోనే ఉంటుంది. పని కావాలని నమోదు చేసుకున్న కూలీలకు 15 రోజుల్లో పని కల్పించకపోతే, వారికి నిరుద్యోగ భృతి ఇచ్చే విధానం కూడా చట్టంలో పొందుపరిచాం. వేతనాలు ఆలస్యమైతే రోజుకు 5 శాతం పరిహారం చెల్లించే నిబంధనను కూడా తీసుకొచ్చాం.



ప్రతి రైతు కూలీకి, ప్రతి కార్మికుడికి డబ్బులు నేరుగా డీబీటీ ద్వారా అకౌంట్లోకే వస్తాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో దళారులు, రాజకీయ నాయకులు, మధ్యవర్తులు ఈ పథకం పేరుతో భారీగా దోపిడీ చేసేవారు. నకిలీ జాబ్ కార్డులు తయారు చేసి డబ్బులు వారి జేబుల్లోకి వెళ్లేవి. ఆ దోపిడీని అరికట్టేందుకు డిజిటల్ లావాదేవీల ద్వారా కూలీల అకౌంట్లలోకి ఒక్క రూపాయి కూడా తగ్గకుండా డబ్బులు చేరేలా చట్టం తీసుకువచ్చాం. ప్రతి కూలీ నామమాత్రంగా ఉండేది. కానీ ఇప్పుడు టెక్నాలజీ వినియోగంతో సక్రమమైన సోషల్ ఆడిట్ విధానం అమలు చేస్తున్నాం. గతంలో తెలంగాణలో కూలీలకు వేతనాలు రెండు--మూడు నెలలు ఆలస్యంగా వచ్చేవి. దాంతో వారు అధికారుల చుట్టూ, దళారీల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితి ఇకపై ఉండకుండా ఈ చట్టంలో అవసరమైన మార్పులు తీసుకొచ్చాం. పథకాల పేర్లకన్నా అమలే ముఖ్యం. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనను మేమే ప్రారంభించాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాని పేరు మార్చింది. పేరు మార్చడం పెద్ద ఇష్యూ కాదు. ఆ పథకం సఫలంగా అమలవుతుందా? పేదలకు నిజంగా న్యాయం జరుగుతుందా? అన్నదే అసలు కీలక అంశం. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా కొత్త పేరు పెట్టుకోవడం, కొత్త స్కీమ్ అనడం కాదు ముఖ్యం. గత ప్రభుత్వాల అనుభవాలు, అధ్యయనాల ఆధారంగా పథకాల్లో మార్పులు చేసి మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. సంస్కరణలు ఒకరోజుతో ముగిసేవి కావు. సంస్కరణ అనేది నిరంతర ప్రక్రియ. ఒక రోజులో అన్ని మార్పులు రావు. ప్రస్తుతం దేశంలో అనేక రంగాల్లో నిరంతర సంస్కరణలు జరుగుతున్నాయి. యూపీఏ హయాంలో కోల్ స్కామ్ అనుభవంతో పారదర్శకత పెరిగింది. కోల్ స్కామ్‌ను దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు కోల్ బ్లాక్స్, మైనింగ్ బ్లాక్స్ అన్నీ ఆక్షన్ ద్వారా పారదర్శకంగా కేటాయిస్తున్నాం.

## పోలవరం-నల్లమల సాగర్‌తో తెలంగాణకూ ఉపయోగమే

● పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై స్పందించిన నిమ్మల ● విభజన తర్వాత గోదావరి ఎగువన కాళేశ్వరానికి అనుమతి ● అదే విధంగా దిగువన ఉన్న పోలవరం-నల్లమలసాగర్‌కు అనుమతివ్వాలి




న్యూఢిల్లీ : పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరానికి ఏ మాదిరిగా అనుమతి ఇచ్చారో అదే విధంగా దిగువన ఉన్న పోలవరం-నల్లమలసాగర్‌కు అనుమతి ఇవ్వాలనేది అభిప్రాయమన్ని మంత్రి నిమ్మల వ్యక్తం చేశారు. సోదరభావంతో కలిసి అభివృద్ధి:

వృథాగా సముద్రంలో కలుస్తున్న 3,000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని మంత్రి నిమ్మల వివరించారు. ఈ ప్రాజెక్టు మూలంగా తెలంగాణకు ఏ విధమైన నష్టం లేదని ముందు నుంచి తాము చెబుతూనే ఉన్నామని నిమ్మల తెల్చి చెప్పారు. తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో కలిసి అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని నిమ్మల గుర్తు చేశారు. గత 5 ఏళ్ల కాలంలో గోదావరి వరద నీరు 1,53,000 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు. ఈ సంవత్సరం సైతం నీరు వృథాగా సముద్రంలోకి పోయిందని వివరించారు.

పోలవరం దగ్గర వరద నీరును ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవాలి, లేకుంటే సముద్రంలో ఉప్పు నీటిలో కలిసిపోతుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేశారు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందని ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తున్నా, తాము అడ్డుకోలేదని మంత్రి నిమ్మల తెలియజేశారు. పోలవరం-నల్లమలసాగర్ పూర్తైతే మహారాష్ట్ర ప్రయోజనాలు తీరిన తరువాత నీరు మిగిలితే తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుందని ప్రాజెక్టును మంత్రి నిమ్మల వెల్లడించారు.

అసలేం జరిగిందంటే?

సుప్రీంకోర్టులో పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై దాఖలు చేసిన రిట్ పిటిషన్ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దాంతో పిటిషన్ డిస్మిస్ అఫ్ వేసినట్లుగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించారు. అంతకుముందు నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కాగా, తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.

తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసినటువంటి రిట్ పిటిషన్ వల్ల ఏ విధమైనా ఉపయోగం ఉండదని న్యాయస్థానం సూచించింది. ఒకవేళ సూట్ దాఖలు చేస్తే గోదావరి నది పరీవాహక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి వస్తాయని ధర్మాసనం పేర్కొంది. ఇంకా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వాదనలు కూడా వినాల్సి ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

మా వాదనలు వినిపించామన్న ఉత్తమ్ :

ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేసినట్లు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో తెలిపారు. ఆర్టికల్ 131 రూపంలో రావాలని సీజేఐ సూచించారన్న మంత్రి ఉత్తమ్, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని న్యాయస్థానం చెప్పిందని పేర్కొన్నారు.

సీజేఐ సూచన మేరకు పిటిషన్ ఉపసంహరించుకున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ వాదనలు బలంగా వినిపించినట్లు తెలిపారు. గత సోమవారం కూడా విచారణ జరిగిందని, తెలంగాణ ప్రభుత్వం తరఫున తమ వాదనలు వినిపించినట్లు చెప్పారు. గత వారంలో ఇచ్చిన వాదనలకు అదనంగా ఇవాళ వాదనలు వినిపించామని అన్నారు. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ఐంటులో ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు.

"సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారు. వారి సూచన మేరకు రిట్ పిటిషన్ ఉపసంహరించుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మా వాదనలు వినిపించాం. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం. ఏపీ ప్రభుత్వ ఉల్లంఘనలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్ను అమలు చేయట్లేదని కూడా కోర్టుకు చెప్పాం" అని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి –ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

అసలు పిటిషన్ ఎందుకు?

అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

తక్షణమే ఈ పనుల ఆపేలా ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజబిలిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

## బీసీల హక్కులపై రాజకీయం

● స్థానిక ఎన్నికల వేళ 42% రిజర్వేషన్ల అగ్నిపర్వం ● ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలపై ముసురుకుంటున్న వివాదం ● రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. అరుణ్ బాబు డిమాండ్ ● అవసరమైతే ఎన్నికలు బహిష్కరిస్తామని హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: "బీసీలకు మోసం చేస్తే సహించం" 42% రిజర్వేషన్లపై మౌనమెందుకు?" అంటూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. అరుణ్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ప్రభుత్వం వేగంగా సన్నద్ధమవుతున్న వేళ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని పక్కన పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్లను అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, అవసరమైతే ఎన్నికలను బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు కల్పించాల్సిన హక్కులను పాలక పక్షం, ప్రతిపక్షాలు రెండూ మౌనం పాటించడం అన్యాయమని డా. అరుణ్ బాబు విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**ఎంపీటీసీ--జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలు**

గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలకు కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తుండటంతో బీసీ వర్గాల్లో ఆందోళన మరింత పెరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 140కి పైగా పట్టణ స్థానిక సంస్థలు (మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు) ఉండగా, వీటిలో బీసీల జనాభా కీలకంగా ఉంది. మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మేయర్లు, కార్పొరేటర్ల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు కాకపోతే పట్టణ బీసీలకూ తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"ఎన్నికల ముందు స్పష్టత ఇవ్వాలి"**

ఎంపీటీసీ, జడ్పీటీసీతో పాటు మున్సిపల్ ఎన్నికలకు ముందే 42% రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డా అరుణ్ బాబు డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు, ఆర్డినెన్స్ లేదా అసెంబ్లీ తీర్మానం ద్వారా రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామీణ--పట్టణ ప్రాంతాలన్నింటిలోనూ ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

**పాలక--ప్రతిపక్షాలపై విమర్శల వర్షం**

పాలకులు అధికారంలోకి రావడానికి ముందు బీసీలకు ఇచ్చిన హామీలను మరిచారని, ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై గట్టిగా మాట్లాడకుండా రాజకీయ లెక్కలు వేస్తున్నాయని డా. అరుణ్ బాబు ఆరోపించారు.

## ఘనంగా ముగిసిన 3వ నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

హైదరాబాద్, జనవరి 12, 2026: రెండు అద్భుతమైన రోజుల సినిమా శ్రేష్ఠత, సృజనాత్మక మార్పిడి మరియు సాంస్కృతిక వేడుకల తర్వాత నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క మూడవ ఎడిషన్ ముగిసింది. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ , రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ ఉత్సవం, భారతదేశం , విదేశాల నుండి చిత్రనిర్మాతలు, కళాకారులు, పరిశ్రమ అనుభవజ్ఞులు , సినిమా ఔత్సాహికులను ఒకచోట చేర్చి అర్థవంతమైన వేదికగా ఉద్భవించింది.

రెండు రోజుల ఉత్సవంలో విభిన్న స్వరాలు, ఇతివృత్తాలు మరియు సినిమా శైలులను ప్రతిబింబించే ఫీచర్ ఫిల్మ్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు, షార్టర్ ఫిల్మ్‌లు మరియు డాక్యుమెంటరీలలో అద్భుతమైన చిత్రాలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిశోర్, ఐఏఎస్ హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సి ప్రియాంక ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జాతీయ చలనచిత్ర అవార్డుల సీనియర్ డైరెక్టర్ ఆ బైరెన్ శ్రీ వివేక్ అదితి; నటుడు ఎ డైరెక్టర్ శ్రీ అశోక్ కుమార్; ఎన్ వి ఎఫ్ ఎఫ్ ఏ ప్రిన్సిపాల్ శ్రీ అజిత సురభి తదితరులు ఉన్నారు.

ఉత్సవం 2వ రోజున జరిగిన ప్యానెల్ చర్చలో సీమా బిశ్వాస్, కార్తికామోహిని, మనోజ్ నందనా, జాదుమోని దత్తా, దాక్టర్ పద్మిని నాగులపల్లి, సతీష్, వై రవికంకర్ మరియు ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్నో దేవి ఫౌండ్ వంటి ప్రముఖ వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సెషన్ను సునీత కృష్ణన్ మోడరేట్ చేశారు. ఈ చర్చలో సామాజిక మార్పు, స్వతంత్ర చిత్రనిర్మాణం, డిజిటల్ యుగంలో కథనం వంటి వాటిపై సంభాషణలు జరిగాయి.

ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో విభాగాల వారీగా విజేతలు ఈ క్రింది విధంగా ఉన్నారు:

ఫీచర్ ఫిల్మ్‌లు:

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: జుయ్‌ఫూల్

రెండవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: ఘర్

మూడవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: దాహిని -- ది విచ్

జ్యూరీ ప్రత్యేక అవార్డు: కుహిపాత్

ఉత్తమ నటుడు (పురుషుడు): బిష్ణుఖర్గోరియా (అకాష్కుసోపరిద్ నామ్)

ఉత్తమ నటి (మహిళ): ఆకాంక్ష యాదవ్ (ఘర్)

ఉత్తమ బాలనటులు: నిహార్‌ఖ్యాప్, సానిదుల్ ఇస్లాం, మణిక్ అలీ (కుహిపాత్)

ఉత్తమ దర్శకుడు: రాజేష్ టచ్‌రివర్ (దాహిని -- ది విచ్)

లఘు చిత్రాలు:

ఉత్తమ లఘు చిత్రం: కార్యిక్ట్

రెండవ ఉత్తమ లఘు చిత్రం: అబశేషొత్

మూడవ ఉత్తమ లఘు చిత్రం: మనిశత్యుం

జ్యూరీ ప్రత్యేక అవార్డు: దోరి

ఉత్తమ దర్శకుడు: హిమజ్యోతితలుక్దర్ (అబిష్)

ఉత్తమ నటుడు (పురుషుడు): సన్నీ కవాలే (దోరి)

ఉత్తమ నటి (మహిళ): సీమా బాదివా (అబశేషొత్)

చిన్న చిత్రాలు:

ఉత్తమ చిన్న చిత్రం: దట్ అగ్లీ గ్రీన్ ప్లానెట్

రెండవ ఉత్తమ చిన్న చిత్రం: శేష్ చితి

మూడవ ఉత్తమ చిన్న చిత్రం: ఓమ్నిప్రెసెంట్

డాక్యుమెంటరీ చిత్రాలు:



ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: గోల్డెన్ థ్రెడ్

రెండవ ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: ది ఎలిఫెంట్ హెవెన్

మూడవ ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: పాపా -- ఫ్రమ్ డర్క్‌నెస్ టు ది లైట్

ఉత్తమ నటుడు (పాపులర్): సమిత్ చౌదరి (సెవెన్ నిశాంత్)

ముగింపు సందర్భంగా ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్నో దేవి ఫౌండ్ పాల్గొన్న వారందరికీ, జ్యూరీ సభ్యులకు, భాగస్వాములకు, స్వచ్ఛంద సేవకులకు మరియు ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "నిరి9 అంటే నిర్భయమైన రీతిలో కథ చెప్పడం మరియు అర్థవంతమైన సినిమా. ఈ రెండు రోజులు సినిమాలు సంస్కృతులను అనుసంధానించగలవని, శాశ్వత ప్రభావాన్ని సృష్టించగలవనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటించాయి"అని అన్నారు.

## ప్రధాని మోడీ యోగాకు ప్రాధాన్యత ఇస్తున్నారు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి భారత ప్రధాని నరేంద్ర మోదీ యోగాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన అస్మిత యోగాసన లీగ్ 2025--26 (ఖేలో ఇండియా) సౌత్ జోన్ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ యువత క్రీడాకారులు ప్రదర్శించిన ఉత్సాహం క్రమశిక్షణ ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది. యోగాసనాల ద్వారా పిల్లలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా, ఏకాగ్రత, సమతుల్యత, క్రమశిక్షణ, మానసిక బలం వంటి లక్షణాలను కూడా అలవర్చుకుంటున్నారు. ఇది వ్యక్తిత్వ నిర్మాణానికి జాతి నిర్మాణానికి అత్యంత అవసరం అని అన్నారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా అస్మిత యోగాసన వంటి కార్యక్రమాలు, భారతదేశ ప్రాచీన ఆరోగ్య సంప్రదాయాలను ఆధునిక క్రీడా ప్రతిభతో సమన్వయం చేయడం వంటివి యువత సాధికారత పట్ల మోదీ ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగాకు అత్యున్నత ప్రాధాన్యం లభించింది. మోదీ ప్రభుత్వ నిరంతర ప్రయత్నాల ఫలితంగానే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఫలితంగా భారతదేశపు ప్రాచీన వారసత్వానికి గ్లోబల్ గుర్తింపు లభించింది. యోగాను, క్రీడలను జీవన విధానంగా స్వీకరించి, ఆరోగ్యవంతమైన, బలమైన భారత్ నిర్మాణానికి యువత తమ వంతు సహకారం అందించాలన్నారు.జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత స్వామి వివేకానంద జీవితం, బోధనలను చదివాలి, వాటిని ఆచరించాలన్నారు. శారీరక దృఢత్వానికి వివేకానంద ఎంతో ప్రాముఖ్యతనిచ్చారు. గీత పఠనం కన్నా ఫుట్‌బాల్ ఆడటంలోనే దేవుడికి మరింత దగ్గర అవుతామని స్వామీజీ చెప్పారు. ఇది శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక వికాసం మధ్య ఉన్న లోతైన అనుబంధాన్ని సూచిస్తుందన్నారు.



# కలర్స్

LIFE IS A RAINBOW

# ఆహా! ఏమి రుచి

## సిద్ధమవుతున్న సంక్రాంతి వంటలు

## ఘుమఘుమలాడుతున్న తెలుగు గ్రామీణ ప్రాంతాలు

## సంబరాలకు ముస్తాబవుతున్న పల్లెలు



సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లోనూ పిండి వంటల ఘుమఘుమలే ఉంటాయి. ఈ సమయం లోనే సిటీల్లో ఉండేవారంతా పట్నం బాట పడతారు. ఇళ్లన్నీ కళకళలాడతాయి. దీంతో ప్రతి ఒక ఇంట్లోనూ పిండి వంటలు చేసుకుంటారు. ఇందులో ఎక్కువగా ఏమేం చేస్తారో ఇప్పుడు చూద్దాం.. సకినాలు, జంతికలు, నువ్వుల ఉండలు, సున్ని ఉండలు.. ప్రాంతాలను బట్టి చాలా మంది ఇతర వంటలను కూడా చేస్తుంటారు. కానీ, వీటినే ఎక్కువమంది చేసుకుంటారు. అయితే, ఈ వంటల్లో ఒక్కో పిండి వంటకి ఒక్కో ప్రత్యేకత ఉంది. వాటిని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి.





### సకినాలు..

**కావల్సినవి:**
బియ్యం – నాలుగు కప్పులు, నువ్వులు – అరకప్పు, వాము – మూడు చెంచాలు, ఉప్పు – తగినంత, నూనె – వేయించేందుకు సరిపడా, కారం, జీలకర్రపొడి – రెండు చెంచాల చొప్పున, వెల్లుల్లి ముద్ద – పావుకప్పు.

**తయారీ:**
బియ్యాన్ని కడిగి నీళ్లలో నాలుగైదు గంటలు నానబెట్టాలి. తరవాత నీళ్లు వంపేసి బియ్యాన్ని బట్టమీద ఆరబెట్టాలి. బియ్యంలోని నీరంతా పోయి కాస్త తడిగా ఉన్నప్పుడే పిండి పట్టించుకోవాలి లేదా మిక్సీలో వేసి మెత్తని పిండిలా చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నువ్వుల్ని వేయించుకుని ఈ పిండిలో వేసేయాలి. అందులోనే వామూ, తగినంత ఉప్పూ, వెల్లుల్లి ముద్దా, కారం, జీలకర్రపొడీ వేసి నీళ్లు పోసుకుంటూ మురుకుల పిండిలా కలిపి పెట్టుకోవాలి. నిమ్మకాయంత సైజులో పిండిని తీసుకుని వేళ్లతో తడిబట్టమీద గుండ్రంగా మూడునాలుగు చుట్టొచ్చేలా చుట్టుకోవాలి. ఇలా మిగిలిన పిండినీ చేసుకుని నూనెలో ఒకటిరెండు చొప్పున వేసి వేయించుకుని తీసుకోవాలి. దాదావు నెలకు పైగానే నిల్వ ఉండే వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. కొన్ని చోట్ల అయితే, వీటిని ఉదయాన్నే బ్రేక్ఫాస్టా కూడా తీసుకుంటారు. ఇందులో నువ్వులు, వాము ఉంటుంది. నువ్వుల్లో ఎన్నోపోషకాలు ఉంటాయి. చలికాలంలో ఈ పండుగ వస్తుంది కాబట్టి.. ఈ కాలానికి సరిపోయేలా ఉంటుంది ఈ వంట. నువ్వులను చలికాలంలో తీసుకుంటే ఒంట్లో ఉష్ణోగ్రత పెరుగుతుంది. వీటిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. అదే విధంగా ఇందులో ఉపయోగించే వాము కూడా జలుబు, దగ్గు వంటి సమస్యలను దూరం చేస్తుంది కాబట్టి.. హ్యాపీగా ఈ సమయంలో వీటిని తినేయొచ్చు.

### నువ్వుల ఉండలు..

**కావలసిన పదార్థాలు :**
నువ్వులు... పావుకేజీ, బెల్లం... ముప్పావుకేజీ, డాల్డా లేదా నెయ్యి... వంద గ్రాములు, బియ్యంపిండి... 150 గ్రాములు, మైదా... 50 గ్రాములు

**తయారీ విధానం :**
మొదట నువ్వు పప్పులను శుభ్రపరచి వేయించి ఉంచుకోవాలి. బెల్లం సన్నగా తరిగి గిన్నెలో వేసి, కాస్తంత నీరు పోసి, స్టవ్మీద పెట్టాలి. తీగపాకం వచ్చాక, అందులో కాస్త మైదాపిండి, నువ్వు పప్పులు, బియ్యంపిండి పోసి... ఉండలు కట్టకుండా బాగా కలపాలి.కాస్త ఆరిన తరువాత చిన్న, చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి లేదా డాల్డా పోసి కాగిన తరువాత నువ్వు ఉండలను అందులో వేసి ఎర్రగా వేయించి, ఒక పాత్రలోకి తీసుకోవాలి. అంతే బెల్లంతో చేసిన నువ్వుల ఉండలు తయారైనట్లే..! వీటిని చల్లారిన తరువాత బాటిల్లో నిల్వ చేసుకోవాలి.

నువ్వులు, బెల్లం కలిపి చేసే ఈ నువ్వుల ఉండలు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. నువ్వుల్లో ఎన్నో రకాల ప్రోటీన్స్, విటమిన్స్ ఉంటాయి. ముందుగా చెప్పుకున్నట్లుగా ఇవి చలికాలంలో తీసుకోవడం చాలా మంచిది. అదే విధంగా, బెల్లంలో ఐరన్ శాతం అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారికి ఈ స్నాక్ ఐటెమ్ ఎంతో బాగుంటుంది. ఇందులో బోలెడన్నీ పోషకాలు ఉన్నాయని అవి శరీరానికి చాలా మేలు చేస్తాయి నువ్వుల్లో ఇనుము శాతం అధికంగా ఉంటుంది. వీటిని తరచూ తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. రక్తహీనత సమస్యతో బాదపడేవారు, నీరసంతో బలహీనంగా ఉండేవారు నువ్వులు, బెల్లం కలిపి ఉండలు చేసుకుని తింటే మంచిది. నువ్వుల్లో అమినోయాసిడ్ లు, మాంసకృాఎత్తులు పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం శాతం కూడా అధికంగానే ఉంటుంది. కనుక అధిక రక్తపోటును ఇది అదుపు చేస్తుంది. హైబీపీతో బాధపడేవారు నువ్వులనూనెతో చేసిన వంటకాలు తినాలి. నువ్వులు రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా అదుపు చేస్తుంది. నువ్వులు తినడం వల్ల ఉబ్బసం వ్యాధి నుంచి ఉపశమనం లభిస్తుంది. రక్తనాళాలు, ఎముకలు, కీళ్లు సక్రమంగా పనిచేసేలా నువ్వులు తోడ్పడుతాయి. వీటిలో సెసమాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండె వ్యాధుల నుంచి కాపాడుతుంది.



### జంతికలు

**కావలసినవి :**నీళ్లు– సరిపడినన్ని, వెన్న– ఒక టేబుల్స్పూను, కారం– ఒక టీస్పూను, నువ్వులు– ఒక టేబుల్ స్పూను, నూనె– సరిపడినంత, మినపప్పు– ఒక కప్పు, బియ్యప్పిండి– నాలుగు కప్పులు, వాము– ఒక టీస్పూను.

**తయారీవిధానం**పాన్ తీసుకుని నూనె లేకుండా మినపప్పు వేగించి మెత్తగా గ్రైండ్ చేయాలి. గిన్నె తీసుకుని అందులో బియ్యప్పిండి, మినప్పిండి, నువ్వులు, వాము, తగినంత ఉప్పు, కారం, వెన్న వేసి బాగా కలిపి తగినంత నీళ్లు పోసి మెత్తటి పిండిలా చేయాలి. జంతికల ప్రెస్ తీసుకుని అందులో పిండి పెట్టి పిండిని చుట్టల్లా నూనెలో వేసి బంగారురంగు వచ్చేదాకా వేగించాలి. ఇలా మిగతా పిండిని కూడా చేయాలి.కేవలం సంక్రాంతికి మాత్రమే కాదు.. ప్రతి ఒక్క పండుగకి వీటిని చేస్తుంటారు. చెప్పాలంటే ఇవి మంచి స్నాక్ ఐటెమ్ అని చెప్పొచ్చు. ప్రాంతాలను బట్టి ఇవి వేర్వేరుగా ఉంటుంది. ఇందులో వాడే శనగపిండిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే వాము, నువ్వులు జీర్ణక్రియకి మేలు చేస్తుంది. అయితే, కొద్ది పరిమాణంలో వీటిని తీసుకోవాలి.

### బెల్లం అరిశెలు



బెల్లం అరిశెలు సంక్రాంతి పండుగకు వండుకునే ఒక సంప్రదాయ వంటకం.ఈ అరిసెలను ఎక్కువగా ఆంధ్రా మరియు తెలంగాణా లోని కొన్ని ప్రాంతాల్లో సంక్రాంతి పండుగకు తప్పక వండుతారు.ఇలా సంక్రాంతికే వండడా నికి ఒక కారణం ఉంది.సంక్రాంతి అంటే తెలుగు వారికి పెద్ద పండుగ.పండిన ధాన్యం చేతికి వచ్చే సమయం. అందరి గాదెలు కొత్త ధాన్యం తో నిండి కళకళ లాడుతుం టాయి. కొత్త బియ్యం తేమగా ఉండి పచ్చిగా ఉంటుంది కాబట్టి వాటిని మామూలుగా వండుకుని తింటే కడుపులో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది.ఇలా అరిసెల రూపంలో వండుకోవడం వల్ల ఆ సమస్య ఉండదని మన పూర్వీకులు ఇలా చేసుకునేవారు.

**కావలసినవి :** బియ్యం – ఒకకప్పు, బెల్లం –కప్పు, యాలకులు – నాలుగు, నెయ్యి ⅟ టీస్పూన్, నూనె – డీప్ ఫ్రైకి తగినంత.

**తయారీవిధానం :**బియ్యాన్ని రాతంత్రా వీలయితే ఒక రోజంతా నానబెట్టాలి.ఒకవేళ కుదిరితే బియ్యం పిండిని ఇంట్లో కాకుండా మిల్లులో మర పట్టించడం మంచిది.పిండి బాగా మెత్తగా నలిగి అరిశెలు కూడా మృా దువుగా వస్తాయి..ఎప్పుడూ అవసరమైన దాని కన్నా ఎక్కువ పిండిని ఉంచుకోవాలి.ఒకవేళ అనుకోకుండా బెల్లం పాకం ఎక్కువైతే కాస్త బియ్యం పిండి వేసి సరిచేయవచ్చు.బెల్లం పాకం చేసేటప్పుడు బెల్లం తురుములో నీళ్ళు చాలా కొద్దిగా మాత్రమే పోయాలి.ఎక్కువగా పోస్తే పాకం పల్చగా అయ్యి అదంతా ఆవిరి అయ్యే వరకు కలువుతూనే ఉండాల్సొస్తుంది..అరిసెల పిండి చపాతీ పిండిలా గట్టిగా అయ్యే వరకు బెల్లం పాకం లో బియ్యం పిండి వేసి కలువుతూనే ఉండాలి.ఒక వేళ పిండి కాస్త పలుచగా కానీ జారుగా కానీ ఉన్నా అరిశెలు విపరీతంగా నూనె పీలుస్తాయి.అంతే కాకుండా వేయించాక బాగా గట్టిగా అవుతాయి.అందుకే పిండిలో ఎక్కువ తేమ లేకుండా చూసుకోవాలి. మీడియం ఫ్లేమ్ మీద ఉడికించడం వల్ల పై భాగమే కాకుండా లోపల కూడా చక్కగా ఉడుకుతుంది. బెల్లం పాకం లో నెయ్యి గానీ నూనె గానీ వేసి చేస్తే, అరిసెల పిండి కలిపాక ఆ నెయ్యి పిండిని అన్ని అరిసెలను వేయించే లోపు పొడిబారకుండా కాపాడుతుంది.అంతే కాకుండా పిండి లో కలిసి ఉన్న నెయ్యి వేయించేటప్పుడు బయటి నుండి వచ్చే నూనెను పీల్చ నివ్వ కుండా చేస్తుంది..చివరి చిట్కా–అరిసెలను నూనె లోకి జార విడిచే టప్పుడు, తిప్పేటప్పుడు ఇంకా వేయించాక నూనె పిండేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.పొరబాటున నూనె మీద చిందే అవకాశం ఉంది. అరిసెలను రెండు వారాల వరకు నిలవ చేసుకోవచ్చు.ఆ తర్వాత కూడా ఉంటాయి కానీ కొద్దిగా ముక్క వాసన వచ్చే అవకాశం ఉంది.అందుకే ఫ్రెష్ గా ఉన్నప్పుడే లాగించేయండి.ఒక్కసారే ఎక్కువ చేసుకోకుండా అప్పుడప్పుడు కొద్దిగా చేసుకోవడం మంచిది.

### సున్నుండలు



సున్నుండ.. ఈ పేరు విం టనే చాలు నోట్లో లాలాజాలం ఊరిపోతుం ది. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తినే వంటకం. తియ్యని సున్నుండను ఎలా తయా రుచేయాలో తెలుసా?

**కావలిసిన పదార్థాలు:**మినపప్పు కిలో, పంచదార ముప్పావుకిలో, నెయ్యి అరకిలో.

**తయారీ విధానం:**మినపప్పును దోరగా వేయించాలి. చల్లారాక మిక్సీలో వేసి బరకగా చేసుకోవాలి. ఇప్పుడు పంచదారను విడిగా మిక్సీలో మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ రెండింటినీ కలపాలి. కరిగించిన నెయ్యి చేరుస్తూ లడ్డూల్లా ఉండకట్టాలి. ఆరాక గాలిచొరని డబ్బాలోకి తీసుకుంటే నెల రోజుల దాకా నిల్వ ఉంటాయి. మినుములతో చేసే సున్నుండలు ఎంతో బలా న్ని ఇస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల తక్షణసాయం వస్తుంది. ఇందులో ఉపయోగించే మినపప్పు వల్ల తీసుకోవడం శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. కాబట్టి వీటిని తీసుకోవాలని చెబుతారు. మోడ్రన్ లైఫ్‌కి అలవాటు పడిన వారు మన వంటలు, వాటిలోని పోషకాలను తెలుసుకోవడం లేదు. అందుకే చాలా మంది స్వీట్స్, కేక్స్ అంటూ వాటి చుట్టూ తిరుగుతున్నారు. దీని వల్ల చిన్న వయసులోనే ఎక్కువగా ఊబకాయం, ఇతర సమస్యల బారిన పడుతున్నారు.

# క్రికెట్ -రాజకీయాలు




క్రికెట్లో అతి తక్కువ ఫార్మాట్లు మరియు అత్యున్నత శిఖరాలు కలిగిన ఐసిసి పురుషుల టి20 ప్రపంచ కప్, 2026, ఉపఖండంలోని ఒక ప్రాంతానికి తిరిగి వచ్చింది, పాకిస్తాన్ ఒక దశాబ్దం తర్వాత పూర్తి వృత్తం, అనేక ఓటములు మరియు ఇంటర్రెగ్నమ్లో ఆతిథ్య భారతదేశం కేవలం ఒకే ఒక టైటిల్ విజయం తర్వాత మినహాయించింది. 2024లో తమ మునుపటి పర్యటన నుండి భారతీయులు ట్రోఫీని కలిగి ఉండటంతో మరియు ఐదు ఖండాల నుండి 20 జట్లు ప్రతిష్టాత్మకమైన వెండి వస్తువుల కోసం పోటీ పడుతున్నందున, టోర్నమెంట్ చుట్టూ చాలా కిచకిచలాడుతున్నారు, విచారకరంగా, అన్నీ సానుకూలంగా లేవు. ఒక విషయం ఏమిటంటే, ఈ ప్రాంతం యొక్క భౌగోళిక రాజకీయాలు పాకిస్తాన్ భారతదేశంలో పర్సనాలిటీ నాన్ గ్రాటాగా కొనసాగుతుందని నిర్ధారించాయి, తటస్థ వేదిక యొక్క తప్పించుకునే మార్గం కొలంబోకు ఒక పెద్ద సందర్భాన్ని మరియు ఫిబ్రవరి 15, 2026న జరిగే మార్క్యూ ఇండియా–పాకిస్తాన్ ఘర్షణకు సంస్థాగత బాధ్యతను ఇచ్చింది. మృదువైన ప్రారంభం తర్వాత, ఈ బ్లాక్బస్టర్ మ్యాచ్ ఉత్సాహాన్ని నింపుతుంది మరియు టోర్నమెంట్కు ఉత్సాహాన్ని ఇస్తుంది. పాకిస్తాన్ సరిపోకపోతే, సరిహద్దుకు అవతలి వైపున – బంగ్లాదేశ్లో చాలా గొడవలు జరుగుతున్నాయి, అక్కడ ఒక గందరగోళం మరియు తీవ్రవాద రాజకీయ పాలన వారి భూభాగంలో నివసిస్తున్న హిందువులను లక్ష్యంగా చేసుకుంది, వారి ఆటగాళ్లు భారత భూభాగంలో ఆడటం సరైనదేనా అనే దానిపై భారతదేశంలో ఆశ్చర్యం రేకెత్తిస్తోంది. అదే సమయంలో, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు భారత భూభాగంలో, ముఖ్యంగా కోల్కతాలో తమ ఆటగాళ్లు ఆడటం పట్ల భద్రతాపరమైన ఆందోళనలను వ్యక్తం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (×జజ) ఈ విషయంపై ఇప్పటివరకు మౌనంగా ఉన్నప్పటికీ, దక్షిణాన ప్రత్యామ్నాయ భారత వేదికల గురించి ఊహాగానాలు గందరగోళాన్ని పరిష్కరించడంలో సహాయపడలేదు. బంగ్లాదేశ్లో హిందువుల అణచివేత ఇప్పటికే షారుఖ్ ఖాన్ కోల్కతా నైట్ రైడర్స్ (ఖఖ=) పై ప్రభావం చూపింది, బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహ్మాన్ను భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) సూచనల మేరకు విడుదల చేయాల్సి వచ్చింది. భారతదేశంలో జరుగుతున్న అంతర్జాతీయ టోర్నమెంట్లలో ×జజ జాగ్రత్తగా వ్యవహరించాల్సి వచ్చింది, అన్ని కలహాలు అనవసరంగా క్రీడలోకి వ్యాపించాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ధర్మశాలలో పంజాబ్ కింగ్స్ మరియు ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ రద్దు చేయబడిన సందర్భాలు ఇప్పటికీ గుర్తుండిపోయాయి, తద్వారా సంభాషణలు అస్థిరత మరియు అనిశ్చితి వైపు మళ్ళాయి. కానీ ఐసీసీ ఛైర్మన్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవులను భారత హెవీవెయిట్లు కలిగి ఉండటం, క్రికెట్లో అత్యంత ప్రభావవంతమైన బోర్డు దీజజ×, మరియు క్రికెట్ యొక్క అన్ని పెద్ద స్పాన్సర్లు భారతదేశం నుండి ఉద్భవించడంతో, పొరుగువారిని తటస్థంగా ఉంచే వేదికలు వంటి అంశాలపై కఠినమైన వైఖరిని తీసుకునే అవకాశం లేదు. ఉద్భవిస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ఐసీసీ కొత్త షెడ్యూల్ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, నిర్వాహకులు బంగ్లాదేశ్ను శాంతింపజేసి, భయం లేకుండా ఆడేలా ఒప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. బంగ్లాదేశ్ కోల్కతాలో (ఈడెన్ గార్డెన్స్లో) మూడు మ్యాచ్లు, ముంబైలో (వాంఖడే స్టేడియంలో) ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ధ్రువ రాజకీయాలు మరియు సామాజిక పరిస్థితులతో కూడిన పెళుసుగా మారిన ప్రపంచంలో, ఏ ప్రపంచ క్రికెట్ ఈవెంట్ ఉత్సాహాన్ని అయినా ప్రభావితం చేస్తున్న ఈ క్రికెట్ వాస్తవాల పరిధులకు దూరంగా, ఆట ఉంది. ఆ ఆట ప్రారంభమైనప్పుడు, అది అన్ని చెడు ఆలోచనలను దూరం చేస్తుంది. ఈసారి, టీమ్ ఇండియా కేవలం భౌగోళిక రాజకీయాలను ఎదుర్కోవడం కంటే చాలా పెద్ద బాధ్యతలను మోయాల్సి ఉంది -- కప్పు కాపాడుకోవడం మరియు ఛాంపియన్షిప్పు కొనసాగించడం అనే కష్టమైన పనిని అది కలిగి ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్కు సాధికారతను అందించిన ప్రసిద్ధ రోహిత్ (శర్మ)–(విరాట్) కోహ్లీ ద్వయం లేని సమయంలో ఇది జరుగుతోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాక్షికంగా మాత్రమే అనుభవం ఉన్న జట్టుకు నాయకత్వం వహించే భారాన్ని మోయాల్సి వస్తోంది, మరియు అతని స్వంత ఫామ్ కూడా అతను సాధారణంగా బ్యాట్తో ప్రదర్శించే రాక్స్టార్ స్థాయిలో లేదు. ఈ పరిస్థితుల్లో ప్రతిభావంతులైన, కానీ పెళుసుగా ఉండే యువ తారలు ఈ గండం నుండి గట్టెక్కుతారో లేదో చూడాలి. న్యూజిలాండ్తో జరుగుతున్న వన్డే సిరీస్, గేర్లు అకస్మాత్తుగా మారినప్పుడు మరియు ఆ మార్పు హఠాత్తుగా వచ్చినప్పుడు ప్రపంచ కప్లో ఏమి ఆశించవచ్చో దానికి పునాది వేస్తుంది. సెలెక్టర్లు సాహసోపేతంగా శుభ్మన్ గిల్ను ఫామ్ ఆధారంగా తప్పించి, అక్షర్ పటేల్కు డిప్యూటీ బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా, బెంచ్కే పరిమితమైన సంజు శాంసన్కు మధ్యలో తన సత్తా నిరూపించుకోవడానికి అవకాశం ఇచ్చారు. ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో, 2024 ఛాంపియన్స్ డ్రెస్సింగ్ రూమ్లో భాగమైన ఎనిమిది మంది ఆటగాళ్లు ఉన్నారు. ఏడుగురు తొలిసారిగా కీలక సమయంలో ప్లేయింగ్ 11లో చోటు కోసం పోటీపడనున్నారు. నంబర్ 3 స్థానం మరియు ఆ స్థానంలో సూర్య స్థానం గురించిన చర్చ భారతదేశవ్యాప్తంగా డ్రాయింగ్ రూమ్లలో ఊహాగానాలకు మరియు చర్చలకు ఆజ్యం పోసింది. అయితే, ఇదంతా మొత్తం జట్టు పోరాట స్ఫూర్తి, వారి పాదాల కింద ఉన్న మైదానం, అంచనాల ఒత్తిడిని ఎదుర్కొనే వారి సామర్థ్యం మరియు సొంతగడ్డపై ఆడే ప్రయోజనంగా పరిగణించబడే దానిని ఎదుర్కోవడానికి ప్రత్యర్థి జట్ల సన్నద్ధతపై ఆధారపడి ఉంటుంది. దక్షిణాఫ్రికా ఇప్పటికే అపశకునాన్ని అధిగమించింది మరియు నాకౌట్లలో సంచలనం సృష్టించగలదు. రెండుసార్లు ఛాంపియన్గా నిలిచిన ఇంగ్లాండ్, తమ దేశంలో మరియు అభిమానుల సెమీఫైనల్స్ జరుగుతాయి (పాకిస్తాన్ అర్హత సాధిస్తే కొలంబో) మరియు టైటిల్ నిర్ణయాధికారికి ముందు ముంబై (పాకిస్తాన్ అర్హత సాధిస్తే మళ్ళీ) గ్రూప్ ఎలో జరుగుతాయి. గ్రూప్ ఎలో, గత పర్యటనలో సంచలనం సృష్టించిన యుఎస్ఎతో పాటు, భారతదేశం కూడా పాకిస్తాన్తో పాటు డ్రాగా ఉంది మరియు ఫిబ్రవరి 15, 2026న కొలంబోలో తమ చిరకాల ప్రత్యర్థితో తలపడుతుంది.

# సుందర్‌కు గాయం, బదోని ఎంట్రీ





న్యూజిలాండ్తో వన్డే సిరీస్లో భారత జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. వడోదరలో జరిగిన తొలి వన్డేలో గాయపడటంతో ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ మిగిలిన సిరీస్కు దూరమయ్యాడు. సిరీస్ నుంచి వైదొలిగిన రెండో భారత ఆటగాడు వాషింగ్టన్ కాగా, అతని స్థానంలో భారత జట్టు ఢిల్లీ బ్యాటర్ ఆయుష్ బదోనిని ఎంపిక చేసింది. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారిక ప్రకటనలో ధృవీకరించింది. "ఆదివారం వడోదరలోని బీసీఏ స్టేడియంలో న్యూజిలాండ్తో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తున్నప్పుడు భారత ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్ తన ఎడమ కింది పక్కటెముకల భాగంలో తీవ్రమైన అసౌకర్యాన్ని ఎదుర్కొన్నాడు. అతనికి మరిన్ని స్కానింగ్లు నిర్వహించనున్నారు, ఆ తర్వాత బీసీసీఐ వైద్య బృందం నిపుణుల అభిప్రాయం తీసుకుంటుంది. ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ వన్డే సిరీస్లోని మిగిలిన రెండు మ్యాచ్ల నుంచి వాషింగ్టన్ను తప్పించారు," అని ఆ ప్రకటనలో పేర్కొంది. పురుషుల సెలక్షన్ కమిటీ అతని స్థానంలో ఆయుష్ బదోనిని ఎంపిక చేసింది. రెండో వన్డేకు వేదికైన రాజ్కోట్లో బదోని జట్టుతో చేరతాడు," అని అందులో తెలిపారు. వడోదరలో సుందర్కు స్కానింగ్లు జరిగాయి. అక్కడే జరిగిన తొలి వన్డేలో భారత్ ఉత్కంఠభరిత పోరులో నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్లో 1–0 ఆధిక్యం సంపాదించింది. సుందర్ ఇన్నింగ్స్లో ఐదు ఓవర్లు బౌలింగ్ చేశాడు, కానీ బంతిని ఆపే క్రమంలో కండరాల నొప్పితో ఇబ్బంది పడటం కనిపించింది. తన కోటాలో సగం ఓవర్లు వేసిన తర్వాత అతను మైదానం వీడగా, అతని స్థానంలో ధ్రువ్ జురెల్ ఫీల్డింగ్కు వచ్చాడు. సుందర్ బ్యాటింగ్కు వస్తాడా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది, కానీ హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్లో హర్షిత్ రాణా అవుటైన తర్వాత అతను దిగువ వరుసలో బ్యాటింగ్కు వచ్చాడు. 26 ఏళ్ల సుందర్ తన అసౌకర్యం కారణంగా పరుగెత్తడానికి ఇబ్బంది పడ్డాడు మరియు కేవలం సింగిల్స్ మాత్రమే తీశాడు. మరో ఎండ్లో నిలకడగా ఆడిన కేఎల్ రాహుల్ మ్యాచ్ను ముగించి భారత జట్టుకు విజయాన్ని అందించాడు. అయితే, భారత ఆల్రౌండర్కు అయిన గాయం తీవ్రత గురించి తనకు తెలియదని రాహుల్ పేర్కొన్నాడు. "అతను పరుగెత్తలేడని నాకు తెలియదు. తొలి ఇన్నింగ్స్లో అతను కొంత అసౌకర్యంగా ఉన్నాడని నాకు తెలుసు, కానీ దాని తీవ్రత గురించి నాకు అవగాహన లేదు. అతను బంతిని చాలా బాగా కొడుతున్నాడు," అని మ్యాచ్ తర్వాత అన్నాడు. "అతను వచ్చినప్పుడు, మేము అప్పటికే దాదాపు బంతికి ఒక పరుగు చొప్పున స్కోర్ చేస్తున్నాము, కాబట్టి రిస్క్ తీసుకోవాల్సిన అవసరం లేదు. అతనిపై పెద్దగా ఒత్తిడి లేదు. అతను స్ట్రైక్ రొటేట్ చేసి తన పని తాను చేసుకున్నాడు." మ్యాచ్ తర్వాత భారత కెప్టెన్ శుభ్మన్ గిల్ మాట్లాడుతూ, సుందర్కు స్కానింగ్ చేయనున్నట్లు తెలిపారు. "వాషింగ్టన్ సుందర్కు సైడ్ స్ట్రెయిన్ అయింది, మ్యాచ్ తర్వాత అతనికి స్కానింగ్ చేయిస్తాం," అని గిల్ మ్యాచ్ అనంతరం జరిగిన ప్రజెంటేషన్లో చెప్పాడు. ఫిబ్రవరి 7 నుండి ప్రారంభమయ్యే టోర్నమెంట్ కోసం ప్రకటించిన భారత 2026 టీ20 ప్రపంచ కప్ జట్టులో సుందర్కు చోటు దక్కింది, కాబట్టి అతను ఈ ఈవెంట్లో పాల్గొంటాడా లేదా అనే దానిపై అందరి దృష్టి ఉంటుంది. తదుపరి రెండు వన్డేలు జనవరి 14 మరియు 18 తేదీలలో వరుసగా రాజ్కోట్ మరియు ఇండోర్లో జరగనున్నాయి.

## చెన్నై అంతర్జాతీయ రెగట్టాలో
# 4 పతకాలతో సరికొత్త రికార్డు




హైదరాబాద్: చెన్నై వేదికగా జరిగిన అంతర్జాతీయ సెయిలింగ్ రెగట్టాలో హైదరాబాద్కు చెందిన యువ సెయిలర్లు అద్భుత విజయాలను నమోదు చేశారు. 7 దేశాల నుంచి 48 మంది అగ్రశ్రేణి సెయిలర్లు పాల్గొన్న ఈ పోటీలో నగర క్రీడాకారులు ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారత్ గర్వపడేలా చేశారు. ఒకే అంతర్జాతీయ పోటీలో హైదరాబాద్కు 4 పతకాలు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. అలలతో పోరాడి.. పతకం నెగ్గిన రవి కుమార్ ఈ పోటీలో 14 ఏళ్ల రవి కుమార్ బొన్నెలు ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. కేవలం 34 కిలోల బరువుతో, శారీరకంగా అందరికంటే చిన్నవాడైన రవి, సముద్రంలో 2 మీటర్ల ఎత్తున ఎగిసిపడుతున్న అలలను, గంటకు 15–20 నాట్ల వేగంతో వీస్తున్న గాలులను లెక్కచేయకుండా పడవను నడిపాడు. స్వీడన్, ఐర్లాండ్, మలేషియా వంటి దేశాల సెయిలర్లతో పోటీపడుతూ, చివరి రేసులో అద్భుత ప్రదర్శనతో అండర్–15 బాలుర విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. సామాన్య నేపథ్యం నుంచి అసామాన్య విజయం వైపు రవి కుమార్ నేపథ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం. అతని తండ్రి భీమేష్ ఒక నిర్మాణ కార్మికుడు కాగా, తల్లి మహేశ్వరి గృహ కార్మికురాలు. మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట నుంచి వలస వచ్చిన ఈ కుటుంబం, ప్రస్తుతం సికింద్రాబాద్లోని పారడైజ్ సమీపంలో ఒక భవనానికి వాచ్మెన్లుగా ఉంటూ నివసిస్తున్నారు. ఉద్భవ్ స్కూల్లో చదువుతున్న రవి, 'ది యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ణ కోచ్ సుహైమ్ షేక్ శిక్షణలో ఈ స్థాయికి ఎదిగాడు. "మా రవి 14 ఏళ్లకే 6 దేశాలు తిరిగాడు, అంతర్జాతీయ పతకం సాధించాడు. మా లాంటి వారికి ఇది కలలో కూడా ఊహించని జీవితం," అని రవి తండ్రి భీమేష్ ఆనందం వ్యక్తం చేశారు. మణిదీప్కు స్వర్ణం – శృంగారి, గోవర్ధన్లకు రజతాలురసూల్పురాకు చెందిన నిర్మాణ కార్మికుని కుమారుడైన మణిదీప్ పేర్కట్ల , అండర్–18 బాలుర విభాగంలో అద్భుత ప్రతిభతో స్వర్ణ పతకం సాధించాడు. గతంలో యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (వైసీహెచ్)లో శిక్షణ పొందిన ఇతను, ప్రస్తుతం మైసూర్లోని ఆర్మీ స్కూల్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. సికింద్రాబాద్ క్లబ్కు చెందిన సెయిలర్ శృంగారి రాయ్ బాలికల విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఐర్లాండ్ క్రీడాకారిణికి గట్టి పోటీ ఇచ్చిన ఆమె, స్వల్ప పాయింట్ల తేడాతో రజత పతకం గెలుచుకుంది. రజత పతకం సాధించాడు.

# రాజకీయాల నీడలో క్రీడల నిషేధాలు

బంగ్లాదేశ్లో జరుగుతున్న మత హింస తర్వాత భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ను ఖూూ ఫ్రాంచైజీ కోల్కతా నైట్ రైడర్స్ జట్టు విడుదల చేయడంతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఇటీవల వార్తల్లో నిలిచింది. తమ మ్యాచ్లను శ్రీలంకకు లేదా తటస్థ వేదికకు మార్చాలని బంగ్లాదేశ్ ×జజని అభ్యర్థించడంతో ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలకు ఆటంకం కలిగించింది. అయితే, రెండు పార్టీల మధ్య సంబంధాలు దెబ్బతిన్న కారణంగా ఒక నిర్దిష్ట దేశానికి చెందిన అథ్లెట్ను మరొక దేశం నిషేధించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఒక నిర్దిష్ట దేశానికి చెందిన అథ్లెట్లు మరొక దేశంలో జరిగే ఈవెంట్లలో పాల్గొనకుండా నిషేధించబడిన సందర్భాలు ఉన్నాయి మరియు కింది జాబితా అటువంటి సందర్భాలను పరిశీలిస్తుంది. దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష యుగం దక్షిణాఫ్రికా అథ్లెట్లు 1964 (టోక్యో గేమ్స్) నుండి 1992 (బార్సిలోనా గేమ్స్) మధ్య ఒలింపిక్స్లో పాల్గొనకుండా నిషేధించబడ్డారు. ఇది జాతి వివక్ష యొక్క వర్ణవివక్ష వ్యవస్థ కారణంగా జరిగింది. ఈ వ్యవస్థ శ్వేతజాతీయులు కాని అథ్లెట్లు సమానంగా పోటీ పడకుండా నిరోధించింది, దీని ఫలితంగా అంతర్జాతీయ బహిష్కరణలు మరియు దక్షిణాఫ్రికా అథ్లెట్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ పోటీల నుండి నిషేధించబడ్డారు. క్రీడలో జాతి వివక్షను అంతం చేయడానికి నిరాకరించినందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఇంద్రధనస్సు దేశాన్ని నిషేధించింది. ఉక్రెయిన్–రష్యా యుద్ధం తరువాత 2022లో రష్యా ఉక్రెయిన్పై పూర్తి స్థాయి దాడి చేసిన తర్వాత, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (×ూజ)తో సహా అనేక క్రీడా సమాఖ్యలు రష్యన్ మరియు బెలారసియన్ జట్లు మరియు అధికారులను ప్రపంచ పోటీల నుండి నిషేధించాయి. ఈ దేశాల నుండి పరిమిత సంఖ్యలో అథ్లెట్లకు మాత్రమే అనుమతి ఉంది ఇరాన్–ఇజ్రాయెల్ వివాదంరెండు పొరుగు దేశాల మధ్య వివాదం చాలా కాలంగా కొనసాగుతోంది మరియు నేటికీ వాటి మధ్య చెడు సంబంధం ఉంది. అందువల్ల, ఇరాన్ తన అథ్లెట్లు వివిధ అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలలో ఇజ్రాయెల్ అథ్లెట్లతో పోటీ పడకుండా నిరోధించే రాష్ట్ర విధానాన్ని కలిగి ఉంది. దీని ఫలితంగా అంతర్జాతీయ జూడో సమాఖ్య (×జీఖీ) ఇరాన్ జూడో సమాఖ్యను నాలుగు సంవత్సరాల పాటు నిషేధించింది. మెల్బోర్న్ ఒలింపిక్స్ నుండి ఆఫ్ఘనిస్తాన్ అథ్లెట్లను నిషేధించారు




2000లో, మహిళలపై తాలిబన్ వైఖరి కారణంగా ఆఫ్ఘనిస్తాన్ మెల్బోర్న్ క్రీడల నుండి నిషేధించబడింది. ఆఫ్ఘన్ అథ్లెట్లు 2024 ఒలింపిక్స్లో పాల్గొన్నారు, కానీ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్ యొక్క ఎరుపు, ఆకుపచ్చ మరియు నలుపు జెండాల కింద పాల్గొన్నారు మరియు తాలిబన్ జెండా కింద కాదు.

# బీపీఎల్‌లో తండ్రీకొడుకుల చరిత్ర



అఫ్ఘానిస్తాన్ స్టార్ క్రికెటర్ మహ్మద్ నబీ మరియు అతని కుమారుడు హసన్ ఐసాఖిల్ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్లో ఆడుతూ చరిత్ర సృష్టించారు. అగ్రశ్రేణి టీ20 లీగ్లో కలిసి బ్యాటింగ్ చేసిన తొలి తండ్రీకొడుకుల జోడీగా వారు నిలిచారు. బీపీఎల్ మ్యాచ్లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడటం ద్వారా ఈ రికార్డు నమోదైంది. సిల్హెట్లో ఢాకా క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో నోఖాలీ ఎక్స్ప్రెస్ తరఫున బ్యాటింగ్ చేసిన ఐసాఖిల్, క్రీజులో ఉన్నంత సేపు 92 పరుగులు చేశాడు. మూడేళ్ల క్రితం పోటీ క్రికెట్లో అరంగేట్రం చేసిన తర్వాత విదేశీ ఫ్రాంచైజీ లీగ్లో ఐసాఖిల్కు ఇది మొదటి మ్యాచ్. వరుసగా ఆరు ఓటముల తర్వాత జట్టులో పలు మార్పులు చేసిన ఫ్రాంచైజీ అతనికి ఈ అవకాశం ఇచ్చింది. ఫ్రాంచైజీ ఉపయోగించిన 20వ ఆటగాడు ఐసాఖిల్, జట్టులో చేరిన వెంటనే తనదైన ముద్ర వేశాడు. ఒక భావోద్వేగ క్షణంలో, నబీ తన కుమారుడికి జట్టు క్యాప్ను అందించాడు. 19 ఏళ్ల ఐసాఖిల్, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, 60 బంతుల్లో ఏడు ఫోర్లు, ఐదు సిక్సర్లతో కూడిన సంయమనంతో కూడిన, దూకుడైన ఇన్నింగ్స్ ఆడాడు. నోఖాలీ తరఫున రెండు కీలక భాగస్వామ్యాలలో అతను పాలుపంచుకున్నాడు. మొదట 101 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పిన అతను, ఆ తర్వాత తన తండ్రితో కలిసి నాల్గవ వికెట్కు 53 పరుగులు జోడించాడు. ఐసాఖిల్ మరియు అతని తండ్రి బ్యాటింగ్ శైలిలో కొన్ని సారూప్యతలు ఉన్నాయి. డ్రైవ్ల పట్ల అతనికున్న ఇష్టం ప్రత్యేకంగా కనిపించింది. అదనంగా, అతని ఇన్నింగ్స్లో పదునైన స్క్వేర్ కట్లు మరియు ఫ్లిక్లు ఉన్నాయి. అతని శక్తివంతమైన పుల్ షాట్లు కూడా నబీ షాట్ల మాదిరిగానే ఉన్నాయి. తండ్రీకొడుకులు కలిసి బ్యాటింగ్ చేసిన చారిత్రాత్మక క్షణం 14వ ఓవర్లో చోటు చేసుకుంది, అప్పుడు నబీ తన కుమారుడితో చేరడానికి క్రీజులోకి వచ్చాడు. ఢాకా తరఫున ఆడుతున్న నబీకి చాలా కాలంగా అఫ్ఘానిస్తాన్ సహచరుడైన రహ్మానుల్లా గుర్బాజ్, ఆ ఇద్దరూ మైదానంలో ఒకరినొకరు ఆలింగనం చేసుకునేలా చూశాడు. ఈ భాగస్వామ్యంలో చాలా వరకు నబీ ఐసాఖిల్కు సహాయక పాత్ర పోషించాడు. ఢాకా ఏడు వికెట్ల తేడాతో గెలిచింది ఐసాఖిల్ అర్ధ సెంచరీతో జట్టు 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన నోఖాలీ 184/7 పరుగులు చేసింది, ఇందులో సౌమ్య సర్కార్ 48 పరుగులు చేయగా, ఐసాఖిల్ అర్ధ సెంచరీ సాధించాడు. వరుసగా ఆరు ఓటముల తర్వాత జట్టులో పలు మార్పులు చేసిన ఫ్రాంచైజీ అతనికి ఈ అవకాశం ఇచ్చింది. ఫ్రాంచైజీ ఉపయోగించిన 20వ ఆటగాడు ఐసాఖిల్, జట్టులో చేరిన వెంటనే తనదైన ముద్ర వేశాడు. నోఖాలీ తరఫున రెండు కీలక భాగస్వామ్యాలలో అతను పాలుపంచుకున్నాడు. అతని ఇన్నింగ్స్లో పదునైన స్క్వేర్ కట్లు మరియు ఫ్లిక్లు ఉన్నాయి. మొదట 101 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పిన అతను, ఆ తర్వాత తన తండ్రితో కలిసి నాల్గవ వికెట్కు 53 పరుగులు జోడించాడు. ఐసాఖిల్ మరియు అతని తండ్రి బ్యాటింగ్ శైలిలో కొన్ని సారూప్యతలు ఉన్నాయి. ఒక భావోద్వేగ క్షణంలో, నబీ తన కుమారుడికి జట్టు క్యాప్ను అందించాడు. దీనికి ప్రతిగా, ఢాకా 143 పరుగులకే ఆలౌట్ అయింది, వారి బ్యాటర్లలో ఎవరూ యాభై పరుగులు చేయలేదు.

సూర్య www.suryaa.com

# సినిమా

## 3 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రాజాసాబ్‌కు 183 కోట్ల గ్రాస్




రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ జర్నీ కంటిన్యూ చేస్తోంది. ఈ సినిమా 3 రోజుల్లో వరల్డ్ వైడ్ 183 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. రెండో రోజు మించిన కలెక్షన్స్ డే 3 దక్కించుకుందీ ప్రెస్టీజియస్ మూవీ. హారర్ ఫాంటసీ జానర్ లో హయ్యెస్ట్ కలెక్షన్స్ అందుకున్న చిత్రంగా రాజా సాబ్ నిలుస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు మారుతి. పీపుల్ మీడియా ఫ్యాక్టర్ బ్యానర్ పై గ్లోబల్ సినిమా స్థాయిలో గ్రాండ్ గా మూవీని నిర్మించారు ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ తమ పర్ఫార్మెన్స్ లు, అందంతో ఆకట్టుకున్నారు. సంక్రాంతి హాలీడేస్ సీజన్ లో ఫస్ట్ వీక్ రాజా సాబ్ హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

## ఫన్ ఫిల్డ్ టీజర్ నేను రెడీ



యంగ్ హీరో హవిష్, దర్శకుడు త్రినాధ రావు నక్కినతో కలసి కంప్లీట్ ఎంటర్టైనర్ నేను రెడీ చేస్తున్నారు. హర్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి బ్యానర్‌పై నిఖిల కొనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో హవిష్ సరసన కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. పోస్టర్లు, టైటిల్ గ్లింప్స్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం టీజర్‌ను మేకర్స్ ఈరోజు విడుదల చేశారు. ఈ టీజర్‌ను ఇంతకు ముందు ప్రభాస్ రాజా సాబ్ చిత్రంతో పాటు థియేటర్లలో ప్రదర్శించారు. ఈ టీజర్ ఒక ఎంటర్‌టైనింగ్ కథాంశాన్ని పరిచయం చేస్తుంది. ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేసే బాధ్యత గల మధ్యతరగతి ఆంధ్ర యువకుడికి, ఒక మధ్యతరగతి తెలంగాణ అమ్మాయితో నిశ్చితార్థం జరగడం, దానివల్ల కల్చర్, లైఫ్ స్టయిల్ మధ్య హిలేరియస్ కాన్ఫ్లిక్ట్ కి దారితీయడం ఆసక్తికరంగా వుంది. త్రినాధ రావు నక్కిన మరోసారి కంప్లీట్ ఎంటర్టైనర్ రూపొందించడంలో తన మార్క్ ని చూపించారు. అమ్మాయి కుటుంబం మాంసాహారాన్ని అమితంగా ఇష్టపడటం, అబ్బాయి కుటుంబం శాకాహారాన్ని పాటించడం వంటి సహజమైన పరిస్థితుల ద్వారా హాస్యాన్ని పండించారు. హవిష్ బాధ్యత గల మధ్యతరగతి కుర్రాడి పాత్రలో ఒదిగిపోయి, తన స్క్రీన్ ప్రెజెన్స్, అద్భుతమైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నాడు. కావ్య థాపర్ నిజాం అమ్మాయిగా ఆకట్టుకుంది. వారిద్దరి కెమిస్ట్రీ ఎట్రాక్టివ్ గా వుంది. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిషోర్, విటివి గణేష్ వంటి హాస్య నటులు ఉండటంతో, ఈ చిత్రం నాన్‌స్టాప్ వినోదాన్ని అందిస్తుందని ప్రామిస్ చేస్తుంది. ఈ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.

## అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టూనర్
# భర్త మహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కిషోర్ తిరుమల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**భర్త మహాశయులకు విజ్ఞప్తి కథ ఎలా ఉండబోతుంది?**

ఒక భర్త తన అనుభవం వల్ల మిగతా భర్తలకి ఏం చెప్తున్నాడు.. తను ఎలాంటి స్ట్రగుల్స్ ఎదుర్కొన్నాడు అనేది కథలోని ప్రధాన అంశం.

**ఇందులో ఒక ప్రశ్నకి చాట్ జిపిటిలో కూడా సమాధానం దొరకలేదు అన్నారు కదా.. మరి సినిమాలో దొరుకుతుందా?**

ఇందులో ఇద్దరు అమ్మాయిలు అడిగిన ప్రశ్న పెళ్లయిన వాళ్ళందరికీ కూడా ఎప్పుడో ఒక సమయంలో ఎదుర్కొన్నదే. అలాంటి ప్రశ్న అడిగినప్పుడు వెంటనే ఏం సమాధానం చెప్పాలనేది తెలీదు. ఆ ప్రశ్న నిజంగా చాలా కఠినమైనది. దానికి సమాధానం సినిమాలో దొరుకుతుంది. ఈ కథని ఇల్లాలు ప్రియురాలు కోణంలో కాకుండా చాలా డిఫరెంట్ గా ట్రీట్ చేయడం జరిగింది.
ఇది చాలా మంచి ఎంటర్‌టైన్మెంట్ ఫిల్మ్.

**ఈ సినిమా ప్రమోషన్స్ లో డాన్స్ చేశారు కదా అంత జోష్ ఎలా వచ్చింది?**

ఈ రోజుల్లో సినిమా తీయడం ఒక ఎత్తు ఆ సినిమాని ప్రచారం చేయడం కూడా మరో ముఖ్య అంశం. ప్రమోషన్స్ అని కాదు గాని నాకెందుకో ఆ జోష్ అనిపించి డాన్స్ చేశాను. నేను చాలా హ్యాపీగా చేసిన డాన్స్ అది. ఈ సినిమాలో సత్య నటించిన ఒక పాటకి కొరియోగ్రఫీ కూడా చేశాను. అదొక చిన్న బిట్ సాంగ్. ఆ పాట ఎంటర్‌టైనింగ్ గా ఉంటుంది.

**ఈ కథకి ముందు రవితేజ గారిని అనుకున్నారా?**

అవునండి. రవితేజ గారితో చేద్దామని అనుకున్న తర్వాతే కథని డెవలప్ చేయడం జరిగింది. ఆయన దగ్గర చాలా ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అయితే ఈ సినిమా స్క్రిప్ట్ చక్కగా వచ్చిన విధానం చూసి ముందు ఈ సినిమానే చేద్దామని అన్నారు.

**మీ సినిమా కథలు సెన్సిబుల గా వుంటాయి.. ఈ సినిమా కథ ఎంత ఎమోషనల్‌గా సెన్సిబుల్ గా ఉండబోతుంది?**

ఇందులో ఇద్దరు అమ్మాయిలు అడిగే ప్రశ్న చాలా సెన్సిబుల్ గా ఉంటుంది. నిజానికి అలాంటి సమస్య వచ్చినప్పుడు గొడవలు పెట్టుకుంటారు. మనస్పర్థలు పెంచుకుంటారు. విడాకులు కూడా తీసుకుంటారు. మన కోపాన్ని అవతల వాళ్ళని ప్రశ్నించడంలో కూడా ఇంపాక్ట్ క్రియేట్ చేయాలనే ఉద్దేశంతో ఈ కథని చేసుకోవడం జరిగింది. ఐ సినిమాలో విక్రమ్ అంతకుమించి అంటాడు కదా.. ఇందులో ఉండే కాన్ఫ్లిక్ట్ కూడా అంతకు మించి అన్నట్టుగా ఉంటుంది. కచ్చితంగా ఆ ప్రశ్న విని ఆడియన్స్ కూడా షాక్ అవుతారు. ప్రశ్నలోనే అన్నిటికంటే పెద్ద పనిష్మెంట్ ఉంటుంది.

**సినిమా చేస్తున్నప్పుడు రవితేజ గారు ఏమన్నారు?**

ఆయన చాలా ఎంజాయ్ చేశారండి. రామ్ సత్యనారాయణ క్యారెక్టర్ నేనేదైతే రాశానో దాన్ని ఫాలో అయ్యారు. నాకోసం అస్సలు కన్ఫ్యూజ్ అవ్వద్దు నువ్వు ఏం చేయాలనుకుంటున్నావో నేను అదే చేస్తానని చెప్పారు. మీరు స్క్రీన్ మీద చూస్తే రవితేజ గారు చాలా ఫ్రెష్ గా ఉంటారు. ఈ సినిమా విషయంలో ఆయన ఇచ్చిన కొన్ని ఇన్పుట్స్ కూడా తీసుకున్నాను.

**ఈ టైటిల్ ఆలోచన ఎవరిది?**

రంగబలి డైరెక్టర్ పవన్ ఈ సినిమా స్క్రిప్ట్‌కి పని చేశారు. ఈ టైటిల్ ఆలోచన ఆయనదే.



## పాలక్ ట్రీట్ మరో లెవల్



నటవారసులందరికీ అవకాశాలు ఉంటాయనుకోవడం పొరపాటు. ఆరంభ కష్టాలు ఎవరైనా ఎదుర్కోవాల్సిందే. అందరూ 'సయ్యారా' తరహా విజయాల్ని అందుకోలేరు కాబట్టి, ప్రారంభం నిరూపించుకోవడానికి చాలా శ్రమించాల్సి ఉంటుంది. బాలీవుడ్ సీనియర్ నటి శ్వేతా తివారీ కుమార్తె పాలక్ తివారీ ప్రస్తుతం బాలీవుడ్‌లో చాలా స్ట్రగుల్ ని ఎదుర్కొంటోంది. అయితే ఈ బ్యూటీ కొత్త ఏడాదిని చాలా సానుకూలతతో ప్రారంభించారు. జనవరి ఆరంభంలో తన సోషల్ మీడియాలో ఫిఫ్త్ ఈజ్ ది న్యూ ఫస్ట్ అంటూ షేర్ చేసిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతలోనే మారిషస్ బీచ్‌లలో దిగిన ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ ఐకాన్‌గా ఆమె తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకుంటున్న పాలక్ తన రూపలావణ్యాన్ని ఎలివేట్ చేస్తున్న తీరు యూత్ ని ఆకర్షిస్తోంది. తాజాగా మరో అరుదైన ఫోటోషూట్ నుంచి కొన్ని ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. పాలక్ ఇన్నర్ అందచందాలను ఎలివేట్ చేస్తూ పాక్షికంగా స్ట్రాపీలతో రూపొందించిన ఈ డిజైనర్ డ్రెస్ యూత్ ని విపరీతంగా ఆకర్షిస్తోంది. ఐదున్నర అడుగుల డ్యాషింగ్ అమ్మాయి రొమాంటిక్ లుక్ తో గుబులు పెంచుతోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ లో వైరల్ గా షేర్ అవుతోంది. పాలక్ ఇప్పటికే కొన్ని క్రేజీ మల్టీస్టారర్లలో నటించింది. యూత్ లో అభిమానులను సంపాదించుకుంది. 2026లో ఆమె మరిన్ని చిత్రాలతో మన ముందుకు రాబోతున్నారు.

## అందరినీ హ్యాపీగా నవ్వించాలని తీసిన
# నారి నారి నడుమ మురారి

చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు, రామబ్రహ్మం సుంకర, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నారి నారి నడుమ మురారి హిలేరియస్ ట్రైలర్ లాంచ్ చార్మింగ్ స్టార్ శర్వా పర్ఫెక్ట్ సంక్రాంతి ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారితో అలరించబోతున్నారు. జనవరి 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. సామజవరగమన ఫేమ్ కామెడీ మాస్ట్రో రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్, మొదటి రెండు పాటల ద్వారా భారీ అంచనాలను పెంచింది. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ లో గౌతమ్(శర్వా) బి–టెక్ ఆర్కిటెక్ట్, తన గర్ల్ ఫ్రెండ్ (సాక్షి వైద్య)తో సాఫీగా సాగుతున్న అతడి జీవితం, ఒక్కసారిగా అతడి ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ (సంయుక్త) తిరిగి జీవితంలోకి రావడంతో గందరగోళంగా మారుతుంది. అక్కడి నుంచి మొదలయ్యే హిలేరియస్ పరిస్థితులు, గౌతమ్ పాస్ట్ అండ్ ప్రజెంట్ మధ్య నలిగిపోవడం ప్రేక్షకులకి నవ్వులు పంచాయి. శర్వానంద్ రెండు డిఫరెంట్ టైమ్‌లైన్లలో, రెండు ప్రేమకథల్లో రెండు స్టైలిష్ లుక్స్‌లో కనిపించి తన కామిక్ టైమింగ్, డైనమిక్ షేడ్స్‌తో అదరగొట్టారు. సాక్షి వైద్య తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటే, సంయుక్త కథకు మరింత స్పైస్ యాడ్ చేసింది. శర్వానంద్ తండ్రిగా నరేష్ మరోసారి తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు సత్య, సునీల్, సుదర్శన్, సంపత్ రాజ్ ల కామెడీ నవ్వుల వర్షం కురిపిస్తుంది. దర్శకుడు రామ్ అబ్బరాజు క్లిన్ అండ్ ఎంగేజింగ్ కామెడీని అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చారు. సినిమాటోగ్రాఫర్లు జ్ఞాన శేఖర్ వీఎస్, యువరాజ్ విజువల్స్ అందంగా వున్నాయి, విశాల్ చంద్రశేఖర్ సంగీతం కథకు ఎనర్జీ నింపుతుంది. ఎ.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ , అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ విలువలు సినిమాకు మరో బలంగా నిలిచాయి. భాను బొగవరపు కథ, నందు సవిరిగాన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకి ఆర్ట్ డైరెక్షన్ బ్రహ్మ కడలి, సహ నిర్మాత అజయ్ సుంకర.'



## పూజా కార్యక్రమాలతో సింధూరి

సింధూరీ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది, జి.ఈశ్వర్ హీరోగా కె.ఐశ్వర్య హీరోయిన్ గా బి.కిషోర్ కుమార్ బిఏ.ఎల్ఎల్బి నిర్మాతగా తెరకెక్కుతున్న ఈ సినిమాను కెకె దర్శకత్వం వాహిస్తున్నారు, నరాల నాగేశ్వరరావు రచనా సహకారం అందిస్తున్న ఈ సినిమాకు పైనేని జయబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఈరోజు నుండి 90 రోజులు నాన్ స్టాప్ గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుపుకోనుంది. ఇది ఒక అమ్మాయి, అబ్బాయి ప్రేమ కథ. అబ్బాయి గోవిందు, అమ్మాయి పేరు సింధూరి. చిన్నప్పటి నుంచి ప్రాణంగా ప్రేమించిన అమ్మాయి కారణంగా ఆ అబ్బాయికి ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి అన్నదే ఈ కథ. తననే ప్రాణంగా ప్రేమించిన ఆ అబ్బాయికి తనలాగే వున్న మరో అమ్మాయిని చూపి పెళ్ళి చెయ్యాలి అనుకునే ఒక అమ్మాయి కథ. వీళ్ళిద్దరూ అనుకున్నది జరిగిందా లేదా? చివరికి ఏమయింది అన్నదే ఈ కథ.



# మల్టీప్లెక్సుల్లో వినూత్న మార్పులు




ప్రేక్షకుడిని థియేటర్లకు రప్పించడమే కాదు.. అందులో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కూడా ఏర్పాటు చేయగలగాలి. ముఖ్యంగా థియేటర్ కి వచ్చిన ప్రేక్షకుడికి సినిమాపై ఆసక్తి కలగాలి అంటే థియేటర్ వాతావరణాన్ని మార్చడమే కాకుండా సీట్లను మొదలుకొని అక్కడి లొకేషన్ కూడా ప్రేక్షకుడిని మెప్పించగలగాలి. అప్పుడే ఆ థియేటర్ కి ప్రేక్షకులు బారులు తీరుతారు అనడంలో సందేహం లేదు. ప్రేక్షకుడిని థియేటర్ కి రప్పించడంలో ఇది కూడా ఒక ట్రిక్ అని చెప్పవచ్చు. థియేటర్ లోపల అధునాతన సీటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తే సినిమా చూడడంతో పాటు థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ని కూడా పొందుతారు. అలాగే మంచి డాల్బీ విజన్ , భారీ స్క్రీన్, కలర్ డెప్త్ ఇవన్నీ కూడా థియేటర్లలో ఏర్పాటు చేయగలిగితే ఆటోమేటిక్ గా ప్రేక్షకులు థియేటర్ కి వస్తారు అంటూ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే థియేటర్ యాజమాన్యం కూడా ప్రేక్షకుడిని థియేటర్ కి రప్పించడం కోసం థియేటర్లలో భారీ మార్పులు చేయడమే కాకుండా ముఖ్యంగా మల్టీప్లెక్స్ లో వినూత్న మార్పులు అందుబాటులోకి తీసుకొస్తూ ప్రేక్షకుడికి మంచి థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ను అందించడానికి సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే కొత్తగా రాబోతున్న ఈ థియేటర్లలో మరిన్ని వినూత్న సౌకర్యాలు ఏర్పాటు చేయబోతున్నారు. ఇకపోతే ఇప్పటికే 4కే, ఐమాక్స్ బిగ్ స్క్రీన్, డాల్బీ అట్మాస్ వంటి ఫీచర్లకే ఫిదా అవుతున్న ఆడియన్స్ ముందుకు త్వరలో బిగ్ ఫీచర్లతో మల్టీప్లెక్స్ రాబోతున్నాయి. మరి వాటి ఫీచర్లు ఏంటో ఇప్పుడు చూద్దాం.. కోకాపేటలో అల్లు సినిమాస్.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కోకాపేటలో అల్లు సినిమాస్ పేరుతో త్వరలో అధికారికంగా మల్టీప్లెక్స్ ప్రారంభించనున్నారు. 75 అడుగుల వెడల్పు ఉన్న ఈ భారీ స్క్రీన్, డాల్బీ విజన్ అందించే అద్భుతమైన కలర్ డెప్త్, డాల్బీ అడ్వాన్స్ ద్వారా చుట్టుముట్టే సౌండ్ ఇవన్నీ కలిస్తే ప్రేక్షకుడి సినిమా అనుభవాన్ని పెంచేసి.. సినిమా చూస్తున్నాను అనే భావనను మరచి మరో లోకంలో వెళ్లి పోవాల్సిందే. ముఖ్యంగా హైదరాబాదులో థియేటర్ అనుభూతికి ఇది ఒక కొత్త బెంచ్ మార్క్ గా మారనుంది. వనస్థలిపురంలో రవితేజ ఆర్ట్ సినిమాస్.. ఇప్పటికే మల్టీప్లెక్స్ రంగంలో బలమైన శక్తిగా ఎదుగుతున్న ఏషియన్ సినిమాస్.. మహేష్ బాబు, అల్లు అర్జున్ లతో కలిసి మల్టీప్లెక్స్ లు నిర్వహిస్తూ ఐకానిక్ గా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు రవితేజ తో భాగస్వామ్యం కుదుర్చుకున్న ఈ ఏషియన్ సినిమాస్ వనస్థలిపురంలో ఆర్ట్ సినిమాస్ పేరిట భారీ స్థాయిలో మల్టీప్లెక్స్ ను ఏర్పాటు చేసింది. ఇక్కడ ప్రీమియం లార్జ్ ఫార్మాట్ ఎపిక్ స్క్రీన్ సినిమాని మరింత గాఢంగా అనుభూతి చెందేలా చేస్తోంది. 2026 జూన్ నాటికి మాస్ ప్రేక్షకులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆర్టీసీ క్రాస్ రోడ్ లో క్లాసిక్ పేరుతో మరో కొత్త మల్టీప్లెక్స్ ను తీసుకురావాలన్న ప్లాన్ ఈ రంగంలో మరింత ఆసక్తికర చర్చకు దారితీసింది అని చెప్పవచ్చు. ఇక ఏషియన్ సినిమాస్ మాత్రమే కాదు దేశవ్యాప్తంగా మల్టీప్లెక్స్ సంస్కృతిని నడిపిస్తున్న పివిఆర్ ఇనాక్స్ కూడా హైదరాబాద్లో ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే 55 అడుగుల వెడల్పు గల పిఎక్స్‌ఎల్ స్క్రీన్ తో పాటు గాలి, సువాసన , పొగ మంచు వంటి ప్రత్యేక ఎఫెక్ట్స్ ఇచ్చే 4 స్క్రీన్లు కూడా ప్రేక్షకులకు అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే కూకట్పల్లి, బండ్లగూడ, ఎల్బీనగర్, ఆర్టీసీ ఎక్స్ రోడ్ లోని ఓడియన్ మాల్ లో కొత్త పివిఆర్ ప్రాజెక్టులు ప్రారంభం కానున్నట్లు సమాచారం.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044